www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 శనివారం

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి। 07, డిసెంబర్ 2024

సంపుటి: 6 సంచిక: 188, పేజీలు: 12, వెల: రూ.5/-



## సిఎం రేవంత్ రెడ్డికి ప్రయాగరాజ్ కుంభ మేళాకు ఆహ్వానం

- సిఎంకు ఆహ్వానంను అందించిన యూపీ ఉప ముఖ్యమంత్రి

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 6: హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ప్రయాగరాజ్ కుంభమేళా ఆహ్వానాన్ని అందించిన ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య ఇతర ప్రతినిధులు. కాగా ప్రయాగ రాజ్ కు తప్పకుండా హాజరు అవుతానని సీఎం రేవంత్ రెడ్డి యూపీ ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్యకు తెలిపారు.

## అన్ని రంగాల్లో కాంగ్రెస్ మార్క్ పాలన

- కేసీఆర్ కుటుంబం పదేళ్ల పాటు తెలంగాణను దోచుకుంది
- బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో 50 వేల ఉద్యోగాలే ఇచ్చింది
- తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్, డిసెంబర్ 6(వెలుతురు): కేసీఆర్ కుటుంబం పదేళ్ల పాటు తెలంగాణను దోచుకుందని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో 50 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని విమర్శించారు. కానీ తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 50 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఇప్పుడు అన్ని రంగాల్లోనూ కాంగ్రెస్ మార్క్ పాలన కనిపిస్తోందన్నారు.ప్రజాపాలన పండుగలో ప్రజలంతా భాగస్వాములు కావాలన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన దోపిడీ అంతా ఇంతా కాదన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తామని కేటీఆర్ పగటి కలలు మిగతా..2లో





## టై కాన్ కేరళ అవార్డుల ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్

(రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో,డిసెంబర్ 6: కేరళలోని కొచ్చి నగరంలో జరిగిన టైకాన్ కేరళ అవార్డుల ప్రధాన కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, ప్రతి అంశం లోనూ రాష్ట్రాల మధ్య పోలిక చేయడం అవసరం లేదని పేర్కొన్నారు. ఆయా రాష్ట్రాలకు తమ తమ బలాలు మరియు ప్రాధాన్యతలు ఉన్నాయని గుర్తించి వాటి ఆధారంగా ముందుకు సాగాలని ఆయనఅభిప్రాయపడ్డారు. దేశంలోని రాష్ట్రాలు అనేక రంగాల్లో అద్భుతమైనప్రగతినిసాధించాయని, వాటి అనుభవాల నుంచి తగిన పాఠాలు నేర్చుకోవడం ద్వారా అన్ని

# అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పాటు

- తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో పూర్తి స్వేచ్ఛ
- పోలీసులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా కాంగ్రెస్ పాలన
- సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రభుత్వ సహకారం
- పైరవీలు లేకుండా పోలీస్ శాఖలో బదిలీల, పదోన్నతులు
- ప్రజా పాలన విజయోత్సవాలలో సీఎం రేవంత్ రెడ్డి
- హెూం శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు
- పోలీస్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు
- రాష్ట్రంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ దళం ఐ
- 2 వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్ఎఫ్
- సిబ్బందికి శిక్షణ ఇప్పించిన ప్రభుత్వం
- ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్, డిసెంబర్ 6(వెలుతురు): ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా తెలంగాణ పోలీసుల ధైర్య సాహసాలు కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారు. ఇందుకు వేదికగా మారింది హైదరాబాద్ లోని హెచ్‌ఎండీఏ గ్రౌండ్. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలను నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్‌లో హెూం శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పలు స్టాల్స్ లను ఏర్పాటు చేయగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇతర మంత్రులు, అధికారులు వాటిని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ.. మిగతా..2లో

## సచివాలయంలో ఈ నెల 9న విగ్రహావిష్కరణ

- కేసీఆర్, కిషన్ రెడ్డి అపాయింట్‌మెంట్ ఇస్తే వెళ్లి ఆహ్వానిస్తాం
- తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు విపక్ష నేతలను ఆహ్వానిస్తాం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హైదరాబాద్, డిసెంబర్ 6(వెలుతురు): తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఆహ్వానిస్తామని మిగతా..2లో





## చిలుకూరులో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ భవనాలకు శంకుస్థాపన

కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు ఉత్తమ్, పొన్నం, తుమ్మల

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 6: సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావుల పర్యటన శుక్ర వారం జరిగింది,కోదాడ నియోజకవర్గంలోని చిలుకూరు గుట్టలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ భవన నిర్మాణాలకు శంఖు స్థాపన కార్యక్రమం లో మంత్రులు ఉత్తమ్, పొన్నం, తుమ్మల లు పాల్గొన్నారు, ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని గురుకులాల్లో డైట్ కాస్మోటిక్ చార్జీలు 40 శాతం పెంచామన్నారు,

గత పది సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన విద్యా వ్యవస్థ ప్రజా పాలన రూపం 65 వేల పాఠశాలలకు 11 వేల కోట్లతో మౌలిక వసతులు కల్పించామని మంత్రి ప్రభాకర్ తెలిపారు,గ్రూపులో ఖాళీలు భర్తీ చేసామని అలాగే ప్రభుత్వం డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియమకం పూర్తి చేసి నట్లుగా మంత్రి ప్రభాకర్ తెలిపారు. ఉపాధ్యాయులకు ప్రమోషన్లు బదిలీలు పూర్తి చేశా మన్నారు. ఎస్సీ, ఎస్టీ ,బీసీలకు,మైనారిటీ లకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ మిగతా..2లో


## విద్యార్థుల్ని మేము ఎవరెస్ట్ ఎక్కిస్తుంటే, ప్రభుత్వం పాడె ఎక్కిస్తోంది

- దళితుల అభివృద్ధికి సైతం ఈ ప్రభుత్వం వ్యతిరేకం
- దళిత బంధు పెంచి ఇస్తామంటూ హామీ ఇచ్చి మోసం
- అసెంబ్లీ సమావేశాలను కనీసం నెల రోజులపాటు నిర్వహించాలి
- భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 6(వెలుతురు): అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా భారత రాష్ట్ర సమితి ) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. "అంబేద్కర్ వారసత్వం, లెగసీ సమాజానికి తెలియకూడదనే దురుద్దేశంతో, అంబేద్కర్ వ్యతిరేక ఆలోచనా విధానంతో ఆయన వర్ధంతిని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించడం లేదు. ప్రపంచంలో ఎక్కడా లేని



విధంగా అతిపెద్ద అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం కనీసం పూలమాల కూడా వెయ్యట్లేదు. దళితులందరికీ సమాజంలోని ప్రజలందరికీ స్ఫూర్తినిచ్చే అంబేద్కర్ భారీ విగ్రహాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాలి. దీని వెనుక ఉన్న లక్ష్యాలను రాష్ట్ర ప్రభుత్వం తెలియజేయాలి. కేవలం కాంగ్రెస్ హై కమాండ్ ఉద్దేశాలతోనే అంబేద్కర్ విగ్రహానికి అవమానం చేస్తున్నారా?" అని కేటీఆర్ ప్రశ్నించారు. "ప్రకాష్ అంబేద్కర్ చేత ప్రారంభించిన మహా విగ్రహానికి ఎందుకు అవమానం చేస్తుంది? తాళాలు వేసి బంధించి కనీసం శుభ్రపరచకుండా మిగతా..2లో



## వడ్డీ రేట్లు యధాతథం..


- రెపోరేటు 6.50 శాతంగా కొనసాగింపు
- వడ్డీ రేట్లను ప్రకటించిన గవర్నర్ శక్తికాంత దాస్

న్యూఢిల్లీ, డిసెంబర్ 6(వెలుతురు): దేశ ఆర్థిక వృద్ధి రేటు మందగించిన నేపథ్యంలో ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో ఆర్‌బీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్‌బీఐ నగదు నిల్వల నిష్పత్తిని 4.50 శాతం నుంచి 4 శాతానికి తగ్గించింది. ఈ నిర్ణయం బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీని పెంచడంలో సహాయపడుతుందని, తద్వారా బ్యాంకులు వృద్ధిని వేగవంతం చేయడానికి మరింత ఎక్కువ రుణాలను పంపిణీ చేయగలవని భావిస్తున్నారు. ఆర్‌బీఐ తీసుకున్న మిగతా..2లో

## రేవంత్ రెడ్డి హెూదా, స్థాయిని మరిచి మాట్లాడుతున్నారు

- చిల్లర మాటలు మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి
- మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం

హైదరాబాద్, డిసెంబర్ 6(వెలుతురు): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన హెూదాను, స్థాయిని మరిచి చిల్లర మాటలు మాట్లాడుతున్నారని బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కిషన్ రెడ్డికి డీఎన్ఏ పరీక్ష జరగాలంటూ



ఆయన చేసిన వ్యాఖ్యలకు శిక్ష తప్పదని హెచ్చరించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నివాళులర్పించిన ఈటల మాట్లాడుతూ... రాజ్యాంగ స్ఫూర్తిని ప్రధాని మోదీ సమున్నతంగా కాపాడుతున్నారన్నారు.ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకున్న ప్రభుత్వాలు ప్రజలకు సేవకులుగా ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మోసపూరిత హామీలతో ప్రజలను దగా చేస్తోందని విమర్శించారు. ప్రజలకు ఏం మంచి మిగతా..2లో

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై భారీ బహిరంగ సభ

- కనీవినీ ఎరగని రీతిలో భారీ ఎత్తున ప్రజలు హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలి
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 06: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలనా వైఫల్యాలపై నేడు బీజేపీ ఆధ్వర్యంలో సరూర్ నగర్ స్టేడియంలో భారీ బహిరంగ సభ జరగనుంది. బీజేపీ జాతీయ అధ్యక్షులు శ్రీ జగత్ ప్రకాష్ నడ్డా గారు ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. కనీవినీ ఎరగని రీతిలో భారీ ఎత్తున ప్రజలు హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతున్నా. ఏడాది పాలనలో కాంగ్రెస్ చేసిన మోసాలను, వైఫల్యాలను ఎండగట్టడంతోపాటు ఇచ్చిన హామీలను అమలు చేసేలా ఒత్తిడి తైవడంలో భాగంగా బీజేపీ నిర్వహిస్తున్న ఈ బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు హాజరై సంఘీభావం తెలపాలని వేడుకుంటున్నా.

## వాహనాల క్రమబద్దీకరణకు స్క్రాప్ పాలసీ

- 15 సంవత్సరాలు దాటిన వాహనాలకు సరికొత్త పాలసీ
- వాయు కాలుష్యం వెదజల్లే వాహనాలపై దృష్టి
- డీజిల్ వాహనాలపై ఆంక్షలు విధించేందుకు రంగం సిద్ధం
- డీజిల్ బస్సులను ఔటర్ రింగ్ రోడ్డు అవతల నడిపేలా చర్యలు
- ఎలక్ట్రిక్ ఆటోలకు మాత్రమే సిటీలో పర్మిషన్

హైదరాబాద్, డిసెంబర్ 6(వెలుతురు): ఇప్పటికే మహాలక్ష్మీ ఉచిత బస్సు పథకంతో ఇబ్బంది పడుతున్న ఆటోలకు ఇది మరో షాకింగ్ న్యూస్..! ఢిల్లీలో పెరిగిపోతున్న వాయు కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వ అలర్ట్ అయింది.



వాయు కాలుష్యం ఎక్కువగా వెదజల్లే వాహనాల క్రమబద్దీకరణకు కొత్త పాలసీని అమలు చేయాలని నిర్ణయించింది తెలంగాణ ప్రభుత్వం. అందులో భాగంగా 15 సంవత్సరాలు దాటిన వాహనాలకు సరికొత్తస్క్రాప్ పాలసీని తీసుకొచ్చింది. అంతేకాకుండా డీజిల్ వాహనాలను నగర శివారు ప్రాంతాలకే పరిమితం చేయాలని భావిస్తోంది. కాలుష్యం ఎక్కువగా పెరిగిపోతుడడంతో మిగతా..2లో

## టై కాన్ కేరళ అవార్డుల ప్రధాన కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్

**మొదటిపేజీ తరువాయి..**

రాష్ట్రాలు ప్రగతి బాటలో పయనించవచ్చని కేటీఆర్ అన్నారు. కేరళ రాష్ట్రం సామాజిక మరియు ఆర్థిక రంగాల్లో సాధించిన ప్రగతిని ఆధారంగా తీసుకుని అనేక అంశాలను నేర్చుకునే అవకాశం ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ సందర్భంగా తన వ్యక్తిగత హోదాల్లో, కేరళ రాష్ట్రంలో ఎంటర్ప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ కోసం అవసరమైన మద్దతు ఇస్తానని కేటీఆర్ హామీ ఇచ్చారు. భవిష్యత్తు లో ఇలాంటి సమావేశాలు జరిగితే తప్పకుండా పాల్గొంటానన్నారు. తెలంగాణతో పాటు హైదరాబాద్లో ఉన్న పారిశ్రామిక దిగ్గజ సంస్థలు మరియు విశ్వవిద్యాలయాల వంటి ఉన్నతవిద్యాసంస్థలభాగస్వామ్యాలను అవసరమైతే తన వ్యక్తిగత పరిచయాలతో ఏర్పాటు చేసేందుకు సహకారం అందిస్తానని కేటీఆర్ తెలిపారు.స్వతహాగా మలయాళీలు కష్టపడే తత్వం కలిగిన వారని ఇదే అంశం ప్రపంచంలోని ఏ మూలకు వెళ్లిన ముఖ్యంగా యునైటెడ్ వంటి ప్రాంతాలకు వెళ్లినప్పుడు అక్కడ కనిపించే కేరళ పారిశ్రామికవేత్తలను చూసినప్పుడు అర్థమవుతుందని కేటీఆర్ అన్నారు. ఇదే తీరుగా సొంత రాష్ట్రం కేరళ లోనూ పెట్టుబడులను పెంచే కార్యక్రమాన్ని చేపట్టగలిగే శక్తి ప్రతి ఒక్క మలయాళీ లోనూ ఉందని కేటీఆర్ ప్రశంసలు కురిపించారు. కేరళ రాష్ట్రంలో పెట్టుబడులకు దోహదం చేయడంలో టైకాన్ కేరళ ప్రతినిధులు నిర్వాహకులుగా చేసిన కృషికి కేటీఆర్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టైకాన్ సంస్థ ప్రతినిధులు, వాణిజ్య, వ్యాపార పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో కాంగ్రెస్ మార్క్ పాలన

**మొదటిపేజీ తరువాయి..**

కంటున్నారని ఎద్దేవా చేశారు. లక్షల కోట్ల రూపాయలను కొల్లగొట్టిన మీకు ప్రజలు మళ్లీ అధికారం ఇస్తారా? అని నిలదీశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తామని కేటీఆర్ చెబుతున్నారని, కానీ రాజీవ్ గాంధీ, ఆయన కుటుంబం చేసిన త్యాగం ఏమిటో తెలుసా? అని ప్రశ్నించారు. వారి కుటుంబం దేశం కోసం ప్రాణాలర్పించిందన్నారు. తెలంగాణ కోసం కేటీఆర్ చేసిన త్యాగం ఏమిటో చెప్పాలని నిలదీశారు. భూములు, నిధులు, నియామకాల పేరుతో కేసీఆర్ కుటుంబం అడ్డంగా దోచుకుందని ధ్వజమెత్తారు.

## సచివాలయంలో ఈ నెల 9న విగ్రహావిష్కరణ

**మొదటిపేజీ తరువాయి..**

మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందుకోసం వారిని సమయం ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. వారు అపాయింట్మెంట్ ఇస్తే ప్రభుత్వం తరఫున ఆహ్వానిస్తామన్నారు. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు విపక్ష నేతలను ఆహ్వానించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కేసీఆర్, కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఆహ్వానిస్తామని సీఎం రేవంత్ రెడ్డి నిన్ననే చెప్పారని గుర్తు చేశారు. వారు ఈ నెల 9న జరగనున్న ఈ కార్యక్రమానికి రావాలని విజ్ఞప్తి చేశారు.

## వాహనాల క్రమబద్ధీకరణకు స్క్రాప్ పాలసీ

**మొదటిపేజీ తరువాయి..**

హైదరాబాద్ మహానగరంలో డీజిల్ వాహనాలపై ఆంక్షలు విధించేందుకు సిద్ధమవుతోంది రాష్ట్ర ప్రభుత్వం. అందులో భాగంగా హైదరాబాద్‌లో నడుస్తున్న ఆర్టీసీ బస్సుల్లో 90% బస్సులు డీజిల్ వాహనాలే. అందుకని డీజిల్ బస్సులను ఔటర్ రింగ్ రోడ్డు అవతలకు తరలించాలని నిర్ణయించింది. ఇక, మూడు వేల కొత్త ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసి హైదరాబాద్‌లో తిప్పనున్నారు. ఇక, బస్సుల తర్వాత అత్యధికంగా రోడ్ల మీద నడిచే వాహనాల్లో ఆటోలు కూడా ప్రధానం. అందుకనే డీజిల్‌తో నడిచే ఆటోలను కూడా ఔటర్ రింగ్ రోడ్డు బయటకు తరలించాలని రింగ్ రోడ్డు లోపల తిరిగేందకు ఎలక్ట్రిక్ ఆటోలకు మాత్రమే పర్మిషన్ ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తుంది.ఈ విషయాన్ని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి గురువారం జరిగిన రవాణా శాఖ ఉత్సవాల్లో ప్రకటించారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలి అందించాలంటే కాలుష్యరహిత నగరంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకొందామని సీఎం పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా హైదరాబాద్ నగరాన్ని కాలుష్యం నుంచి కాపాడాలంటే ఎట్టి పరిస్థితుల్లో డీజిల్ వాహనాలు తిరగకూడదని చెప్పారు. డీజిల్ బస్సులను ఔటర్ రింగ్ రోడ్డు వరకే పరిమితం చేయాలని సూచించారు. అలాగే డీజిల్ ఆటోలను సైతం నగర శివారులకు తరలించాలని భావిస్తున్నట్లు తెలిపారు. అయితే, ఎలక్ట్రిక్ బస్సులు వాడాలనుకోవడం సరే, కానీ ఇప్పటికే మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు స్కీం తో ఆదాయ కోల్పోయిన ఆటోలకు ఇప్పుడు డీజిల్ ఆటోలకు సిటీలో తిరగనివ్వమని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే అది కచ్చితంగా షాకింగ్ న్యూస్ అంటున్నారు. అయితే దీనిపై ఇప్పుడు ఆటో యూనియన్ ఎలా స్పందిస్తాయో చూడాలి. హైదరాబాద్ మహానగరంలో దాదాపుగా ఆటోలన్ని ఎల్పీజీ తో నడుస్తూ ఉన్నాయి. అయితే హైదరాబాద్‌లో నడుస్తున్న డీజిల్ ఆటోల సంఖ్య ఎంత అనేది తెలితే ఈ నిర్ణయం వల్ల ఆటో యూనియన్ నుంచి వ్యతిరేకత ఎంత మేర వస్తుందనేది అంచనా వేయొచ్చు..! కాలుష్యాన్ని తగ్గించాలనుకోవడం మంచి ఆలోచన. డీజిల్ వాహనాలను ఔటర్ రింగ్ రోడ్డు లోపల తిరగవద్దనుకునే ఆలోచన మంచిదే..! కానీ దానివల్ల ఆటో వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు మాత్రం నగరంలో డీజిల్ ఆటోలు తిరగకూడదని నిర్ణయం వల్ల ఇబ్బంది పడటం తప్పని పరిస్థితిలో కనిపిస్తుంది..

## వడ్డీ రేట్లు యథాతథం..

**మొదటిపేజీ తరువాయి..**

ఈ నిర్ణయం రూ.1.16 లక్షల కోట్ల నగదును పెంచడంలో దోహదపడుతుంది. సెంట్రల్ బ్యాంక్ తన పాలసీ రేటులో అంటే రెపో రేటులో ఎలాంటి మార్పు చేయలేదు. రెపో రేటు 6.50 శాతం వద్ద కొనసాగుతోందని, ఫిబ్రవరి 2023 నుండి రెపో రేటులో ఎటువంటి మార్పు లేదని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పు చేయకపోవడం వరుసగా ఇది 11వసారి. 2023 ఫిబ్రవరి నుంచి కేంద్ర బ్యాంకు ఈ రేటును ఇలాగే కొనసాగిస్తూ వస్తోంది. క్యాష్ రిజర్వ్ రేషియోలో 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. CRR -4.50 శాతం నుండి 4 శాతానికి తగ్గించారు. నగదు నిల్వల నిష్పత్తి తగ్గింపును రెండు దశల్లో అమలు చేయనున్నారు. దీంతో బ్యాంకింగ్ వ్యవస్థలోకి రూ.1.16 లక్షల కోట్ల అదనపు నగదు అందుబాటులోకి వస్తుంది. ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ మూడు రోజుల సమావేశం డిసెంబర్ 4న ప్రారంభం కాగా, ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను శుక్రవారం(డిసెంబర్ 6) ప్రకటించారు. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, వృద్ధిని కొనసాగించడంతోపాటు ధరలను స్థిరంగా ఉంచడమే మా లక్ష్యం అని ఆర్‌బిఐ గవర్నర్ అన్నారు. అదే సమయంలో వృద్ధిని కొనసాగించడం ముఖ్యమని, ఇది ఆర్‌బిఐ చట్టంలో కూడా ఉందన్నారు. జిడిపి వృద్ధి రేటు క్షీణతపై ఆర్‌బిఐ గవర్నర్ మాట్లాడుతూ, ఆర్థిక వృద్ధి రేటు క్షీణతకు కారణం పారిశ్రామిక ఉత్పత్తి క్షీణత. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో పారిశ్రామిక వృద్ధిరేటు 7.2 శాతం కాగా, రెండో త్రైమాసికంలో 2.1 శాతానికి తగ్గింది. తయారీ రంగం వృద్ధి రేటు తగ్గిందని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ పెరిగిందని, అయితే పట్టణ ప్రాంతాల్లో డిమాండ్ తగ్గుతోందని ఆర్‌బీఐ గవర్నర్ తెలిపారు. ఆర్‌బీఐ వృద్ధి రేటు అంచనాను తగ్గించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో, ఆర్‌బిఐ జిడిపి వృద్ధి రేటు 6.6 శాతంగా అంచనా వేసింది. ఇది అంతకుముందు 7.2 శాతం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో జీపీపీ వృద్ధి రేటు 6.6 శాతంగా, నాల్గవ త్రైమాసికంలో 6.8 శాతంగా ఆర్‌బీఐ అంచనా వేసింది.

## రేవంత్ రెడ్డి హెూదా, స్థాయిని మరిచి మాట్లాడుతున్నారు

**మొదటిపేజీ తరువాయి..**

చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు చేసుకుంటుందో చెప్పాలన్నారు. ప్రజాక్షేత్రంలో తాము ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామన్నారు. రేవంత్ రెడ్డి ఈ ఏడాది కాలంలో ఏం చేశారని అన్ని వర్గాలు ప్రశ్నిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ దుర్మార్గాలను ఖండిస్తూ నిర్వహించబోయే సభకు జేపీ నడ్డా హాజరవుతారని తెలిపారు.

# చిలుకూరులో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ భవనాలకు శంకుస్థాపన

**మొదటిపేజీ తరువాయి..**

స్కూల్‌లను 30 ఎకరాల విస్తీర్ణంలో భవనాలను నిర్మించుకుంటున్నమన్నారు ఈ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లలో హాస్టల్ లు ,మౌళిక వసతులు, క్రీడా మైదానాలు , నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి ప్రభాకర్ తెలిపారు,ఆట స్థలాల్లో శిక్షణ పొంది కోదాడ నియోజకవర్గం నుండి అత్యధిక మంది క్రీడాకారులు బయటకు రావాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. తల్లిదండ్రులు బాగా చదువుకోవాలని మిమ్మల్ని గురుకులాల్లో పంపారన్నారు,

సమయాన్ని వృధా చేయవద్దు అందరు కష్టపడి బాగా చదువుకోవాలని ఉత్తమ్ సూచించారు,తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి ఉత్తమ్ కుమార్ గౌడ్ కోరారు,మీ జ్ఞానాన్ని పెంపొందించుకొని సమాజంలో మంచి పేరు



సాధించాలని కోరుకుంటున్నా అని అన్నారు. మిశ్రమ ఆలోచనలను ఉపయోగించుకొని తెలంగాణ సమాజాభి వృద్ధికి పాటుపడాల నన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంఎల్ ఏ పద్మావతి ఇతర




ముఖ్య నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు,

# అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పాటు

**మొదటిపేజీ తరువాయి..**

మహనీయులు అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఏర్పడిందని, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో స్వేచ్ఛను ఇచ్చిందన్నారు. ఇప్పటికే తాము ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టామని, అదే రీతిలో ఏడో గ్యారంటీగా స్వేచ్ఛను అందించమని సీఎం అన్నారు. పోలీసులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా కాంగ్రెస్ పాలన ఏడాది పూర్తి చేసుకుందని తెలిపారు.



సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రభుత్వం అన్ని విధాలా పోలీసులకు సహకరిస్తుందన్నారు. అలాగే గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగాన్ని తెలంగాణ పోలీసులు పూర్తి స్థాయిలో అడ్డుకుంటున్నారని, మరింత స్పీడ్ పెంచాల్సిన ఆవశ్యకత పోలీసులపై ఉందన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా పోలీస్ శాఖలో బదిలీల, పదోన్నతుల ప్రక్రియ పూర్తి చేసినట్లు సీఎం పునరుద్ఘాటించారు. హైదరాబాద్ అంటేనే డ్రగ్స్ విక్రయాలు నిర్వహించేందుకు భయపడే రీతిలో పోలీసులు విధులు నిర్వర్తించాలని సీఎం సూచించారు. అలాగే విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కూడా పోలీస్ శాఖ కూడా తన వంతు భాద్యత వహించాలని సీఎం సూచించారు.



ట్రాఫిక్ విధుల్లోకి ట్రాన్స్ జెండర్స్ ను తీసుకొని ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని, సమాజ నిర్లక్ష్యానికి గురైన వారి విధులను పోలీస్ శాఖ సద్వినియోగం చేసుకుంటుందని తెలిపారు. ఉగ్రవాదుల ముప్పు సమయంలో గ్రేహౌండ్స్ బలగాలు ప్రాణాలు అర్పిస్తే వారి కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తూ తోడ్పడుతుందన్నారు. తెలంగాణ హెూం గార్డ్స్ కి జీతాలు పెంచినట్లు సీఎం శుభవార్త చెప్పారు. ఎవరైనా హెూం గార్డ్స్ విధుల్లో ప్రాణాలు అర్పిస్తే, వారి కుటుంబాలకు రూ. 5 లక్షలు అందిస్తామన్నారు. అంతేకాకుండా వారికి హెల్త్ కార్డ్ లు కూడా అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, కొత్త సంవత్సరంలో నూతన ఆదేశాలు అమలవుతాయని సీఎం అన్నారు. పోలీస్ కుటుంబాల పిల్లల చదువుల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, అందుకు 50 ఎకరాలలో స్కూల్ నిర్మించడం జరుగుతుందని, హెూం గార్డ్ నుండి డీజీపీ స్థాయి అధికారి పిల్లలకు ఉచిత విద్యను కార్పొరేట్ స్థాయిలో అందిస్తామని సీఎం వరాల జల్లు కురిపించారు. రాష్ట్రంలో సుమారు 94 వేల మంది పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్నారని, వారి కృషి ఉత్తమ విధులతోనే రాష్ట్రం శాంతిభద్రతల పరిరక్షణలో ఎప్పుడూ ముందంజలో ఉందని సీఎం అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు రాష్ట్ర విపత్తు నిర్వహణ దళంను (ఎస్‌డీఆర్‌ఎఫ్) ప్రారంభించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హెూంశాఖ వేడుకలను నిర్వహించింది. ఈ క్రమంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో దాదాపు రెండు వేల మంది సిబ్బందితో ఎస్‌డీఆర్‌ఎఫ్‌ను ఏర్పాటు చేశారు. రాష్ట్ర విపత్తు దళానికి చెందిన బోట్స్‌ను కూడా సీఎం ప్రారంభించారు. భారీ అగ్నిప్రమాదాలు,



భూకంపం, వరదలు వంటి విపత్తులు సంభవించినప్పుడు ఈ దళం అత్యవసర సహాయక చర్యలు చేపట్టనుంది. అగ్నిమాపక కేంద్రాలు ఇక నుంచి ఎస్‌డీఆర్‌ఎఫ్ స్టేషన్లుగా రూపాంతరం చెందనున్నాయి. జులై, ఆగస్ట్ నెలల్లో భారీ వర్షాలు కురవడంతో హైదరాబాద్, ఖమ్మం సహా పలు ప్రాంతాలు నీట మునిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి... ఎన్‌డీఆర్‌ఎఫ్ తరహాలో సుశిక్షితులైన దళం అవసరమని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో ఎస్‌డీఆర్‌ఎఫ్ ను ఏర్పాటు చేయడంతో పాటు దీనిని ఆధునికీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.35.03 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో ఆధునాతన పరికరాలు, కొత్త అగ్నిమాపక వాహనాలను కొనుగోలు చేసి సిబ్బందికి ఎస్‌డీఆర్‌ఎఫ్ ప్రాథమిక కోర్సులో శిక్షణ ఇప్పించారు.

# విద్యార్థుల్ని మేము ఎవరెస్ట్ ఎక్కిస్తుంటే, ప్రభుత్వం పాడె ఎక్కిస్తోంది

**మొదటిపేజీ తరువాయి..**

ఎందుకు పెట్టింది. బీఆర్ఎస్ పైన అక్కసు ఉంటే దానిని అంబేద్కర్ విగ్రహం పైన ఎందుకు చూపిస్తున్నారు. అంబేద్కర్‌కు నివాళులు అర్పించకుండా అడ్డుకుంటుంది మమ్మల్ని కాదు అంబేద్కర్ వారసులను అంబేద్కర్ ఆలోచన విధానాన్ని. అంబేద్కర్‌కి నివాళులు అర్పించాలనే ఇంగిత సంస్కారం లేని కుసంస్కారి రేవంత్ రెడ్డి. ప్రపంచం అబ్బురపడిన మహా మేధావి అంబేద్కర్ గారిని స్మరించుకునేందుకు ప్రపంచవ్యాప్తంగా ఎక్కడికక్కడో విగ్రహాలు ఏర్పాటు చేసుకున్నారు. అదే స్ఫూర్తితో దేశానికి ఒక గొప్ప సందేశం ఇచ్చేలా ఏర్పాటు చేసుకున్న 125 ఫీట్ల అంబేద్కర్ విగ్రహం పైన ప్రభుత్వం కావాలని నిర్లక్ష్యం వహిస్తున్నది” అని కేటీఆర్ అన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానానికి అంబేద్కర్ విగ్రహానికే కాదు దళితుల అభివృద్ధికి సైతం ఈ ప్రభుత్వం వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నది. దళిత బంధు పెంచి ఇస్తామంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చి మోసం చేసింది. దళిత బంధు చెక్కులను రద్దుచేసి వారి జీవితాలను మారకుండా చేస్తున్నది. పేద దళిత గిరిజన బహుజన బిడ్డలను ఉన్నత చదువుల కోసం గత ప్రభుత్వం విదేశాలకు పంపిస్తే%ౌ% ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఓర్వలేక వారి ఓవర్సీస్ స్కాలర్షిప్పులను నిలిపివేశారు. తెలంగాణ బిడ్డలు విదేశాల్లో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. గురుకుల విద్యార్థులను మేము ఎవరెస్ట్ ఎక్కిస్తే, ఈ ప్రభుత్వం వారిని పాడె ఎక్కిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని వివక్షను చేతగానితనాన్ని దాచిపెట్టడం కోసమే భారత రాష్ట్ర సమితి చేపట్టిన గురుకుల బాటను అడ్డుకుంది” అని కేటీఆర్ తెలిపారు. “ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వంటి నాయకుల పైనా కేసులు పెట్టింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షకుని మాదిరిగా పోజులు కొడుతూ దేశంలో తిరుగుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లో తమను అడ్డుకున్న పోలీసుల పైన ఉక్రోషం వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ, అదే హెూదాలో ఉన్న ఎమ్మెల్యేలను శాసనసభ పక్ష నేతలను తెలంగాణ పోలీసులు అడ్డుకున్న విషయాన్ని గుర్తించాలి. తమ సొంత కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేకంగా నియంతృత్వంగా వ్యవహరిస్తున్న తీరుని గుర్తించాలి. నిజంగానే రాహుల్ గాంధీకి రాజ్యాంగం పైన ప్రేమ ఉంటే తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్న తీరు పైన సద్బుద్ధి ప్రసాదించాలని సూచించాలి” అని కేటీఆర్ అన్నారు. “రానున్న అసెంబ్లీ సమావేశాలను కనీసం నెల రోజులపాటు నిర్వహించాలి. 11 నెలల కాలంలో ఈ రాష్ట్రం సబ్బండ వర్గాలకు చేసిన అన్యాయాలను ప్రశ్నిస్తాము. లగచర్ల అంశం నుంచి మొదలుకొని రాష్ట్రంలో కొనసాగుతున్న ఆత్మహత్యలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీల అమలులో వైఫల్యం, వ్యవసాయ రంగ సంక్షేమం, ప్రతి అంశం పైనా, ప్రజా సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాము. మా పార్టీ అధ్యక్షులు తెలంగాణ ప్రధాత కేసిఆర్ గారి పైన కాకికూతలు కారుకూతలు మానకుంటే ముఖ్యమంత్రి కి ముఖ్యమంత్రి పదవికి కూడా గౌరవం ఇవ్వాల్సిన అవసరం లేదు. ఇదే ముఖ్యమంత్రి సోనియాగాంధీని అడ్డగోలుగా దూషించిన విషయాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోరు. రేవంత్ రెడ్డి నోటి తీరు మార్చుకుంటేనే ఆయన పదవికి గౌరవం దక్కుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. తమ ప్రవర్తనతో పదవులకు వ్యక్తులకు గౌరవం వస్తుంది. కానీ అడుక్కుంటే కాదని రేవంత్ రెడ్డి తెలుసుకోవాలి. రేవంత్ రెడ్డి ఏర్పాటు చేస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహమా%ౌ% కాంగ్రెస్ తల్లి విగ్రహమా చెప్పాలి” అని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారినప్పుడు విగ్రహాల రూపులు చరిత్రను మారుస్తామంటే ఎవరూ ఒప్పుకోరు. ఉద్యమకాలంలో సబ్బండ వర్గాలు, కవులు, కళాకారులు, మేధావులు అంతా కలిసి తెలంగాణ పరిస్థితిలకు అనుగుణంగా సంస్కృతికి అనుగుణంగా రూపం ఇచ్చిన తల్లి విగ్రహమే తెలంగాణ తల్లి. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాలను దాటుకొని ఒక దేవతను ఊరేగించిన మాదిరి తెలంగాణ తల్లి విగ్రహ స్థాపన చేశాం. రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి రూపు మారుస్తానని తెలంగాణ చరిత్రను మారుస్తానని నీచమైన మనస్తత్వంతో ఈ కుటిల ప్రయత్నం చేస్తున్నారు. గతంలో ఇందిరాగాంధీ భరతమాత విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే తర్వాతి ప్రభుత్వాలు మార్చాయా? తెలుగు తల్లిని, కన్నడ తల్లిని మార్చనప్పుడు తెలంగాణ తల్లిని మార్చే కుసంస్కారం భావదారిద్ర్యం రేవంత్ రెడ్డికి ఎందుకు? కచ్చితంగా మేము ప్రభుత్వంలోకి రాగానే రాహుల్ గాంధీ తండ్రి విగ్రహం ఏర్పాటు చేసిన చోట తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఘనంగా ఏర్పాటు చేస్తాం. అమరవీరుల స్థూపానికి అంబేద్కర్ సచివాలయానికి మధ్యన ఉండాల్సింది కచ్చితంగా తెలంగాణ తల్లి విగ్రహం. అందుకే రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ తండ్రి విగ్రహం పంపాల్సిన చోటికి పంపిస్తాం. తెలంగాణ చరిత్రను మారుస్తామంటే ఊరుకునేది లేదని కేటీఆర్ మండిపడ్డారు.

# 51 గ్రామాల విలీనానికి లైన్ క్లియర్

### ఓఆర్ఆర్ పరిధిలోని గ్రామాల విలీనానికి గ్రీన్ సిగ్నల్

### పంచాయతీల విలీనాన్ని వ్యతిరేకిస్తూ మాజీ సర్పంచుల పిటిషన్

### పిటిషన్‌ను కొట్టేసిన తెలంగాణ హైకోర్టు

**హైదరాబాద్, డిసెంబర్ 6(వెలుతురు):** ఓఆర్ఆర్ పరిధిలోని గ్రామాల విలీనానికి లైన్ క్లియర్ అయింది. మున్సిపాలిటీల్లో 51 గ్రామాల విలీనానికి ప్రభుత్వం ఇచ్చిన ఆర్డినెన్స్‌కు హైకోర్టులో అడ్డంకులు తొలగిపోయాయి. పంచాయతీల విలీనాన్ని వ్యతిరేకిస్తూ.. మాజీ సర్పంచులు వేసిన పిటిషన్‌ను కొట్టేసింది హైకోర్ట్.పెద్ద అంబర్‌పేట, శంషాబాద్, నార్సింగి, తుక్కుగూడ, మేడ్చల్, దమ్మాయిగూడ, నాగారం, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట మున్సిపాలిటీల్లో 51 గ్రామాలు విలీనం కానున్నాయి. మేడ్చల్ జిల్లాలో మొత్తం 28 గ్రామాలు ఏడు మున్సిపాలిటీల్లో విలీనం చేస్తున్నారు. అలాగే రంగారెడ్డి జిల్లాలోని నాలుగు



మున్సిపాలిటీల్లో 12 గ్రామాలు, సంగారెడ్డి జిల్లాలో రెండు మున్సిపాలిటీల్లో 11గ్రామాలు విలీనం కానున్నాయి. ఈ గ్రామాలన్నీ కూడా ఔటర్ రింగు రోడ్డుకు అనుకున్న గ్రామాలే. శివారు గ్రామాలు మున్సిపాలిటీల్లో విలీనం తర్వాత వీటన్నింటినీ గ్రేటర్‌లో కలిపే అవకాశం ఉంది. పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీలో బాచారం, గౌరెల్లి, తారామతి పేట పంచాయతీలు విలీనం కానున్నాయి. శంషాబాద్ మున్సిపాలిటీలో.. బహదూర్‌గూడ, పెద్దగోల్కొండ, చిన్నగోల్కొండ, హమీదుల్లానగర్, రషీద్ గూడ, ఘంసీమి గూడ విలీనం అవుతాయి. నార్సింగి మున్సిపాలిటీలో మీర్జాగూడ గ్రామపంచాయతీ విలీనం కానుంది. తుక్కుగూడ మున్సిపాలిటీలో హర్షగూడ గ్రామపంచాయతీ.. మేడ్చల్ మున్సిపాలిటీలో పూడూరు, రాయిలాపూర్ గ్రామపంచాయతీలు విలీనమవుతాయి. దమ్మాయిగూడ మున్సిపాలిటీలో.. కీసర, యాద్గిరిపల్లి, అంకిరెడ్డిపల్లి, చీర్యాల, నర్సపల్లి, తిమ్మాయిపల్లి గ్రామాలు కలవనున్నాయి. నాగారం మున్సిపాలిటీలో బోగారం, గోదాముకుంట, కరీంగూడ, రాంపల్లి దాయార గ్రామాలు విలీనమవుతాయి. పోచారం మున్సిపాలిటీలో.. వెంకటాపూర్, ప్రతాప సింగారం, కొర్రెముల, కాచివానిసింగారం, చౌదరిగూడ విలీనం కానున్నాయి. ఘట్‌కేసర్ మున్సిపాల్టీలో.. అంకుషాపూర్, ఔషాపూర్, మాదారం, ఏదులాబాద్, ఘనాపూర్, మర్పల్లిగూడ విలీనమవుతాయి. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో మునీరాబాద్, గౌడవెల్లి పంచాయతీలు, తూంకుంట మున్సిపాలిటీలో.. బొంరాసిపేట, శామీర్ పేట, బాబాగూడ పంచాయతీలు విలీనం కానున్నాయి.విలీన ప్రక్రియతో రెండు, మూడునెలల్లో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలు ఇక్కడి గ్రామాల్లో జరిగే అవకాశం లేదు. ప్రస్తుతం కొనసాగుతున్న మున్సిపాలిటీల పదవీకాలం కూడా వచ్చే ఏడాది జనవరితో పూర్తికానుంది.

ఆ తర్వాత ఇప్పుడు విలీనమైన 51 గ్రామపంచాయతీలతో కలిపి ఎన్నికలు నిర్వహించనున్నారు. మరోవైపు పంచాయతీల విలీనంపై ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీల్లో విలీనంతో తాము ఉపాధి పనులు కోల్పోవడంతో పాటు.. పన్నుల భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం!

### తెలుగు రాష్ట్రాల్లో ప్రభావం చూపే అవకాశం

### పలు ప్రాంతాల్లో జోరు వానలకు అవకాశం

**హైదరాబాద్, డిసెంబర్ 6(వెలుతురు):** దక్షిణాదిన దడ పుట్టించిన ఫెంగల్ తుఫాన్ తీరం దాటడంతో అంతా హమ్మయ్య అనుకున్నారు. ఫెంగల్ తుఫాను బలహీనపడి అల్పపడీనంగా మారి అరేబియా సముద్రంలోకి ప్రవేశించింది. దీంతో ఇప్పట్లో వానలు మళ్లీ రావులే అని జనాలు సంబరపడ్డారు. కానీ ఇంతలో వాతావరణ శాఖ మరో సంచలన వార్త అందించింది. తాజాగా బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ మేరక శుక్రవారం వాతావరణ శాఖ ప్రకటన జారీ చేసింది. దీని ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాలో వాతావరణం మేఘావృతమై ఉంటుంది. కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురుస్తుందని తెలిపింది. డిసెంబర్ 6,7 తేదీల్లో ఏర్పడే ఆవర్తనం దక్షిణ దిశగా పయనించే అవకాశం ఉన్నట్టు పేర్కొంది. అది డిసెంబర్ 7 నాటికి అల్పపీడనంగా మారనున్నట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకటించింది. అది వాయువ్య దిశగా పయనించి డిసెంబర్ 12 నాటికి తమిళనాడు-శ్రీలంక తీర రేఖకు చేరుకుంటుందని అంచనా. దీని ప్రభావంతో తమిళనాడులోని దక్షిణ కోస్తా జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. చెన్నైలోని కొన్ని ప్రాంతాలు, దాని శివారు ప్రాంతాల్లో శుక్రవారం ఉరుములు, మెరుపులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెన్నై వాతావరణ శాఖ తెలిపింది. డిసెంబర్ 12, 13 తేదీల్లో తమిళనాడులోని దక్షిణ కోస్తా జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని %×వీణ% అంచనా వేసింది. తీరం వెంబడి బలమైన గాలులు వీస్తాయని, సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని హెచ్చరించింది. ఈ రోజుల్లో మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని సూచించారు.కాగా ఇప్పటికే ఫెంగల్ తుఫాను ప్రభావం నుంచి నెల్లూరు, తిరుపతి, రాయలసీమ జిల్లాలు, అటు తమిళనాడు కోలుకోక ముందే తాజాగా బంగాళాఖాతంలో మరో అల్పపీడనానికి అనువైన పరిస్థితులు నెలకొనడంతో రైతులు ఆందోళ చెందుతున్నారు. ఆరుగాలం పండించిన పంట ఎక్కడ నీటపాలవుతుందోనన్న భయంతో అందిన కాడికి అమ్మేసుకుంటున్నారు. ఇక ఏపీలో నేడు, రేపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడనున్నాయి. మరికొన్నిచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది.



## బీసీలకు రిజర్వేషన్లను పెంచాలని జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ కార్యదర్శి నీరజని కలిసిన బీసీ నేత లింగంగౌడ్

**న్యూఢిల్లీ, వెలుతురు డిసెంబర్ 06:**
న్యూఢిల్లీ లోని జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ కార్యదర్శి నీరజ గారిని కలిసి బీసీల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని వినతి పత్రం సమర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని ఎన్నో ఏళ్లుగా ఉద్యమిస్తున్న పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం రాత్రికి రాత్రే అగ్ర కులాలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చి బీసీల నోట్లో మట్టి కొట్టారని అన్నారు. బీసీ ప్రధానిగా ఉన్న బీసీలకు ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదని అన్నారు. ఎస్సీ ఎస్టీల మాదిరిగా బీసీలకు కూడా అట్రాసిటీ చట్టం ఉండాలని ఈమధ్య కాలంలో బీసీ కులాలను కులవృత్తులను కించపరుస్తూ మాట్లాడుతున్నారని అందువల్ల బీసీలకు కూడా రక్షణ చట్టం (అట్రాసిటీ) తీసుకురావాల్సిన అవసరం ఉంది. కార్యక్రమంలో బిసి యువజన సంఘం నాయకులు ఈడిగ శ్రీనివాస్, నరసింహ పాల్గొన్నారు



## కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని కోరిన ఈడిగ శ్రీనివాస్ గౌడ్

**న్యూఢిల్లీ వెలుతురు డిసెంబర్ 06:**
న్యూఢిల్లీ లోని కేంద్ర హెూం శాఖ కార్యాలయంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ గారిని కలిసి కేంద్రంలో 50 శాతం పైగా ఉన్న ఓబీసీలకు ఒక ఓ బి సి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం వల్ల ఓబీసీలకు ఎలాంటి ప్రయోజనాలు చేకూరడం లేదన్నారు పేరుకే 50% పైగా జనాభా కానీ బడ్జెట్ కేటాయింపుల్లో కనీసం ఐదు% కూడా లేదన్నారు కావున బడ్జెట్లో ఓబీసీలకు రెండు లక్షల కోట్లతో నిధులు కేటాయించాలన్నారు.

ఇదే కాకుండా జాతీయ జనగణలో కునగలన నిర్వహించాలని ఓబీసీ ఉద్యోగులకు క్రిమిలేయర్ ఎత్తివేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాజుల లింగం ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహ నాయక్ పాల్గొనడం జరిగింది.



## అన్ని వర్గాల అభివృద్ధియో అంబేద్కర్ మార్గం

**- ఉప ముఖ్యమంత్రి భట్టి**

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో,డిసెంబర్ 6:**
భారతరత్న డా. బి.ఆర్ అంబేడ్కర్ వర్ధంతి సందర్భంగా జేఎన్టీయూ యూనివర్సిటీ ప్రాంగణంలో ఆ మహనీయుడికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఘన నివాళులు అర్పించారు,డా. బీ ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని భట్టి విక్రమార్క అన్నారు,ఆధునిక భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ శ్రమించడమే అంబేద్కర్ కు ఘన నివాళి అని ఆయన తెలిపారు, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తుందన్నారు, అంబేద్కర్ ఆశయాలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని భట్టీ తెలిపారు. అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగడానికి కృషి చేస్తున్నామన్నారు



### బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో
## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, డిసెంబర్ 6:**భారతరత్న డా.బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన రంగారెడ్డి జిల్లా బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి మరియు బీఆర్ ఎస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా చేసిన ఘనత అంబేద్కర్ కే దక్కుతుందన్నారు.

### అంబేద్కర్ గారి ఆశయాలకు
## అనుగుణంగా ముందుకు సాగాలి

**- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**ఆదిలాబాద్ వెలుతురు డిసెంబర్ 06:**
అంబేద్కర్ గారి ఆశలకు అనుగుణంగా ముందుకు సాగాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతిని పురస్కరించుకొని అంబేద్కర్ చౌక్ లోపల అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ రాజర్షి షాతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రపంచ దేశాలలో ఏ దేశానికి లేనటువంటి గా రాజ్యాంగాన్ని భారతదేశానికి బాబా సాహెబ్ అంబేద్కర్ అందించారన్నారు. ప్రపంచంలో లేనటువంటి కులాలు ,మతాలు ఉన్నటువంటి భారతదేశ వానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించారన్నారు. భౌతికంగా మన మధ్య లేనప్పటికీ ఆయన ఆశలకు అనుగుణంగా మనమందరం ముందుకు కదలాలన్నారు. స్వతంత్ర వచ్చి 75 సంవత్స రాలు నడుస్తున్న ఎక్కడి సమస్యలే అక్కడే ఉన్నాయన్నారు. అంబేద్కర్ గారి ఇచ్చినటువంటి బోధనలు ఆలోచనలను మనమందరం ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. భారతీయ జనతా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## డా.బీ.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి



**- బీసీ నేత లింగంగౌడ్ పిలుపు**

**వెలుతురు, న్యూఢిల్లీ తెలంగాణ భవన్ డిసెంబర్ 06:**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పిలుపునిచ్చారు.మహనీయుని 68వ వర్ధంతి సందర్భంగా ఢిల్లీ లోని తెలంగాణ భవన్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పంచారు.ఈ సంద ర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికై తన జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప మహానుభావుడని అన్నారు.ప్రపంచ దేశాలలో ఏ దేశానికి లేని మహెూన్నతమైన రాజ్యాంగాన్ని భారతదేశానికి బాబాసాహెబ్ అంబేద్కర్ అందించారన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని కులాలు,మతాలు ఉన్నటువంటి భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన ఆయన ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహ్మ నాయక్ పాల్గొన్నారు.

## భవిష్యత్తు శాస్త్రవేత్తలను తయారు చేసే గొప్ప వేదిక ఇదే

### ఇన్స్పైర్ మనక్ అవార్డ్స్, 52వ రాష్ట్రీయ బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శన

**- అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**ఆదిలాబాద్ వెలుతురు డిసెంబర్ 06:**
భవిష్యత్తులో ఎందరో మంది శాస్త్రవేత్తలను తయారు చేసే గొప్ప వేదిక జిల్లా స్థాయి రాష్ట్రీయ వైజ్ఞానిక ప్రదర్శన అని అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాన్వెంట్ స్కూల్లో జిల్లా స్థాయి రాష్ట్రీయ వైజ్ఞానిక ప్రదర్శన 2024 -2025 జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ





కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా లు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పిల్లల్లో ఉన్నటువంటి నైపుణ్యాన్ని, ఆలోచన విధానాన్ని తల్లితండ్రులు 10 శాతం గుర్తిస్తే, 90 శాతం ఉపాధ్యాయులే పసిగడతారన్నారు. ఈరోజు మనమందరం సైన్స్ తో పోటీ పడుతున్నామన్నారు. సైన్స్ లేనిదే జీవితం లేదని ప్రపంచం ముందుకు వెళ్తున్న పరిస్థితి ఉందన్నారు. పిల్లలలో రకరకాల ఆలోచనలు వస్తాయి అది మాతోని సాధ్యమవుతాదా, ఏ వేదిక పై తమ నైపుణ్యాన్ని ప్రదర్శించుకోవాలని అనేక రకాల ఆలోచనలు పిల్లల్లో కలుగుతాయన్నారు. ఒక ఆలోచనతో ముందుకు వెళితే సాధించినది ఏది ఉండదన్నారు. చిన్న వయసులోనే అనేక అప్లికేషన్లను వాడుకునే విధంగా టెక్నాలజీ ఉందన్నారు.

ఆదిలాబాద్ ఎమ్మెల్యేగా తనకు సలహాలు సూచనలు ఇస్తే ఆ విధంగా వాటిని ప్రభుత్వంతో పోరాడి అమలు చేసేలా కృషి చేస్తానన్నారు. ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా లాంటి అధికారిని రాజకీయ జీవితంలో చూడలేదన్నారు. ఎంతో తపనతో అభివృద్ధికి కృషి చేస్తున్నారని కలెక్టర్ ను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించిన ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళేందుకు హామీ ఇచ్చారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**- ఆదిలాబాద్ శాసనసభ్యుడు పాయల్ శంకర్**

**ఆదిలాబాద్ వెలుతురు డిసెంబర్ 06:** పంటలను విక్రయించుకునేందుకు మార్కెట్కు వస్తున్న రైతులకు క్రయవిక్రాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదిలాబాద్ శాసనసభ్యుడు పాయల్ శంకర్ అన్నారు పెద్దలు శుక్రవారం మార్కెట్ సందర్శించిన ఆయన పత్తి సోయవిక్రయాలను పరిశీలించారు సోయా కొనుగోలు క్యూఆర్ కోర్స్ వెంట వెంటనే విడుదల చేయాలని జిల్లాకు కేటాయించిన కోటాను పెంచి మొత్తం రైతుల నుంచి పంటను కొనుగోలు చేయాలని ఫోన్ ద్వారా ఉన్నతాధికారులతో మాట్లాడారు పత్తిలో తేమశాతం రైతే రావాలని నిబంధనలో కొంత సడలింపు ఇవ్వాలని ఆయన కోరారు.






# సంపాదకీయం

## నాడు వారు...నేడు వీరు ..ప్రశ్నిస్తే ఎదురుదాడులు

రాజకీయ పార్టీలు అన్నీ ఒకేలా వ్యవహరిస్తాయి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఓ మాట? అధికారం రాగానే మరో మాట. ఇది వాటి సహజ స్వభావం. పార్లమెంట్ సమావేశాలు అందుకు ఉదాహరణ. పార్లమెంట్ ని స్తంభింపజేయడం ప్రజాస్వామ్య రూపమేనని ఒకప్పుడు వాదించిన బిజెపి నేతలు ఇప్పుడు అదే పని చేస్తున్న ప్రతిపక్షంపై మండిపడుతున్నారు. ప్రతిపక్షాల నిరసన పార్లమెంట్ 'హైజాకింగ్' అట. ఈ మాట స్వయంగా ప్రధాని అన్నారు. అప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన నిరసన ఇప్పుడు పార్లమెంటును హైజాక్ చేయడం ఎలా అవుతుందో బీజేపీ నేతలే చెప్పాలి. తన సొంత రాజకీయ సందేశాలు ఇవ్వడానికి బిజెపి నాయకులు పార్లమెంటును వేదికగా ఉపయోగించు కుంటున్నారు. బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణంపై ప్రతిపక్ష బిజెపి సభ్యులు పార్లమెంట్ సమావేశాలను స్తంభింపజేయడాన్ని 2012 సెప్టెంబరులో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ తప్పుపట్టారు. దీనిపై బిజెపి సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి సుష్మా స్వరాజ్ స్పందిస్తూ పార్లమెంట్ సమావేశాలను సాగనీయకపోవడం కూడా ప్రజాస్వామ్య రూపమేనని బదులిచ్చారు. యుపిఎ-2 ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు వచ్చాయని, అందుకే సభలో ఆందోళన చేస్తున్నా మని ఆమె తెలిపారు. ఇది జరిగి ఓ సంవత్సరం గడిచింది. పార్లమెంటరీ నిబంధనలను ఉల్లంఘిం చారంటూ 20 మంది బిజెపి, తెలుగుదేశం సభ్యులను హౌస్ బులెటిన్‌లో ప్రస్తావించినందుకు బిజెపి ఎగువ సభలో నిరసన తెలిపి, ఆ తర్వాత వాకౌట్ చేసింది. దీనిని సీనియర్ నేత అరుణ్ జైట్లీ సమర్థించుకున్నారు. ఆందోళన చేసిన అధికార పక్ష సభ్యులను వదిలేసి కేవలం ప్రతిపక్ష సభ్యులను మాత్రమే శిక్షించారని ఆయన మండిపడ్డారు. ఘటనలు జరిగి దశాబ్ద కాలం అయింది. ఇప్పుడు పార్లమెంట్ లో స్థానాలు మారాయి. అటు వారు ఇటు, ఇటు వారు అటు అయ్యారు. ప్రధా ని నరేంద్ర మోడీ ఆనాటి పార్టీ నేతల మాటలు మరచిపోయారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో ప్రతిపక్షాల నిరసన 'హైజాకిం గ్'కు ఓ రూపమని వ్యాఖ్యానించారు. 'ప్రజలు తిరస్కరించిన కొందరు వ్యక్తులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం విచ్ఛిన్నకర ఎత్తుగడల ద్వారా పార్లమెంటుపై నియంత్రణకు నిరంతరం ప్రయ త్నిస్తున్నారు' అని విమర్శించారు. అప్పటి నుండి ఆయన మద్దతుదారులు, ఇతర బిజెపి నేతలు ఆయన మాటలను తరచూ వ్లలె



వేస్తూ పార్లమెంట్ కార్యకలాపాలను స్తంభింపజేయ డానికి ఏ రూపంలో ప్రయత్నించినప్పటికీ అది దేశాభివృద్ధిని అడ్డుకోవడానికి జరిపే కుట్రగానే భావించాలంటూ వితండవాదం మొదలు పెట్టారు. ఇక కార్పొరేట్ మీడియా కూడా ప్రధాని వ్యాఖ్యలను వెనకేసుకొచ్చింది. కొన్ని అంశాలపై చర్చ జరగాలన్న ప్రతిపక్ష సభ్యుల డిమాండ్ నుండి ప్రజల దృష్టిని మరలించేందుకు అది ప్రయత్నిస్తోంది కూడా. ప్రస్తుతం ప్రభుత్వ, ప్రతిపక్ష సభ్యుల మధ్య నెలకొన్న వివాదానికి అదానీ కేంద్ర బిందువయ్యారు. ఆయనపై మోసం, ముడుపు ల ఆరోపణలు మోపుతూ న్యూయార్క్ కోర్టులో ఛార్జిషీటు దాఖలైంది. కేంద్ర ప్రభుత్వానికి, అదానీ గ్రూపునకు మధ్య ఉన్న సంబంధాలపై కాంగ్రెస్‌తో పాటు అనేక ఇతర ప్రతిపక్ష పార్టీలు ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై చట్టసభలో చర్చించాలని ఆ పార్టీలు కోరుతుంటే ప్రభుత్వం ససేమిరా అంటోంది. ఘర్షణలతో అట్టుడికిపోతున్న మణిపూర్‌పై కూడా చర్చించాల్సి ఉన్నదని ప్రతిపక్షాలు అడుగుతుంటే అందుకు కూడా ప్రభుత్వం అంగీకరించడం లేదు. దీంతో సభ నుండి వాకౌట్ చేయడమో లేదా సభను బహిష్కరించడమో తప్ప ప్రతిపక్షాలకు వేరే మార్గం లేకుండా పోతోంది. రూల్ 267 కింద ప్రతిపక్షాలు అసాధారణ రీతిలో నోటీసులు అందించారు. లిస్టింగ్ అయిన సభా కార్యక్రమాలను ఆపేసి, అత్యవసర అంశాలపై చర్చకు పట్టుపట్టడానికి ఈ రూల్‌ను ప్రతిపక్షాలు వాడుకుంటాయి. సభా కార్యకలాపాలు నిలిచిపోవడానికి ప్రతిపక్షాలే బాధ్యత వహించాలని కార్పొరేట్ మీడియా నిందిస్తోంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఎలాంటి కార్యకలాపాలు చేపట్టకుండానే ముగిసిపోతాయేమోనని అది ఆందోళన వ్యక్తం చేస్తోంది.

రూల్ 267 కింద చర్చకు లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ నిరాకరించారు. మణిపూర్ హింస, వరదల బారినపడి నష్టపోయిన వాయనాడ్‌కు ప్రత్యేక సాయం, బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై జరుగుతున్న హింసపై కూడా చర్చ జరగాలని ప్రతిపక్షాలు కోరగా ప్రభుత్వం విముఖత చూపుతోంది. 2012లో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు ప్రతిపక్ష బిజెపి డిమాండ్ మేరకు బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణంపై చర్చించేందుకు అంగీకరించారు. నిర్భయ సామూహిక అత్యాచార ఘటనపై కూడా రోజుల తరబడి చర్చ సాగింది. ఈ చర్చల కారణంగానే లైంగిక దాడి విషయంలో కొత్త చట్టం వచ్చింది. అయితే ఇప్పుడు కాషాయ పార్టీ మాత్రం పార్లమెంటును తన రాజకీయ సందేశాల కోసం వాడుకుంటోంది. సభలో చర్చల సమయంలో

హిందీని ప్రధాన భాషగా రుద్దేందుకు ఆ పార్టీ ప్రయత్నించింది. ఇరువురు సభాపతులు తటస్థ పరిశీలకుల మాదిరిగా కాకుండా బిజెపి ప్రతినిధులుగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వంపై విమర్శలు చేసే ప్రతిపక్ష నేతల మైక్రోఫోన్లను కట్ చేస్తున్నారు. గత దశాబ్ద కాలంగా సభా కార్యకలాపాలు ఏకపక్షంగానే సాగుతున్నాయి. ప్రతిపక్ష ఎంపీలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తుంటే వారిని సభ నుండి బహిష్కరిస్తున్న ఉదంతాలు ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. హిందూత్వ ప్రచార చిత్రం 'ది సబర్మతి రిపోర్ట్'ను వీక్షించేందుకు మోడీ, ఆయన క్యాబినెట్ సహచరులు ఇటీవల పార్లమెంట్ గ్రంథాలయాన్ని వేదికగా మార్చేశారు. గడచిన రెండు ప్రభుత్వాల పాలనలోనూ ప్రధాని మోడీ పార్లమెంటుకు వచ్చిన సందర్భాలు చాలా అరుదు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు

తెలిపే తీర్మానంపై సభలో జరిగిన చర్చకు ఇచ్చిన సమాధానాన్ని కూడా ఆయన ఎన్నికల ప్రచారంగా మార్చేశారు. పార్లమెంటులో ప్రతిపక్షం లేవనెత్తిన ప్రశ్నలపై ప్రభుత్వ వైఖరిని ఆయన స్పష్టం చేయలేదు. ఒకవేళ ప్రభుత్వం వైపు నుండి సమాధానాలు వచ్చినా అవి సాదాసీదాగా, దాటవేసే రీతిలో ఉంటున్నాయి. సభలో చర్చ జరపకుండానే అనేక బిల్లులను ప్రభుత్వం ఆమోదింపజేసుకుంది. బిల్లుల ప్రతులు తమకు అందలేదని, ముసాయిదాల అధ్యయనానికి తమకు తగిన సమయం ఇవ్వలేదని ప్రతిపక్షం తరచూ ఫిర్యాదు చేసింది. ప్రతిపక్ష ఎంపీలను ప్రజలు తిరస్కరించారంటూ మోడీ చేసిన ప్రకటన వారి పాత్రను తక్కువ చేసి చూపడమే అవుతుంది. వాస్తవానికి ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించింది ప్రతిపక్షాలను కాదు? బిజెపినే. భారత ప్రజాస్వామ్యంపై వ్యక్తమవుతున్న ఆందోళనకు పార్లమెంట్ 'హైజాకింగే' నిజమైన కారణమైతే అందుకు ఎవరిని నిందించాలో అందరికీ తెలిసిందే.

## సంక్రాంతికి సన్నబియ్యం ఇచ్చేనా?

తెలంగాణలో సన్నబియ్య ఆశలు సన్నగిల్లినట్టేనా? సంక్రాంతి నుంచి రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తామంటూ సీఎం రేవంత్‌రెడ్డితో పాటు పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పలు సందర్భాల్లో ప్రకటించారు. కానీ ప్రకటనలకు అనుగుణంగా పని మాత్రం కావడం లేదని సమాచారం. సన్నబియ్యం పంపిణీకి పౌరసరఫరాలశాఖ కనీస చర్యలు కూడా ప్రారంభించలేదని తెలుస్తున్నది. మంత్రులు ఇచ్చిన హామీ ప్రకారం సన్న బియ్యం పంపిణీకి మరో నెల రోజుల సమయం మాత్రమే మిగిలి ఉంది. కానీ ఇప్పటివరకు సన్న బియ్యం అస్సలే సేకరించలేదు. మరో ఆరు నెలలకు అవసరమైన దొడ్డు బియ్యం సేకరణ కోసం అధికారులు మిల్లర్లకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఇప్పట్లో సన్న బియ్యం పంపిణీ లేనట్లేనా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.



న్న బియ్యం పంపిణీపై ప్రభుత్వ పెద్దల ఆలోచన బెడిసికొట్టిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతు న్నాయి. సన్న ధాన్యానికి బోన స్ ఇస్తున్నందున అధిక విస్తీర్ణంలో సన్నాలు సాగవుతాయని, వాటి ద్వారా సన్న బియ్యం ఇవ్వొచ్చని ఆలోచించినట్టు తెలుస్తున్నది. ఇందుకు విరుద్ధంగా పౌరసరఫరాల సంస్థకు సన్నాలు రాకపోవడంపై అధికారుల్లో అంతర్మథనం మొదలైంది. వాస్తవానికి సన్న బి య్యం పంపిణీకి ఏటా 24లక్షల టన్నుల బి య్యం, 36లక్షల టన్నుల ధాన్యం అవసరం. కానీ ఇప్పటివరకు సివిల్ సైప్లై సంస్థ 10 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేసింది. ఇంకో 5లక్షల టన్నులు రావొచ్చని అంచనా వేస్తున్నారు. ఈ లెక్కన మరో 20 లక్షల టన్నుల ధాన్యం తక్కువ పడుతున్నది. ఇంత భారీస్థాయిలో సన్న బియ్యాన్ని బయట కొనుగోలు చేసి పంపిణీ చేస్తే సివిల్ సైప్లైపై భారీ ఆర్థిక భారం పడుతుంది. ఈ నేపథ్యంలో రేషన్‌లో సన్న బియ్యం పంపిణీ వాయిదా వేసినట్టు తెలుస్తోంది.

# జనసేనలో బియ్యం చిచ్చు!

ప్రస్తుతం ఏపీ రాజకీయాలు కాకినాడ పోర్టు కేంద్రంగా సాగుతున్న రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారం చుట్టే సాగుతున్నాయి. అంతేకాదు ఈ వ్యవహారం జనసేనలో చిచ్చు పెట్టినట్టు కనిపిస్తోంది. ఇద్దరు ముఖ్య నేతల మధ్య కోల్డ్‌వార్ నడుస్తున్నట్లు సమాచారం. ఈ పరిస్థితిని టిడిపి నేతలు తమకనుకూలంగా మార్చుకుంటున్నట్లు ఇరుపార్టీల్లో జోరుగా చర్చ సాగుతోంది. కాగా కూటమిలోని రెండు పార్టీల మధ్య నెలకొన్న విభేదాలను కొన్నేళ్లుగా కాకినాడ పోర్టును తన స్వంత అడ్డాగా మార్చుకొని లక్షల టన్నుల ప్రజా పంపిణీ వ్యవస్థ -పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా విదేశాలకు రవాణా చేసిన వైసిపి నేత తాను కేసుల నుంచి బయట పడేందుకు చక్రం తిప్పుతు న్నట్లు సమాచారం. ఆ మూడు పార్టీలకు చెందిన కొందరి స్వార్ధ, రాజకీయ ప్రయోజనాల మూలంగానే బియ్యం అక్రమ రవాణాపై సమగ్ర దర్యాప్తు, బియ్యం పట్టుబడిన స్టెల్లా నౌక సీజ్, కేసుల నమోదు, బాధ్యులపై చర్యలు చేపట్టట్లేదని ఆరోపణలొస్తున్నాయి. బియ్యం అక్రమ రవాణాను రాజకీయ విమర్శలకు ఉపయోగించడానికి, వీలైన మేరకు కేసులను తాత్సారం చేయడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జూన్‌లో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ పోర్టు ద్వారా రేషన్ బియ్యం అక్రమ రవాణా అవుతోందంటూ సమీక్ష చేసి, కొద్ది మొత్తంలో బియ్యాన్ని పట్టుకొని, ఈ వ్యవహారంలో ఆలిండియా సర్వీస్ అధికారుల పాత్ర ఉందని ప్రకటిం చారు. అనంతరం కొన్ని మాసాల వరకు ఎలాంటి దర్యాప్తు లేదు. ఇటీవల నెల్లూరు పర్యటనలో ఉన్న డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్‌కు జనసేన పార్టీకి చెందిన కొందరు నాయకులు స్టెల్లా నౌక గురించి ఉప్పందించారు. ఆ నౌకను దాటించేస్తారన్న ఆలోచనతో హుటాహుటిన పవన్ కళ్యాణ్ కాకినాడ పోర్టుకు చేరుకొని నౌకలో అక్రమంగా తరలుతున్న బియ్యాన్ని సీజ్ చేయించేందుకు ప్రయత్నించారు. మామూలుగా అయితే తమ పార్టీకి చెందిన నాదెండ్ల మనోహర్ సివిల్ సప్లయిస్

శాఖ మంత్రిగా ఉన్నారు. ఆయన్ని అప్రమత్తం చేయకుండా పవన్ కళ్యాణెళి నేరుగా కాకినాడకు వెళ్లడంతో చర్చ మొదలైంది. నాదెండ్లపైనా, సివిల్ సప్లయిస్ అధికారులపై నమ్మకం లేకనే పవన్ నేరుగా రంగంలోకి దిగారనీ చెబుతున్నారు. నాదెండ్ల కావాలనే బియ్యం అక్రమ రవాణాపై సాచివేతగా ఉన్నారని అనుమానించడం వల్లనే పవన్ నేరుగా కార్యరంగంలోకి దిగారని సమాచారం. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాలో కొందరు టిడిపి నేతల ప్రమేయం కూడా ఉందని, వారికి నాదెండ్ల పరోక్షంగా సహకరిస్తున్నారన్న అనుమానం పవన్‌లో ఉందని జనసేన పార్టీలో చర్చ సాగుతోంది. ఇదిలా ఉండగా, విభేదాలను వ్యూహాత్మకంగా ఉపయోగ పెట్టుకుంటున్నట్లు టిడిపి, జనసేన పార్టీల్లో చర్చించుకుంటున్నారు. అందుకే కేబినెట్ సబ్ కమిటీ సమీక్షలకే పరిమితమవుతోందని, ఇప్పటి వరకు ఎలాంటి నిర్దిష్ట చర్యలకు, దర్యాప్తునకు నిర్ణయాలు జరగలేదని చెబుతున్నారు. ఇదిలా ఉండగా, కొన్నేళ్లుగా కాకినాడ పోర్టును నడిపిస్తున్న ఓ వైసిపి కీలక నేత, ఆయన కుటుంబం జనసేన, టిడిపి ఎత్తులను తమకనుకూలంగా మార్చుకుంటు




వాటాలు కుదరకనే పవన్ కాకినాడకు వెళ్లారన్న ఆరోపణలు ఇటు జనసేనలో ఒక గ్రూపు నుంచి అటు టిడిపి నుంచి వస్తున్నాయి. మొత్తానికి బియ్యం అక్రమ రవాణా జనసేన ముఖ్య నేతల్లో తీవ్ర విభేదాలకు కారణమైందన్న వాదనలు బయలుదేరాయి. డిఎస్ బియ్యం అక్రమ రవాణాకు కొందరు టిడిపి మంత్రుల అండదండలున్నాయని సమాచారం. తమ వారిని రక్షించుకునేందుకు జనసేన మంత్రుల మధ్య నెలకొన్న న్నారని సమాచారం.

రేషన్ బియ్యం అక్రమ రవాణా చేసే రైస్ మిల్లర్ల, మాఫియా నెట్ వర్క్ చాలా మట్టుకు కూటమి కనుసన్నల్లోనే ఉందని, వాళ్లని వాళ్లు రక్షించుకునేందుకు ప్రయత్నిస్తారు కాబట్టి మధ్యలో తనకేం కాదని, తాను సులభంగా కేసుల నుంచి బయట పడవచ్చన్న ఆలోచనతో అందుకనుగుణంగా చక్రం తిప్పుతున్నట్లు తెలుస్తోంది.

# దడపుట్టిస్తున్న బ్లీడింగ్ ఐ వైరస్..

ప్రపంచ దేశాలు 'బ్లీడింగ్ ఐ వైరస్' మహమ్మారికి గజగజ వణకుతున్నాయి. ప్రస్తుతం ఆఫ్రికాను వేధిస్తున్న ఈ వైరస్ అక్కడి నైరుతి కాంగోలో తొలిసారి బయటపడింది. ఈ అంతుచిక్కని వ్యాధి కాంగోలోని క్వాంగో ప్రావిన్సులో మారణహోమాన్ని సృష్టిస్తుంది. కేవలం 15 రోజుల్లో దాదాపు 150 మందిని పొట్టనబెట్టుకుంది. దీంతో ఆ దేశ ఆరోగ్య అధికారులు హెల్త్ ఎమర్జెన్సీ జారీ చేశారు. నవంబర్ 10 నుంచి నవంబర్ 25 మధ్య కాంగో ప్రావిన్స్‌లోని పాంజీ హెల్త్ జోన్‌లో ఈ మరణాలు సంభవించాయి. అంతుచిక్కని మరణాలను గల కారణాలను అన్వేషించడానికి రోగుల నుంచి నమూనాలు సేకరించేందుకు ఒక వైద్య బృందం పాంజీ హెల్త్ జోన్ చేరుకుంది. అక్కడి ప్రాంతీయ ఆరోగ్య మంత్రి అపోలినైర్ యుంబా ప్రకారం. దీని అనారోగ్య లక్షణాలు ఫ్లూని పోలి ఉన్నట్లు తెలిపారు. రోగుల్లో అధిక జ్వరం, తీవ్రమైన తలనొప్పి, దగ్గు, రక్తహీనత వంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. దీనికి చికిత్స అందుబాటులో లేకపోవడంతో అనేక మంది రోగులు తమ ఇళ్లలోనే మృత్యువాత పడుతున్నారు. డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలోని ఆరోగ్య అధికారులు సమస్యాత్మక ప్రదేశాల్లో జనాల అనారోగ్యంపై నిఘా ఉంచారు. ఇది అంటువ్యాధని, మృతదేహాల దరిదాపుల్లోకి కూడా ఎవ్వరూ రావొద్దంటూ అక్కడి ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ఇక్కడి ఆరోగ్య సమస్యను పరిష్కరించడానికి, వైద్య సామాగ్రిని సరఫరా చేయాలని ఆరోగ్య మంత్రి అపోలినైర్ యుంబా దేశీయ, విదేశీ భాగస్వాముల సహాయం కోరారు. రోగుల సంఖ్య పెరుగుతూనే ఉంది. పరిస్థితి చాలా ఆందోళనకరంగా ఉంది. స్థానిక ఎపిడెమియాలజీ ప్రకారం, ఈ వ్యాధి మహిళలు, పిల్లలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నట్లు పేర్కొంది. మరణాల సంఖ్య వేగంగా





పెరుగుతోందని, ఒక్క నవంబర్ 25వ తేదీన దాదాపు 67 మరణాలు నమోదైనట్లు అక్కడి ఆరోగ్య అధికారులు వెల్లడించారు.

చైనా నుంచి శరవేగంగా ప్రపంచ దేశాలకు ప్రయాణించిన కోవిడ్ -19 వ్యాప్తితో కోట్లాది మంది ప్రాణాలు వదిలారు. కాంగోలో విజృంభిస్తున్న ఈ కొత్త వైరస్‌ను కట్టడి చేయకుంటే మరోమారు ప్రమదం ముంచుకొచ్చే అవకాశం ఉందని ప్రపంచదేశాలు ఆందోళన చెందుతున్నాయి.

## చెత్తపై సమస్య పరిష్కారానికి

# జీహెచ్‌ఎంసీ చర్యలు

హైదరాబాద్ జీహెచ్ఎంసీ పరిధిలో చెత్త పెద్ద సమస్యే. చెత్తను ఎక్కడపడితే అక్కడే వేస్తున్నారు. సమస్య పరిష్కారానికి జీహెచ్ఎంసీ అనేక చర్యలు చేపట్టినప్పటికీ ఫలితం లేదు. దీంతో దుర్వాసన, దోమలతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈ పరిస్థితుల్లో జీహెచ్ఎంసీ కొత్త ప్రణాళికను రూపొందించేందుకు సన్నద్ధమవుతోంది. ఐతే.. ఇందులో ఒక షాక్ కూడా ఉంది. ఈ చెత్తను సేకరించడానికి ప్రభుత్వం సిటీలో అక్కడక్కడా గార్బేజ్ వర్నరబుల్ పాయింట్ లను గుర్తించింది. ఇవన్నీ తీవ్రమైన చెత్తను పారపోస్తున్న ప్రాంతాలుగా అధికారులు గుర్తించారు. ఇక్కడ ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా ముగ్గులు వేయడం, ప్రత్యేకంగా ఓ వ్యక్తిని కాపాలాగా పెట్టడం వంటి కొన్ని చర్యలను చేపట్టింది. అయినా ప్రజలు తీరు మార్చుకోవట్లేదనీ, ఏదో ఒక రకంగా చెత్త వేస్తూనే ఉన్నారని అధికారులు అంటున్నారు. గ్రేటర్‌లో చెత్త సమస్యను పరిష్కరించడానికి జీహెచ్ఎంసీ కొత్త ప్లాన్ రూపొందించింది. చెత్త పేరుకుపోకుండా, చెత్త కనిపించకుండా ఉండడానికి ప్రత్యేక క్యాబిన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. జీహెచ్ఎంసీ పరిధిలోని చాలా ప్రాంతాల్లో గార్బేజ్ కలెక్షన్ సెంటర్ పేరుతో ఆల్రెడీ ఏర్పాటు చేశారు. చెత్త వేసినప్పుడు ఆ చెత్త.. డస్ట్ బిన్‌లో పడకుండా.. కింద పడితే.. అది ప్రజలకు కనిపించకుండా ఉండేలా ఈ క్యాబిన్‌లను రూపొందించారు. తద్వారా ఆ చెత్త ఉన్న ప్రదేశం చూడటానికి అందంగానే కనిపిస్తుంది. ప్రధానంగా మురికివాడల్లో ఈ క్యాబిన్ లను మరింతగా ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. చెత్త ఎక్కువగా పేరుకుపోతున్న ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాల్లో గార్బేజ్ కలెక్షన్ సెంటర్లను ఏర్పాటు చేయాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది. మొదటి దశలో తీవ్రమైన చెత్త ఉత్పత్తి ప్రాంతాల్లో చెత్త సేకరణ కోసం ప్రత్యేక క్యాబిన్‌లో రెండు డస్ట్ బిన్‌లు ఉంటాయి. చెత్త కనిపించకుండా ఉండేలా క్యాబిన్‌ను



రూపొందించారు. ప్రధానంగా చెత్త ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. మురికివాడల్లో గార్బేజ్ కలెక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది. చాలా ప్రాంతాల్లో చెత్తను ఎక్కడిపడితే అక్కడ వేస్తున్నట్లు గుర్తించారు. దీనిని అరికట్టడానికి భారీగా పెనాల్టీ వేయాలని నిర్ణయించారు. దీనికోసం ప్రత్యేకంగా మొబైల్ యాప్ తయారు చేస్తున్నామనీ, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేస్తే కఠిన చర్యలు ఉంటాయని అధికారులు హెచ్చరిస్తున్నారు. తద్వారా త్వరలో భారీ ఫైన్లు వేసేందుకు అధికారులు ప్లాన్ రెడీ చేస్తున్నట్లు తెలిసింది. అందువల్ల ప్రజలు అప్రమత్తమై.. చెత్తను ఎక్కడ వెయ్యాలో అక్కడే వెయ్యడం ద్వారా ఎలాంటి సమస్యా ఉండదు.



## రావి నారాయణరెడ్డి కాలనీలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

**వెలుతురు, హయత్ నగర్, డిసెంబర్ 6:**
సిపిఐ పార్టీ అబ్దుల్లాపూర్ మెట్ మండలం, రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్-3 భూ పోరాట కేంద్రంలో భారత స్వాతంత్ర్యసమరయోధుడు, రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికిపూలమాలవేసి ఘన నివాళు అర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి,రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి ,జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి, సిపిఐ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ అజ్మీర హరిసింగ్ నాయక్ ,భూ పోరాట కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యలత బిడిఎల్ కాలనీ పార్క్‌ను సందర్శించిన కార్పొరేటర్ కళ్లెం

**వెలుతురు, హయత్ నగర్, డిసెంబర్ 6:**
అధికారులతో కలిసి భాగ్యలత బిడిఎల్ కాలనీ పార్క్ ను శుక్ర వారం నాడు హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సందర్శించారు. హయత్ నగర్ డివిజన్ పరిధిలోని భాగ్యలత బిడిఎల్ కాలనీ వాసులు వినతి మేరకు కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అధికారులతో కలసి డివిజన్ లోని బిడిఎల్ కాలనీలో ఉన్న పార్క్ సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పార్క్ లో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు కృషి చేసిన కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలిపారు , అలాగే పార్క్ లో చెట్లు పెరిగి అపరిశు



భ్రంగా ఉండడంతో కాలనీవాసులకి పార్క్ లోనికి రావడానికి ఇబ్బందిగా మారిందని అదేవిధంగా పార్క్ చుట్టు ఉంటువంటి కాంపౌండ్ వాల్ నిర్మించి చాలా కాలం గడుస్తున్నా నందున నూతనంగా కాంపౌండ్ వాల్ మరమ్మతులు జర్పించాలని కాలనీ వాసుల డిమాండ్ తో కార్పొరేటర్ స్పందించి వెంటనే పార్క్ అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు,ఈ సందర్భనలో ఏఈ హేము నాయక్ ,వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్ ,కాలనీ అధ్యక్షులు మాధవ రెడ్డి,కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు శంకర్ రెడ్డి, బాబు ,బీజేపీ డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప ,ప్రధాన కార్యదర్శి గోవింద చారి, నాయకులు గంగాని శ్రీను ,కాలనీవాసులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి అంబేద్కర్

### తుర్కయంజాల్ బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ

**తుర్కయంజాల్,వెలుతురు: డిసెంబర్ 06:**
బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ అధ్యక్షతన భారత రత్న ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్బంగా వారు ఘన నివాళులు



అర్పించి అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా భారత దేశ ఔనాత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తి శిఖరం, సమస్త ప్రాణులకు జీవించే హక్కుని కల్పించి సర్వమానవ సమానత్వాన్ని భోదించిన అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం అని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లపంగి రాజు సీనియర్ నాయకులు మేతరి కుమార్,యడవల్లి శ్యామ్, భూతం రమణ, మల్లెల రఘు, చెక్క రంజిత్ కుమార్, ప్రసాద్, సుగురి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్‌లో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన రాచకొండ పోలీసులు

**వెలుతురు, హయత్ నగర్, డిసెంబర్ 6:**
హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని , విద్యార్థలకు రాచకొండ షీ టీమ్స్ బృదం ఆదర్యంలో అవగాహన కార్య క్రమంనూ నిర్వహించారు, ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థులకు సంబంధించిన బాడ్ టచ్, గుడ్ టచ్, ఆశీల చిత్రాలు, సైబర్ నేరాలకు సంబంధించి విద్యార్థులకు మొబైల్ ఫోన్లుకు ఎలాంటి ఓటీపీ వచ్చిన వెంటనే వాటిని చెక్ చేసుకోవాలని ఓటీపీ



లను ఇతరులకు ఇవ్వరాదని, మొబైల్ ఫోన్‌లో వచ్చే లింక్లను ఉపయోగించవద్దని పోలీసులు సూచించారు. అలాగే తల్లి తండ్రులకు తెలియకుండా మొబైల్ ఫోన్ లో ఉన్న సమాచారాన్ని ఇతరులకు పంపవద్దని సూచించారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య

**శంకర్‌పల్లి వెలుతురు డిసెంబర్ 6:**
శంకర్‌పల్లి పట్టణ మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ నుండి మంజూరైన సిసి రోడ్లు, డ్రైనేజీ ప్రారంభోత్సవాలు మరియు శంకుస్థాపన కార్యక్రమం పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య.

ఈ సందర్భంగా శాసనసభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ 21 కోట్ల 41 లక్షల నిధులతో సిసి రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణాలు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో పనులు చేయడం జరిగింది.

అంతేకాక కొన్ని పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది అని అన్నారు. రాష్ట్రంలోనే శంకర్‌పల్లి పట్టణం అగ్రగామిగా నిలుపుతానని తెలియజేశారు.

ఇట్టి కార్యక్రమములో గౌరవ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి,



మునిసిపల్ కమీషనర్ జి.శ్రీనివాస్ డిప్యూటీ ఎక్సిక్యూటివ్ ఇంజనీర్ ఎ.యాదయ్య, మునిసిపల్ ఇంజనీర్ సాయి కిరణ్, గౌరవ వైస్ చైర్ పర్సన్ బి.వెంకట్ రామ్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### "ఒక దేశం ఒక ఎన్నిక" అంశంపై ఆర్గ్యుమెంటేటివ్ జాతీయ స్థాయి రచన పోటీలో

## రెండవ బహుమతి సాధించిన ఓయూ లా కళాశాల విద్యార్థిని లుక్కా హిమజ

**వెలుతురు హైదరాబాదు/న్యూఢిల్లీ డిసెంబర్ 06:**
ఉస్మానియా విశ్వవిద్యాలయం కాంపస్ లోని లా కళాశాల విద్యార్థిని లుక్కా హిమజ, "భారతదేశంలో సమకాలిక ఎన్నికలు: ఒక దేశం, ఒక ఎన్నిక" అనే అంశంపై జాతీయ స్థాయిలో నిర్వహించిన ప్రతిష్టాత్మక ఆర్గ్యుమెంటేటివ్ రచన పోటీలో అండర్ గ్రాడ్యుయేట్ విభాగంలో రెండవ బహుమతిని గెలుచుకుంది. ఈ పోటీని భారత సామాజిక శాస్త్ర పరిశోధన మండలి (ICSSR), న్యూఢిల్లీ నిర్వహించింది.

ఈ బహుమతిని న్యూఢిల్లీ లోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్‌లో బుధవారం 05.12.2024న జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ప్రముఖ అధ్యాపకులు మరియు నిపుణులు పాల్గొని యువ పతాకరత్నాలను ప్రోత్సహించారు.

"ఒక దేశం, ఒక ఎన్నిక" పై లుక్కా హిమజ వెలువరించిన




అభిప్రాయంస్పష్టముగాను, సమగ్రముగాను ఉండటంతో ఆమెను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ వ్యాసంలో సమకాలిక ఎన్నికలపై ఉన్న అనుకూలత మరియు వ్యతిరేకతలను సమన్వయంగా చర్చించి, భారతదేశంలోని రాజకీయ వ్యవస్థపై దీని ప్రభావం ఎలా ఉండబోతుందో చేశారు.

ఈ సందర్భంగా లుక్కా హిమజ మాట్లాడుతూ, "ఉస్మానియా విశ్వవిద్యాలయం లోని అధ్యాపక బృందానికి నేను కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఈ గుర్తింపు నాకు మరింత ప్రేరణనిస్తుంది. రాబోయే కాలంలో భారతదేశం యొక్క రాజకీయ, సామాజిక అంశాలపై నా పరిశోధన కొనసాగించాలని అనుకొంటున్నాను" అని పేర్కొన్నారు.

ఈ రచన పోటీ ద్వారా, యువతలకు సమకాలిక భారత రాజకీయ సమస్యలపై చర్చించే అవకాశం అందించడమే కాకుండా, "ఒక దేశం ఒక ఎన్నిక" అంశంపై విస్తృతమైన చర్చకు కూడా భారత సామాజిక శాస్త్ర పరిశోధన మండలి తెర తీసింది.

కార్యక్రమం ముగింపులో, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, భారత ప్రభుత్వ విధానాల రూపకల్పనలో ఈ విజేతలు పాలుపంచుకోవాలని కోరారు.హిమజ సాధించిన ఈ విజయం ఉస్మానియా విశ్వవిద్యాలయ సిగలో మరొక కలికి తురాయిని చేర్చింది.

## అంబేద్కర్ వ్యక్తి కాదు శక్తి ఆ శక్తి మళ్ళి పుట్టాలి

### నాని భానుప్రసాద్ ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు

**శంకర్‌పల్లి, వెలుతురు డిసెంబర్ 6:**
శంకర్‌పల్లి మండలం ప్రొద్దటూరు గ్రామంలో అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ మహేందర్ ఆధ్వర్యంలో డా. బిఆర్ అంబేద్కర్ గారి 68వ వర్ధంతి సందర్భంగా యూత్ సభ్యులు, గ్రామ మాజీ సర్పంచ్ ఏనుగు నర్సింహా రెడ్డి, మాజీ ఎంపీటీసీ బొల్లారం వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ బండ నర్సింహా, ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భానుప్రసాద్, గ్రామ పెద్దలు పట్నం మోహనరెడ్డి, కవేలి జంగారెడ్డి, రాంరెడ్డి, మల్లేష్, నాని మహేష్, శ్రీనివాస్, బిక్షపతి, శ్రీనివాస్, తదితరులు పాల్గొని ఘన నివాళులు అర్పించి, ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భానుప్రసాద్ మాట్లాడుతూ మనువాదపు సంస్కృతిని మంటల్లో కాల్చి, కులరక్కసి మూలాలను నిలువున చీల్చి , సమానత్వ సాధనకు మీ స్వేదం చిందించి, మానవత్వ విలువలను మాకందించిన అంబేద్కరుడా ఇదే మీకు వందనం. మరణం అంటే భౌతికంగా
అదృశ్యం అవడమే అయితే బాబాసాహెబ్ 1956 డిశంబర్ 6 నుండి మన మధ్య లేనట్లే కానీ, ఆయన గురించి మాట్లాడకుండా





ఎవరైనా మన దేశం గురించి చర్చించగలరా? ఆయన్ని స్మరించకుండా ఎవరైనా తీర్పులు చెప్పగలరా? ఆయన విగ్రహానికి దండం పెట్టకుండా ఎవరైనా ఎన్నికల్లో గెలిచారా? అస్సలు సాధ్యం కాదు. ఇప్పుడే కాదు. ఇకముందు కూడా సాధ్యం కాదు భారతదేశం ఉన్నంతకాలం అంబేద్కర్ అనే పదం అంతర్లీనంగా ధ్వనిస్తూనే ఉంటుంది. ఆయన వ్రాసిన రాజ్యాంగ రూపంలో అంతర్వాహినిలా ప్రవహిస్తూనే ఉంటుంది అందుకే అంబేద్కరునికి వర్ధంతి ఉంటుందేమో కానీ మరణం ఉండదు, డా//బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా మహనీయునికి ఘన నివాళి అర్పించారు.

## అంటరానితనంపై అలుపెరుగని సమరం అంబేద్కర్

### - కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు

**కూకట్‌పల్లి, డిసెంబర్ 6 వెలుతురు:**
దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన జీవిత కాలం చేసిన పోరాటం మరువలేనిదని అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చిరస్థాయిగా నిలిచిపోయిందని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రిక్షా పుల్లర్స్ కాలనీలో స్థానిక నాయకులతో కలిసి ఆమె అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సమసమాజ స్వాప్నికుడు, దళితులు మహిళలు కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అన్నారు. అంతకంటే మిన్నగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం పదిలంగా ఉంటుం దన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రపంచంలో ఎత్తయిన 125 అడుగుల విగ్రహాన్ని ప్రతిష్టించి సచివాలయానికి సైతం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టారని గుర్తు చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కెసిఆర్ అంబేద్కర్



విగ్రహాన్ని ప్రతిష్టించిన ఉద్దేశంతో అంబేద్కర్ విగ్రహానికి నివాళు లు అర్పించకుండా బిఆర్ఎస్ నాయకులను నివాళులు అర్పించడానికి వెళ్ళనివ్వకుండా హౌస్ అరెస్టులు చేయడం రేవంత్ రెడ్డికి అంబేద్కర్ మీద ఎంత గౌరవం ఉందో తెలుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర రావు, ఉద్యమకారులు మాచర్ల భద్రయ్య, సీనియర్ నాయకులు ఆంజనేయులు, కొండలరావు, బాబు, రమేష్, విద్యాసాగర్, జగన్, ప్రవీణ్, వెంకటేశ్వరరావు, కర్ణాకర్, వెంకన్న, రవీందర్, కె.వి రావు, కిరణ్, కృష్ణ, బాబు, రాములు, మధు, రవి, జై తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ శిల్పి అంబేద్కర్ బాబాసాహెబ్ అంబేద్కర్

**ఉప్పల్, వెలుతురు:**
భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి మన దేశానికి అనువైన రాజ్యాంగాన్ని రచించారని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎల్.బి.నగర్ విభాగ్ ఉప్పల్ జిల్లా శాఖ కన్వీనర్ బుర్ర అఖిల్ తెలిపారు.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఎల్.బి.నగర్ విభాగ్ ఉప్పల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగ నిర్వహించారు. ఈ మేరకు ఉప్పల్ క్రాస్ రోడ్ గల అంబేద్కర్ విగ్రహానికి ఉప్పల్ జిల్లా కన్వీనర్ బుర్ర అఖిల్ పుల మాలలేసి వివాళు లర్పించారు..

అనంతరం ఆయన మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని



ఆయన కొనియాడారు. రాజ్యాంగ శిల్పి అంబేద్కర్ అని అన్నారు.. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందరి వాడిని ఆయన స్ఫూర్తితో రాష్ట్రంలో దళితుల సంపూర్ణ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం అందరికీ ఆదర్శనీయమన్నారు. సమాజంలో అణగారిన పేద బడుగు బలహీన వర్గాలు, వెనుకబడిన వర్గాలకు సామూహిక రక్షణ కల్పించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్తీక్, లోకేష్, ఉప్పల్ నగర కార్యదర్శి సంతోష్, రామంతాపూర్ నగర కార్యదర్శి వరుణ్ మహేంద్ర, ఆదిత్య, అరవింద్, సాగర్, శివ, శశి, నంద తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తా..

## - పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ

**కూకట్‌పల్లి, డిసెంబర్ 6 వెలుతురు:** శేర్లింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని శేర్లింగంపల్లి ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉష ముళ్ళపూడి రోడ్డులోని ఇండియన్ బ్యాంక్ నుండి ఎల్లమ్మ చెరువు అలుగు వరకు రూ.2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపడుతున్న వరద నీటి కాల్వ నిర్మాణం పనులను, సీసీ రోడ్డు నిర్మాణం పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్వరితగతిన వరద నీటి కాల్వ నిర్మాణం పనులు పూర్తి చేశామని, వరద నీటి కాల్వ నిర్మాణం పనులు పూర్తి అయిన సందర్భంగా సీసీ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందన్నారు. సీసీ రోడ్డు నిర్మాణం పనులు నాణ్యత



ప్రమాణాలతో చేపట్టాలని నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని అవసరమైన చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని, పనులలో జాప్యం లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.

ఆల్విన్ కాలనీ డివిజన్, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి అన్ని రంగాల్లో శాయశక్తుల కృషి చేసి ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏ. ఈ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, పాండు గౌడ్, జిల్లా గణేష్, శివరాజ్ గౌడ్, జి.రవి, మరేళ్ల శ్రీనివాస్, అష్రఫ్ , భాస్కర్, గుడ్ల శ్రీనివాస్, యాదగిరి, అగ్రవాసు, బాలస్వామి, మల్లేష్, మోజెస్, ముజీబ్, మహేష్, నరసింహులు, రవీందర్, మజర్, బషీర్, ఖలీమ్, ఇంతియాజ్, సాయి, దనుంజయ్, ప్రసాద్, నరసింహులు, రాజు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకం : పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ

**కూకట్‌పల్లి, డిసెంబర్ 6 వెలుతురు:** సమ సమాజ స్థాపన కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, అతని స్ఫూర్తిని నేటితరం కొనసాగించాలని పీఏసీ చైర్మన్, శేర్లింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. శుక్రవారం భారత రాజ్యాంగ రూపశిల్పి "డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ " 68 వ వర్థంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్‌లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌తో కలిసి ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా అరెకపూడి గాంధీ మాట్లడుతూ రాజ్యాంగ సృష్టి కర్త, మేధావి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యంగ నిర్మాత, ఆర్థిక వేత్త , న్యాయ కోవిందుడు, రాజనీతిజ్ఞుడు, ప్రపంచ మేధావి ,దేశానికి దశ ,దిశ చూపిన మహానుభావుడు, ప్రపంచానికి మన రాజ్యాంగం ఒక రోల్ మోడల్ అని,సమానత్వం కోరకు, అందరికి సమానత్వం ఉండాలని, అంటరానితనం, అసమానతలు, వివక్షాలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు, అని అన్నారు. కోట్ల మంది జీవితాల్లో వెలుగు నింపి అక్షరాన్ని ఆయుధంగా మలిచి జ్ఞానాన్ని ప్రపంచ ఎల్లలు దాటించిన మహోన్నత మూర్తి, నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ అని,డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ రాసిన పటిష్ట రాజ్యాగం వల్లే దేశం సుస్థిరంగా ఉంది అని సమ సమాజ స్థాపన కోసం, సమానత్వం కోసం ఆయన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు.

చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి సాధ్యం అని చెప్పింది డాక్టర్ బీ.ఆర్ అంబేద్కరే అన్నారు.

ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్,



సమ్మారెడ్డి, పాండు గౌడ్, జిల్లా గణేష్, శివరాజ్ గౌడ్, జి.రవి, మరేళ్ల శ్రీనివాస్, అష్రఫ్ , భాస్కర్, గుడ్ల శ్రీనివాస్, యాదగిరి, అగ్రవాసు, బాలస్వామి, మల్లేష్, మోజెస్, ముజీబ్, మహేష్, నరసింహులు, రవీందర్, మజర్, బషీర్, ఖలీమ్, ఇంతియాజ్, సాయి, దనుంజయ్, ప్రసాద్, నరసింహులు, రాజు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఉపయోగకరంగా మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం..

## - పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ..

**కూకట్‌పల్లి,డిసెంబర్ 6 వెలుతురు:** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీ లో రూ. 3 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్, చిల్డ్రన్ పార్క్ నిర్మాణం పనులను స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పిఎసి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరుతుంది అని, అందరికి ఆమోదయోగ్యమైన ఫంక్షన్ హాల్‌ను అన్ని హంగులతో సకల సౌకర్యాలతో నిర్మిస్తామని తెలిపారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ,ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఫంక్షన్ హాల్ లో వివాహాది శుభకార్యాలు, సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్‌లు, జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా ఫంక్షన్ హాల్ ఉపయోగపడుతుందని అన్నారు. ఫంక్షన్ హాల్,




చిల్డ్రన్ పార్క్ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ,నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, ప్రజలకు త్వరలోనే అందుబాటులో కి తీసుకువస్తామని , చిల్డ్రన్ ప్లే ఐటమ్స్ ఏర్పాటు చేసి, పార్క్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మిస్తామని, పార్క్‌లో ఉదయం ,సాయంత్రం వాకింగ్‌కు వచ్చే పిల్లలు ,పెద్దలు, వృద్ధులు సేద తిరడానికి ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. అందరూ విరివిగా మొక్కలు నాటి పార్కులను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ. ఈ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, పాండు గౌడ్, జిల్లా గణేష్, శివరాజ్ గౌడ్, జి.రవి, మరేళ్ల శ్రీనివాస్, అష్రఫ్ , భాస్కర్, గుడ్ల శ్రీనివాస్, యాదగిరి, అగ్రవాసు, బాలస్వామి, మల్లేష్, మోజెస్, ముజీబ్, మహేష్, నరసింహులు, రవీందర్, మజర్, బషీర్, ఖలీమ్, ఇంతియాజ్, సాయి, దనుంజయ్, ప్రసాద్, నరసింహులు, రాజు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు హౌస్ అరెస్టు...

**కూకట్‌పల్లి,డిసెంబర్ 6 వెలుతురు:** మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ను కూకట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కొత్తపల్లి ముత్తు హౌస్ అరెస్ట్ చేశారు. గురువారం బిఆర్ఎస్ నేతల అరెస్టులకు నిరసనగా శుక్రవారం ట్యాంక్ బండ్ మీద బిఆర్ఎస్ ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో శుక్రవారం రంగారావును ముందస్తుగా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.

ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ పోలీసులు తమ పనులకు ఆటంకం కలిగిస్తున్నారని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ట్యాంక్



బండ్ మీద ప్రపంచంలోనే అతిపెద్దదైన 125 అడుగుల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టిస్తే అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం నివాళులు అర్పించడానికి ఏర్పాట్లు చేయకపోగా తమను కూడా అక్కడికి వెళ్ళనివ్వకుండా హౌస్ అరెస్టు చేయడం దారుణం అన్నారు. గురువారం ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ లో ఉంచి మళ్ళీ శుక్రవారం ఉదయాన్నే హౌస్ అరెస్టు చేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీస్ వ్యవస్థని తన ఇష్టానుసారం వాడుకుంటున్నారని దుయ్యబట్టారు.

# నిమ్నజాతులకు రాజ్యాంగఫలాలు అందాలి

## తెలంగాణ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్

**హైదరాబాద్, వెలుతురు డిసెంబర్ 06:** రాజ్యాంగ ఫలాలు నిమ్నజాతులకు అందినప్పుడే బాబా సాహెబ్ అంబేద్కర్ కు నిజమైన నివాళి అని తెలంగాణ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె.దశరథ్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అంబర్ పేటలోని శ్రీరమణ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దశరథ్ ముఖ్య అతిథిగా హాజరై విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, మాట్లాడుతూ.. బాబా సాహెబ్ అంబేద్కర్ ఒక కులానికి చెందిన వారు కాదని అంబేద్కర్ అన్నికులాలకు ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. సామాజిక, ఆర్థిక సమానత్వం దిశగా అందరూ కృషి చేయాలని ఉద్బోధించారు.

బాబాసాహెబ్ ఆశయాలు నెరవేరేలా సమాజం మారాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. ఈకార్యక్రమంలో స్థానిక అంబర్ పేట షెడ్యూల్ కులాల పరిరక్షణ అధ్యక్షుడు దీపక్ కుమార్, తెలుగుదేశం పార్టీ నేతలు బాను ప్రకాష్, సత్యనారా



యణ. తెలుగు యువత రాష్ట్రం నాయకుడు కిరణ్ కుమార్, వెంకటేష్ చౌదరి, తెలుగుదేశం పార్టీ నగర లీగల్ సెల్ అధ్యక్షుడు కె.పరుశురాం, చారి, నరసింహ గౌడ్, షెడ్యూల్ కులాల పరిరక్షణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సమాజానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆదర్శ ప్రాయుడు : శేరీ సతీష్ రెడ్డి

**కూకట్ పల్లి డిసెంబర్ 6 వెలుతురు:** భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సమాజానికి ఆదర్శ ప్రాయుడని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా తన కార్యాలయంలో ఆయన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం రచించిన దేవుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంజీవరావు, మేకల మైకల్, రఘునందన్ బాబు, బాబురావు, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# సాయినగర్‌లో ఘనంగా 18వ మహా పడిపూజ

**మేడిపల్లి,వెలుతురు:**
పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని సాయినగర్ కాలనీలో 18వ మహ పడిపూజ యాస రవీందర్ రెడ్డి నిర్వహించగా బ్రహ్మ శ్రీ శ్రీ సత్యప్రియ గురు స్వామి ఆద్వర్యంలో పూజ





కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమం పీర్జాదిగూడ,బోడుప్పల్ కార్పొరేషన్లకు చెందిన స్వాములు అదిక సంఖ్యలో పాల్గొని గణపతి హొమం,అష్టకలషాభి శేఖాలు నిర్వహించి,అయ్యప్ప నామ స్వరణం చేస్తు కన్నుల పండువగా నిర్వహించారు.

# మహిళా అభ్యున్నతికి పాటు పడిన వ్యక్తి అంబేద్కర్ : అమర్ సింగ్

**మేడిపల్లి, వెలుతురు:**
రాజ్యాంగ నిర్మాత,అణగారిన వర్గాల హక్కులకోసం, సమాజంలోని అసమానతలను రూపుమాపడానికి జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని పిర్జాదిగూడ నగరపాలక సంస్థ మేయర్ అమర్ సింగ్ కొనియాడారు.. శుక్రవారం అంబెద్కర్ 68వ





వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు... స్వతంత్ర సమరయోధుడు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ త్యాగాలను సేవలను మరిచిపోలేమన్నారు.. మహిళా హక్కుల కోసం పదవిని త్యాగం చేసిన మహనీయుడు అని కొనియాడారు.. అంబేద్కర్ చేసిన కృషిని సేవలను కొనియాడుతూ విద్య, రాజకీయ అంశాలు అభివృద్ధికి రెండు చిహ్నాలు అని గుర్తించిన మొదటి వ్యక్తి అంబేద్కర్ అని, ఆ మహానుభావుని యొక్క ఆశయాలను సాధించడంలో ముందుండి దేశ భవిష్యత్తులో మమేకం అయినప్పుడే అంబేద్కర్ కి నిజమైన నివాళి అవుతుంది అని, ప్రతీ భారతీయుని బాధ్యత అని సూశించారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాడుగుల చంద్రారెడ్డి, పప్పుల అంజిరెడ్డి, పాశం బుచ్చి యాదవ్, పంగా ప్రణయ్ కుమార్, మణిరామ్ నాయక్, నరసింహారెడ్డి, సుక్క జయేందర్, బొటుమంచి సునీల్, కాటపాక కుమార్, తవిటి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ..

**కూకట్ పల్లి డిసెంబర్ 6 వెలుతురు:** భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మూసాపేట్ వై జంక్షన్ లో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్య నారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి..

### - హర్షణపల్లి సూర్యారావు..

**కూకట్‌పల్లి, డిసెంబర్ 6 వెలుతురు:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హర్షణపల్లి సూర్యారావు అన్నారు. శుక్రవారం అంబేద్కర్ 68'వ వర్ధంతి సందర్భంగా కూకట్ పల్లి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సూర్యారావు మాట్లాడుతూ అంబేద్కర్ త్యాగాలను గుర్తుచేసుకొని, వారి ఆశయ సాధనకై కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నాయినేని పద్మారావు, చౌదరి సూర్యారావు, కూకట్ పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, కూకట్ పల్లీ డివిజన్ అధ్యక్షులు అనంత నాగరాజు, డివిజన్ నాయకులు మల్లేష్, ఈరంటి సాయికుమార్, విరాన్ కుమార్, బాల కుమార్, నర్సింగ్ రావు, రాజు, శేఖర్, ప్రసాద్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి బాబాసాహెబ్ అంబెద్కర్: వజ్రేష్ యాదవ్

**మేడిపల్లి, వెలుతురు:** తన కలంతో భారత రాజ్యాంగాన్ని రచించి బడుగు, బలహీన వర్గాలకు స్వేచ్ఛ, స్వాతంత్రాన్ని అందించిన గొప్ప నేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలంగాణ పీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. భారత రాజ్యాంగ



నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి పురస్కరించుకొని బోడుప్పల్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.. ఈ మేరకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మకు అజయ్, మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర రాహుల్ యాదవ్,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,కార్పొరేటర్లు బొమ్మకు కళ్యాణ్,చీరాల నరసింహ, సీసా వెంకటేష్ గౌడ్,కొత్త చందర్ గౌడ్, కో ఆప్షన్ బ్రహ్మన్న గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన విశ్వం గుప్త,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు సమంత యాదవ్, సీనియర్ నాయకులు రాపోలు శంకరయ్య, నాతి మైసయ్య, రాపోలు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు..

# విజయాలకు అధిపతి విజయ గణపతి...

### ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి

### - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...

**కూకట్‌పల్లి, డిసెంబర్ 6 వెలుతురు:** ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చు కోవాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం బేగంపేట్ డివిజన్ లోని విజయ గణపతి దేవాలయ కమిటీ చైర్మన్ రాకేష్ దంపతుల ఆహ్వానం మేరకు శుక్రవారం ఆయన దేవాలయాన్ని సందర్శించి ధ్వజస్తంభం ప్రతిష్ట పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ విజయ అంటే విజయం సాధించడమని అర్థమని, ఈ రూపంలో



వినాయకుడిని కొలిస్తే భక్తులకు ఎదురే ఉండదని అంటారని, అనుకున్న పనులు ఎటువంటి ఆటంకాలు ఎదురవకుండా చక్కగా పూర్తయిపోతాయని అన్నారు. అలాగే, ఈ రూపంలోనున్న వినాయకుడిని కొలిస్తే బాధల నుంచి తక్షణ ఉపశమనం లభిస్తుందని అన్నారు. బుద్ధికి, సిద్ధికి నాధుడని, సకల విఘ్నాలకి వినాయకుడు అధినాయకుడని, చదువు, జ్ఞానానికి, విజయానికి ప్రతీకగా, వరసిద్ధప్రదాత వినాయకుడన్నారు. వినాయకుడి కృప ప్రజలపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, శ్రీనివాస్ రెడ్డి, నరేష్ మరియు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హౌస్ అరెస్ట్...

**కూకట్‌పల్లి డిసెంబర్ 6 వెలుతురు:** కూకట్‌పల్లి బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఎమ్మెల్యే ఇంటి వద్ద బలగాలు మోహరించడంతో ఇంటి నుండి బయటకు వెళ్ళనివ్వకపోవడంతో ఎమ్మెల్యే పోలీసుల



తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏం తప్పు చేశామని కార్పొరేటర్లు, నాయకులను హౌస్ అరెస్టు చేస్తున్నారని పోలీసులను ప్రశ్నించారు. ఉదయాన్నే ఇంటికి వచ్చి తమ పనులకు వెళ్లకుండా ఆపేయడం దారుణం అన్నారు.

## బీజేపీ మండల నాయకుల ఆధ్వర్యంలో

# ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి..

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 06:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్ కల్ మండలంలోని హద్నూర్ లోని అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ మండలం అధ్యక్షులు ఓంకార్ యాదవ్ ఆధ్వర్యంలో మండ లంలో బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పూలమాల వేసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా వారు స్వతంత్ర సమరయొద్ధుడు భారత రాజ్యాంగ రచయిత భారతా రత్న డాక్టర్ అంబేద్కర్‌కి నివాళులర్పించచారు.



ఈ సందర్భంగా బీజేపీ మండలం అధ్యక్షులు ఓంకార్ యాదవ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ రచనా భారమంతా డాక్టర్ అంబేద్కర్ తన భుజస్కందాలపై మోశారన్నారు. కమిటీ లోని ఏడుగురు సభ్యుల్లో ఒకరు చనిపోగా.. మిగతా ఐదుగురు వేర్వేరు కారణాలతో అంతగా శ్రమించకపోయినా.. అంబేద్కర్ ఒక్కరే ఈ బాధ్యతలు నిర్వర్తించారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, రాజకీయ నేత, స్వతంత్ర భారత తొలి న్యాయ శాఖా మంత్రిగా ఇలా అంబేద్కర్ గురించి ఎంత చెప్పుకునా తక్కువేననడంలో అతిశయోక్తి లేదని, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో శ్రమించారని పేర్కొన్నారు. రాజ్యాంగకర్తగా విశేష సేవలందించిన బాబాసాహెబ్ ఆర్థిక, న్యాయశాస్త్రంలో ప్రముఖ వర్సిటీల్లో పీహెచ్‌డీ పొందారన్నారు. జీవిత చరమాంకంలో బౌద్ధమతం స్వీకరించిన భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ డిసెంబరు 6, 1956లో కన్నుమూశారు. దేశంలోని అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారికతకు అంబేద్కర్ చివరి వరకు పోరాటం చేశారు. రాజ్యాంగ పరిషత్తు సభ్యునిగా అంబేద్కర్ విశేష శ్రమకోర్చి రాజ్యాంగ రచన చేయడం ఆయన శేష జీవితంలో ప్రముఖమైన ఘట్టమని తెలిపారు. ధర్మశాస్త్ర పండితుడు, భారత రాజ్యాంగ నిర్మాత, రాజకీయ నేత, స్వతంత్ర భారత తొలి న్యాయ శాఖా మంత్రి, జాతీయోద్యంలో దళిత నాయకుడు, వృత్తి రీత్యా న్యాయవాది, భౌద్ధుడు, తత్వ శాస్త్రవేత్త, మానవశాస్త్ర అధ్యయనకర్త, చరిత్రకారుడు రచయిత, అర్థశాస్త్రవేత్త, పండితుడు, సంపాదకుడు, విప్లవకారుడు, బౌద్ధ ధర్మ పునరుద్ధరణ కర్త ఇలా అంబేద్కర్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువేనని పేర్కొన్నారు.

బాల్యంలోనే అడుగడుగునా బాధలకు, అవమా నాలకు గురై .. పేదరికాన్ని ఎదుర్కొంటూ స్వయంకృషితో స్వీయప్రతిభతో స్వతంత్ర భారతదేశంలో కేంద్రమంత్రి పదవిని అలంకరిం చిన మహామనీషి బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. తన జీవితకాలం అణగారిన వర్గాల గొంతుకను వినిపించి, వారి సాధికారి కతకు పాటుపడ్డారన్నారు. కొలంబియా యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్ నుంచి అర్థశాస్త్రంలో గౌరవ డాక్టరేటు సంపాదించి అలాగే, ప్రపంచ ప్రఖ్యాత విద్యా సంస్థల్లో న్యాయ, ఆర్థిక, రాజకీయ శాస్త్రాల్లో పరిశోధనలు చేశారు విద్యాభ్యాసం తర్వాత ఆర్థికవేత్తగా, ప్రొఫెసర్‌గా, న్యాయ వాదిగా ఉన్నారు. తరువాత జాతీయోద్యమంలో భాగస్వామ్యమయ్యారు. స్వాతంత్రం తర్వాత దళితుల రాజకీయ హక్కులు, సామాజిక స్వేచ్ఛ కోసం పనిచేశారు రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షుడిగా సేవలందించి ప్రపంచంలోనే అత్యుత్తమ రాజ్యాంగం తయారీలో కీలక పాత్ర పోషించారు.

అలాగే, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా స్థాపనలో అంబేద్కర్ పాత్ర ఉంది. హిల్టన్ యంగ్ కమిటీకి అందించిన భావనతో కేంద్ర బ్యాంకు ఏర్పాటయ్యింది. జీవితాంతం అణగారి వర్గాల కోసం పోరాడి, వారికి ఆశాజ్యోతిగా నిలిచారు.
తన జీవిత చరమాంకంలో బౌద్ధ మతాన్ని స్వీకరించారు. గౌతమ బుద్ధుని బోధనలకు ప్రభావితమైన అంబేద్కర్.. బౌద్ధుడిగా మారరు అని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ మండలం ప్రధాన కార్యదర్శి మల్లేష్ గంగ్వర్, వీరా రెడ్డి, వీరన్న పటేల్, సంతోష్ రెడ్డి, శామ్, చిలుక మల్లెశం గ్రామ పెద్దలు ఉన్నారు.

# బీసీ హాస్టల్ విద్యార్ధులకు చట్టాలపై అవగాహన సదస్సు

### ప్రతీ విద్యార్థి చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి...

### సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సూరి కృష్ణ

**జహీరాబాద్, వెలుతురు డిసెంబర్ 06:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి ఆధ్వర్యంలో స్థానిక బీసీ హాస్టల్ విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సూరి కృష్ణ నిర్వహించి విద్యార్థులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ఎంతయినా అవసరమని అన్నారు. విద్యార్థులు నిత్యజీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురు కాకుండా ఉండడానికి, ఒకవేళ సమస్యలువస్తే




వాటిని అధిగమించడానికి చట్టాలు తొడ్పాడు తాయని సూచించారు. కార్యక్రమంలో పోక్సో చట్టం, సమాచార హక్కు చట్టం, మోటారు వాహనాల చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనెల్ జస్టిస్ యాక్ట్, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు తెలియజేసారు.
విద్యార్థులందరూ చక్కగా చదువుకొని, ఉన్నత శిఖరాలను అధిరోహించి, చట్టాలను గౌరవిస్తూ, అవసరమైతే తోటివారికి తెలియజేప్పుతూ సమాజానికి ఆదర్శవంతంగా ఉండాలని సూచించారు. మీ చుట్టు బాల్య వివాహ బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే స్థానిక తహసీల్దార్ లేదా స్థానిక పోలీస్ అధికారికి లేదా మండల లీగల్ సర్వీసెస్ కార్యాలయంలో గాని లేదా 1098కి ఫోన్ ద్వారా తెలుపవచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్, ప్యానెల్ అడ్వకేట్ రుద్రయ్య స్వామి, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు, హాస్టల్ ఇంచార్జి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామంపై అవగాహనా కల్పించిన కొండా లక్ష్మణ్ ఉద్యాన కళాశాల విద్యార్థులు

### విద్యార్థులకు దిశా నిర్దేశం చేసినా స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 06:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామంలో హైదారాబాద్ లోని కొండా లక్ష్మణ్ ఉద్యాన కళాశాల విద్యార్థులు పి ఆర్ ఎ భాగస్వామ్య గ్రామీణ అనుభవ కార్యక్రమం నిర్వహించి గ్రామం చిత్ర పటం వివిధ రంగులను ఉపయోగించి గ్రామం లో గల ప్రభుత్వ భవనాలు, మందిరాలు, మజీద్, చర్చ్, బ్యాంక్, పోస్ట్ ఆఫీస్, రైతు వేదిక, పాఠశాల, పాలిటెక్నిక్, నేల రకాలు అక్కడ సాగు చేసే పంటలు వాటి శాతం గ్రామ చరిత్ర ఏ సంవత్సరం లో ఎలాంటి వసతులు కల్పించారో తెలుసుకొన్నారు.

ఇక్కడ గత నెల రోజులనుండి రైతులనుండి చాలా విషయాలు నేర్చుకున్నా మని వారు మాకు మంచిగా సహకరిస్తున్నారని తెలియ చేశారు. ఈ పి ఆర్ ఎ నిర్వహణ కొరకు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్





తోడ్పాటు అందించి మాకు ఎంతగానో విస్తరణ పనులు నేర్పించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మోనికా, సరిత, విద్యా, షణ్ముఖి, సుష్మిత, ఫ్లోర జయంతి, శ్రీలత, హాసిని, అనగ అమూల్య, రైతులు నరసింహారెడ్డి, ఎల్లారెడ్డి, శివరాజ్, శ్రీనివాసరెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, బాబు, పెంటారెడ్డి, అమీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.





# యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన సభ్యులకు శుభాకాంక్షలు

### శాలువాతో సన్మానించిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్.

**పటాన్ చెరు వెలుతురు డిసెంబర్ 06:** యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్.
పటాన్ చెరు నియోజకవర్గం నుండి నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ నాయకులు
సంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ నరేష్ యాదవ్
సంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీహరిగౌడ్, హనుమంతు అనిల్.
పటాన్ చెరు అసెంబ్లీ ప్రెసిడెంట్ నవీన్
పటాన్ చెరు అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ నరేష్ రెడ్డి, ఉమర్.
పటాన్ చెరు అసెంబ్లీ జనరల్ సెక్రటరీలు శివ యాదవ్, కుమ్మరి శివకుమార్, అనిల్ గౌడ్.
పటాన్ చెరు మండల ప్రెసిడెంట్ సంగమేష్,
పటాన్ చెరు మండల వైస్ ప్రెసిడెంట్ ఇషాన్ సింగ్,
జిన్నారం మండల్ ప్రెసిడెంట్ సురేష్
జిన్నారం వైస్ ప్రెసిడెంట్ గంగురాజు
అమీన్ పూర్ మండల్ ప్రెసిడెంట్ ఆదిత్య వినాయక రెడ్డి
అమీన్ పూర్ మండల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ యాదవ్
ఆర్ సి పురం మండల్ ప్రెసిడెంట్ సాయినాథ్ రెడ్డి
గుమ్మడిదల మండల్ ప్రెసిడెంట్ రామచంద్ర గుప్త.

### యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన నాగిరెడ్డిని

# అభినందించిన మాజీ టిజిఐడిసి చైర్మన్ తన్వీర్...

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 06:** యూత్ కాంగ్రెస్ ఎన్నికలో జహీరాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా నాగిరెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా మహమ్మద్ వసీం, సంగారెడ్డి జిల్లా మొదటి ప్రధాన కార్యదర్శిగా గోవర్ధన్ రెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు జహీరాబాద్ పట్టణంలోని మాజీ టి జి ఐ డి సి చైర్మన్ మొహమ్మద్ తన్వీర్‌ని శుక్రవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.
వారిని మహమ్మద్ తన్వీర్ శాలువా పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో వారితోపాటు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఘన విజయం సాధించిన కె.జగదీశ్వర్ రెడ్డి





**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 06:** ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గా కె.జగదీశ్వర్ రెడ్డి ఘన విజయం సాధించారు. గత రెండు నెలల క్రితం ఆన్లైన్ విధానంలో యువజన కాంగ్రెస్ ఎన్నికలు జరిగాయి. సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గా కె.జగదీశ్వర్ రెడ్డి గెలుపొందడంతో యువజన కాంగ్రెస్ నాయకులు బాణసంచాలు పేలుస్తూ మిఠాయిలు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. నా గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కె.జగదీశ్వర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విజయం సాధించిన కె.జగదీశ్వర్ రెడ్డికు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ ఔన్నత్యం కోసం పనిచేసి భవిషత్తులో మరిన్ని పార్టీ, నామినేటెడ్ పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

## తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడిగా గెలుపొందిన పట్లోళ్ళ నాగిరెడ్డి

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 06:** ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో పట్లోళ్ళ నాగిరెడ్డి జహీరాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడిగా ఘన విజయం సాధించారు. గత రెండు నెలల క్రితం ఆన్లైన్ విధానంలో యువజన కాంగ్రెస్ ఎన్నికలు జరిగాయి. జహీరాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడిగా గెలుపొందడంతో యువజన కాంగ్రెస్ నాయకులు బాణసంచాలు పేలుస్తూ మిఠాయిలు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. నా గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పట్లోళ్ళ నాగిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విజయం సాధించిన పట్లోళ్ళ నాగిరెడ్డికు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్ రెడ్డి, మాజీ టీ జి ఐ డి సి చైర్మన్ మహమ్మద్ తన్వీర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ ఔన్నత్యం కోసం పనిచేసి భవిషత్తులో మరిన్ని పార్టీ, నామినేటెడ్ పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**వెలుతురు న్యూస్ రామన్నపేట డిసెంబరు 6:** రామన్నపేట మండల కేంద్రానికి చెందిన బి ఉమామహేశ్వరి, జి నరసింహ లకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు



అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట రాజా రెడ్డి, జినుకల ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ జమీరోద్దీన్, నాయకులు ఎండి అక్రమ్, కోట సుధాకర్, గొలుసుల ప్రసాద్, కొమ్మ శేఖర్, గురుకు శివ, మోటే రమేష్, తదితరులున్నారు.

## శ్రీ మద్దెలమ్మ దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన పద్మశాల కులస్తులు

**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు, డిసెంబర్ 06:** సంస్థాన్ నారాయణపురం పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో పద్మశాలీల ఆరాధ్య దేవత అయినటువంటి శ్రీ శ్రీ మద్దెలమ్మ దేవస్థాన నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో అధ్యక్షులు సురపల్లి జనార్ధన్,ఉపాధ్యక్షులు



దువ్వ అంజయ్య,కార్యదర్శి వంగరి రఘు,కోశాధికారి దోర్నాల బిక్షమయ్య,సభ్యులు సూరపల్లి వెంకటేశం (లప్పీ),పగిడిమర్రి విష్ణు,గంజి వేణు,సోలాపురం నారాయణ,విడం జనార్ధన్,దోర్నాల శ్రీను,సింగం కృష్ణ,పద్మశాలి కులస్తులు,తదితరులు,పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కి ఘన నివాళులు

**వెలుతురు న్యూస్ డిసెంబర్ 6 రామన్నపేట:**

అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు నకిరేకంటి నాగరాజు అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలతో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అంబేద్కర్ ను గురించి చదవ వలసిన అవసరం ఎంతైనా ఉంది. ఆ విద్యార్థికి చిన్నతనంలోనే ఒక జీవన శిల్పం,వ్యక్తిత్వం ఏర్పడుతుంది,కులరహిత వ్యక్తిత్వం వల్ల సెక్యులర్ గా మనిషి రూపొందుతాడు. మనిషిలో దాగున్న ప్రతిభ అధ్యయనంతోనే పదును తేరుతుంది. అంబేద్కర్ చదువు వల్లే తన్నుతాను సమాజంలో ఉన్నత స్థానాన్ని అధిరోహించగలి. అంబేద్కర్ జీవితం ఒక పోరాట దృక్పథాన్ని నేర్పుతుంది. జీవితానికి ధైర్యాన్నిస్తుంది. బానిసత్వం నుండి మనిషిని విముక్తుడ్ని చేస్తుంది ఏ ప్రలోభాలకు లొంగకుండా మనిషిలో ధీరత్వాన్ని నిలుపుతుంది. అందువల్ల అంబేద్కర్ జీవితాన్ని సిద్ధాంతాన్ని ప్రతి ఒక్కరు అధ్యయనం చేస్తూ ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొల్లెపల్లి శంకరయ్య,జినుక నాగరాజు,రాహుల్,లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



# పారిశుధ్య కార్మికుల సమక్షంలో కుమార్తె పుట్టినరోజు వేడుకలు

### కార్మికులతో కలసి సహపంక్తి భోజనం చేసిన కుటుంబం

### పారిశుధ్య కార్మికులూ మన కుటుంబ సభ్యులేనని చాటి చెప్పిన దంపతులు




**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 6:** నేటి సమాజంలో బర్త్ డే అనగానే ఒక కొత్త వాతావరణంలో సెలెబ్రిటీలు, విఐపి లు, బడా రాజకీయ నాయకుల సమక్షంలో పుట్టిన రోజును ఎంత ఆడంబరంగా జరుపుకుంటే అంత గొప్ప అని భావిస్తున్న నేటి సమాజంలో వినూత్న ఆలోచన చేసిన ఆ దంపతులు తమ కుమార్తె పుట్టిన రోజు వేడుకలను పారిశుధ్య కార్మికుల సమక్షంలో ఘనంగా నిర్వహించి వారితో కలసి కేక్ కట్ చేయించి, సహపంక్తి భోజనాలు చేసి,శాలువా తో సత్కరించి,పారిశుధ్య కార్మికులు కూడా మా కుటుంబ సభ్యులే అని చాటి చెప్పారు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ సమీపంలోని రజిత కంప్యూటర్ ఎంబ్రాయిడరీ వర్క్స్ నిర్వాహకురాలు ఐతబోయిన రజిత రాంబాబు గౌడ్ .తమ కుమార్తె ఐతబోయిన శరణ్య 15వ జన్మదిన వేడుకలను పారిశుధ్య కార్మికులతో కలసి వారు ఘనంగా జరుపుకున్నారు. నిత్యం మన మంచి కోసం మన ఆరోగ్య పరిరక్షణ కోసం పని చేస్తున్న పారిశుధ్య కార్మికులు కూడా మన కుటుంబ సభ్యులే, మన బంధువులే అని ఈ ఆలోచన చేసి వారితో కలసి కుమార్తె శరణ్యతో కేక్ కట్ చేయించారు. అనంతరం ఇంటిలో పారిశుధ్య కార్మికులతో కలసి సహపంక్తి భోజనాలు చేసి పారిశుధ్య కార్మికుల పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఇన్ని సంవత్సరాలుగా పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న తమని ఇలా ఎవరు పిలవలేదని,ఇంటికి పిలిచి తమతో పాటు కలిసి భోజనం చేసిన రాంబాబు కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.. ఎలాంటి ఆడంబరాలకు పోకుండా పట్టణంలో పారిశుధ్య నివారణకు నిరంతరం కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికులతో కలసి తమ కుమార్తె శరణ్య పుట్టిన రోజు వేడుకలు జరిపిన ఐతబోయిన రజిత రాంబాబుగౌడ్ దంపతులను పట్టణానికి చెందిన పలువురు అభినందించారు.

# సోషల్ జస్టిస్ కామ్రేడ్ డాక్టర్ అంబేద్కర్

**వెలుతురు న్యూస్ నూతనకల్ డిసెంబర్ 6:**

సామాజిక విప్లవకారుడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నూతనకల్ మండల కేంద్రంలో సీపీఐ (ఎం.ఎల్)న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఏఐకెఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి.కోటేశ్వర రావు పాల్గొని మాట్లాడుతూ ఈ దేశం ను పట్టి పీడిస్తున్న కుల వ్యవస్థ నిర్మూలనకు తన జీవితకాలం అంబేద్కర్ పోరాటాన్ని కొనసాగించారు.

కుల వ్యవస్థ,వర్ణ వ్యవస్థ పునాదులపై ఆధారపడిన హిందూ మతోన్మాద విధానాలను కూకటి వేళ్లతో తొలగించడానికి ,రాజ్యాంగం లో క్రింది స్థాయి అణగారిన వర్గాల ప్రజలకు చట్టాలను రూపొందిచ్చే సందర్భంలో ఇతరులతో నిరంతరం అంబేద్కర్ పోరాటం కొనసాగించాడన్నారు. నేడు మోడీ నాయకత్వంలో మనువాద భావజాలాన్ని ప్రజల మెదళ్లలో చొప్పించడానికి అనేక పెదదోరణులను,విధ్వంసం లను, ఘర్షణలను సృష్టిస్తు అధికారాన్ని బలోపేతం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. దేశ సంపదను అదానీ లాంటి కార్పొరేట్ లకు దారాదత్తం చేసే విధానాలు పెరిగిపోతున్నాయని అన్నారు. ప్రతి పక్ష పార్టీల నాయకులు తప్పులు చేస్తే ఎసిబి, సిబిఐ ల చేత ఒత్తిళ్లు తెచ్చిన మోడీ,ఎందుకు మోడీ విషయంలో నిర్లక్ష్యం వహిస్తూ సపోర్ట్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. పక్షపాత వైఖరి అవలంబిస్తూ రాజ్యాంగాన్ని మార్చాలనే వైఖరితో చట్టాలలో సవరణలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం. ఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్ కుమార్, ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఎ ఐ కె ఎం ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కూనుకుంట్ల సైదులు, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్, పి డి ఎస్ యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు మున్నా అశోక్, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు పచ్చిపాల లింగయ్య, పులుసు రవి,గడ్డం శ్రీను,కూసు ఉప్పలయ్య,సత్తయ్య,నాగయ్య తదితరులు పాల్గొన్నారు








## కోమటిరెడ్డి బ్రదర్స్‌కు కృతజ్ఞతలు

**నల్లగొండ జిల్లా వెలుతురు డిసెంబర్ 06:**

నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం బ్రాహ్మణవెల్లంలా ప్రాజెక్ట్ సుమారు 7000 కోట్లతో పైలాన్ శంకుస్థాపన చేసిన అప్పటి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి 2004లో ఈ యొక్క ప్రాజెక్టు అప్పటి ఐటీశాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి ఆధ్వర్యంలో ఉదయం సముద్రం నుండి సొరంగ మార్గం ద్వారా ఈ యొక్క ప్రాజెక్టుకు కృష్ణా నీటిని తరలించి ఈ ప్రాంతము అభివృద్ధి చేయాలని సంకల్పంతో వెంకట్ రెడ్డి సొంత ఊరైన బ్రాహ్మణవెల్లంలా ప్రాజెక్టును ప్రారంభ కార్యక్రమాలు చేసి నాటి నుండి నేటి వరకు అనేక పోరాటాల ద్వారా ఒడిదుడుకుల ద్వారా నత్త నడక నడుస్తూ ట్రైల్ రన్ సక్సెస్ కావడంతో తేది 07-12-2024 రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా ప్రారంభం జరగనున్నది.


ఈ ప్రాజెక్టు మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్ మహేశ్వరం సురేష్ భీమనపల్లి రాములు కంచుకట్ల సుభాష్ రాష్ట్ర కన్వీనర్ ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి తెలంగాణ రాష్ట్రం తరఫున సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా నల్గొండ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి రాజగోపాల్ రెడ్డి గారికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసినాము ఇదే దృఢ సంకల్పంతో శివన్న గూడెం ప్రాజెక్టు కిష్టరాయన పెల్లి ప్రాజెక్టు గొట్టిముక్కల ప్రాజెక్టు పనులు పూర్తి చేసి దేవరకొండ మరియు మునుగోడు నియోజకవర్గాలకు డిండి ఎత్తిపోతల ద్వారా మూడు లక్షల యాభైవేల ఎకరాలకు ఎకరాలకు సాగునీరు త్రాగునీటి అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.



## అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించిన అంబేద్కర్ సంఘం నాయకులు

**సంస్థాన్ నారాయణపురం, వెలుతురు డిసెంబర్ 06:** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా స్థానిక చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు కట్టా గాలిబ్ రోషన్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ఈ దేశంలో ఎన్నో సంస్కరణలు సృష్టించిన సృష్టికర్త అని ఆయన ఆశయం మనమంతా నెరవేర్చాలని అప్పుడే ఆయనకు నిజమైన నివాళి అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు ధరణి సాయిలు,గౌరవ అధ్యక్షులు గుండుమల్ల మల్లేష్, కోశాధికారి గుండమల్ల రమేష్, యువజన సంఘం అధ్యక్షులు గుండమల్ల సతీష్ కుమార్,మరియు సంఘ సభ్యులు బల్లెం రామస్వామి, మందుగుల బాలకృష్ణ, మహేశ్వరం స్వామి, కట్ట కృష్ణ,ఈసం కిషన్ ,మహేశ్వరం విగ్నేశ్వర్,కట్ట నర్సింగ్ రావు,మందుగుల దానయ్య,వీసం యాదగిరి,గుండమల్ల లింగస్వామి,కట్ట బౌరేష్,గుండమల్ల కృష్ణ,ఈసం సైదులు, మందుగుల సాయి కిరణ్,ఏము గాలయ్య,తదితరులు పాల్గొన్నారు.




## రఘుకు ఉత్తమ సంఘ సేవ పురస్కారం అందజేసిన గవర్నర్

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 06:**

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాజభవన్ లోని దర్బార్ హాల్ నందు జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా రఘు ఆరికపూడి అవార్డుని, ప్రశంశా పత్రంని అందుకున్నారు.




తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల జీవితాలను మెరుగుపరిచేందుకు 15 స్వచ్ఛంద సేవా సంస్థ లకు వాలంటీర్‌గా సేవలు అందిస్తూ వందలాది సామాజిక సేవలను నిర్వహించారు. దివ్యాంగులకు మనోధైర్యం కల్పిస్తూ , వారి అవసరాలను గుర్తించి సమాజంలో వారికి ఒక ప్రత్యేకత ని కల్పిస్తూ, వారికి అవసరమైన స్వయం ఉపాధిని కల్పించడం, నిత్యావసర వస్తువులు అందించడం, వైద్య పరంగా సేవలు అందించడం వీరికి నిత్యకృత్యం. 2022 వ సంవత్సరంలో పుష్కర కాలంగా దివ్యాంగులకు అందించిన సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రఘు ఆరికపూడి కి వ్యక్తిగత విభాగం లో "బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డు"ని ఇచ్చి సత్కరించింది.

### తెలంగాణ జన సమితి పార్టీలో

## గడ్డం యాదగిరి చేరిక

**వెలుతురు న్యూస్ రామన్నపేట డిసెంబర్ 06:** రామన్నపేట తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొ"కోదండరామ్ సమక్షంలో పల్లివాడ కు చెందిన గడ్డం యాదగిరి పార్టీ కండువా కప్పుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొనవారు. దేశపాక శ్రీనివాస్. తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు.నకరకంటి అశోక్. తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.






## శిలా ఫలకాలు వేశారు.. మోరి మరిచారు..

**వెలుతురు న్యూస్ రామన్నపేట డిసెంబర్ 6:** రామన్నపేట మండల కేంద్రంలో గత ఐదు నెలల క్రితం పంచాయతీ రాజ్ నిధులు నుంచి ఐదు లక్షలు రూపాయలతో మోరి నిర్మిస్తామని, శిలాఫలకం వేశారు. రామన్నపేట ఏడవ వార్డులో ప్రభుత్వ హాస్పటల్ ప్రహరి గోడ నుండి, దావునూరి వెంకటేశం ఇంటి వరకు, నూతనమోరిని నిర్మిస్తామని గత ఐదు నెల క్రితం శిలాఫలకం వేశారు. ఇంతవరకు ఎలాంటి నిర్మాణం చేయలేదు, సిపిఐ ఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో, నల్ల జండాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు .టౌన్ కార్యదర్శి ముకుంట్ల లెనిన్ మాట్లాడుతూ మోరీలు పూర్తిగా ధ్వంసం కావడంతో, డ్రైనేజీ తీవ్రంగా చెడిపోవడంతో, పందులకు దోమలకు నిలయంగా మారిందని, మోరీల ద్వారా, మురికి వాసన, వెదజల్లుతుందని కాలనీ ప్రజలకు బాటసారులకు ఇబ్బందిగా ఉందని, వారన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, మోరి నిర్మాణం చేసి ఈ యొక్క సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బావ%శీ%డ్ల పెళ్లి బాలరాజు, గోరిగే సోములు, గాదె నరేందర్, బి.సత్యం, తరికోప్పల వెంకటరెడ్డి, గంజి అశోక్, కుందూరు వెంకటేశం, గొరిగి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**వెలుతురు న్యూస్, రామన్నపేట డిసెంబర్ 6:** రామన్నపేట మండలం ఎన్నారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మెట్టు మహేందర్ రెడ్డి నూతన గృహప్రవేశం మహోత్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై కుటుంబ సభ్యులకు శు



భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఆయన వెంట టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం. రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి. నాయకులు మెట్టు శ్రీనివాస్ రెడ్డి పల్సర్ భిక్షం, యాదయ్య, నరసింహా, తదితరులు పాల్గొనడం జరిగింది.

## నేడు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ప్లాట్ నెంబర్, కేటాయింపు..

**- తాసిల్దార్ కుమారస్వామి**

**గోదావరిఖని, డిసెంబర్ 6, (వెలుతురు):**
రామగుండం మండలం పరిధిలో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు 7 తేదీ శనివారం, డ్రా పద్దతి ద్వారా ప్లాట్ నెంబర్ల కేటాయింపు, జరుగుతుందని రామగుండం తాసిల్దార్ కుమార్ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం, రామగుండం శాసన సభ్యులు, మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, చేతుల మీదుగా, ఎన్టిపిసి లోని సింధూర ఇంజనీరింగ్ కాలేజీ, మల్కాపూర్, సమీపంలోని లక్ష్మీ గార్డెన్,లో మధ్యాహ్నం 1.30 నిమిషాలకు జరుగుతుంది. లబ్ధిదారులు అందరూ ఈ కార్యక్రమానికి విచ్చేసి , విజయవంతం చేయగలరని రామగుండం తాసిల్దార్ కోరారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన సింగరేణి ఎస్సీ, ఎస్టీ సంఘాలు

**గోదావరిఖని, డిసెంబర్ 6, (వెలుతురు):**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని గోదావరిఖని కొత్త కూరగాయల మార్కెట్ వద్ద గల విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సింగరేణి ఎస్సీ ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో



ముఖ్య అతిథులుగా సింగరేణి ఆర్ జీవన్ ఏరియా డిజియం పర్సనల్ డి కిరణ్ బాబు,డి జి ఎం ఫారెస్ట్రీ బానోత్ కర్ణ, హాజరై అంబేద్కర్, విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ భవిష్యత్తు తరానికి దిక్సూచిగా రాజ్యాంగాన్ని రచించి భారత రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచేలా కృషి చేశారని రాజ్యాంగ పాలాలు ప్రతి దళిత గిరిజనులు అందుకునేలా కృషి చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో నాయకులు యాట ఓదెలు, లింగమూర్తి, ఈర్ల రాజేష్, జనగామ నర్సయ్య, గడ్డం శంకర్, రమేష్, రాజేందర్, పాల్గొన్నారు.

## హయత్ నగర్ పీఎస్‌లో శబ్దం

**- స్థానికుల ఆందోళన**

**వెలుతురు, హయత్ నగర్, డిసెంబర్ 6:**
రాచకొండ కమిషనరేట్ పరిధిలోని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో శుక్ర వారం నాడు పోలీస్ స్టేషన్ ఆవరణం లో ఉన్న చెత్త చెదారాన్ని తొలగించి కార్యంలో భాగంగా చెత్త ను తొలగించేందుకు అగ్గి రవ్వ చెత్తలో ఉన్న టైరు కాలడం ద్వారా భారీ శబ్దం రావడంతో స్థానికులు ఆందోళన చెందారు.

దీంతో వెంటనే స్పందించి పోలీసులు రంగంలోకి జరిగిన సంఘటన వివరాలు సేకరించారు.పోలీస్ స్టేషన్ ఆవరణం లో ఏర్పాటు చేసిన స్టోర్ రూమ్ చుట్టు పక్కల ఉన్న చెత్తను తొలగించాలని నిర్ణయించారు.

దీంతో అక్కడ ఉన్న చెత్తను శుభ్రం చేయడానికి కాల్చడంతో అక్కడ ఉన్న టైర్ పేలి శబ్దం వచ్చింది, దీంతో చెత్త కుప్పను కాలుతున్న జిఎంఆర్ స్వపర్‌కు గాయాలు కావడంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు,

# దళితులకు నష్టం చేస్తే సీఎంను కమిషన్ ముందు నిలబెడతాం..

## ప్రభుత్వం దళితుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలి: అంబేద్కర్ విగ్రహానికి పలు పార్టీల నాయకులు నివాళి

**గోదావరిఖని, డిసెంబర్ 6, (వెలుతురు):**
ప్రభుత్వం దళితులకు నష్టంచేసే, ముఖ్యమంత్రి కమిషన్ ముందు నిలబెడతాం, అని నేషనల్ ఎస్సీ కమిషన్,సభ్యులు వడ్డేపల్లి వడ్డేపల్లి రామచంద్రర్, అన్నారు, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వర్ధంతిని,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం సమీపంలో ఉన్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి, ఎస్సీ కమిషనర్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్, మాజీ ఎమ్మెల్యే కోరికంటి చందర్, బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి, నగర మేయర్ డాక్టర్,బంగి అనిల్ కుమార్, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో దళితుల పట్ల వివక్ష చూపకుండా వారిని ఆర్థికవేత్తలుగా పారిశ్రామికవేత్తలుగా ఎదిగించాలని అందుకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరించాలని,

తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి దళితులు ఆర్థికంగా ఎదిగేందుకు సబ్సిడీలు మంజూరు చేసే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అవసరమైతే కమిషన్ ముందు రాష్ట్ర ముఖ్యమంత్రిని నిలుచోపెడతా అని అన్నారు, 48 నెలలుగా రుణాలకు సంబంధించిన సబ్సిడీలు పడక లబ్ధిదారుల సిబిల్ నష్టపోతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు దేశవ్యాప్తంగా 11 రాష్ట్రాల్లో అన్ని జిల్లాలలో దళితుల ఆర్థిక అసమానతల గురించి, నివేదికలు తయారు చేస్తున్నామని, దళితులకు ఏ కష్టమొచ్చిన సహించేది లేదన్నారు, వారి ఆర్థిక పురోగతి కోసం అనేక ప్రణాళికలు సిద్ధం చేశామని ప్రభుత్వపరంగా వాటిని దళిత వర్గాలకు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు, ప్రభుత్వాలు దళిత వర్గాలకు సబ్సిడీలు మంజూరుచేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సాధించేది లేదన్నారు తక్షణమే వారి ఆర్థిక పురోగతి కోసం వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు ప్రభుత్వం దళిత,వర్గాలకు

అండగాఉండాలన్నారు, ప్రధానమంత్రి మోడీ దశ వర్గాల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారు అన్నారు.

### దళితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా..

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, మాట్లాడారు, దళిత వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిందన్నారు, బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు,

రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ మాట్లాడారు

విషయములో అట్టడుగు వర్గాల అభివృద్ధి ధ్యేయంగా బాబాసాహెబ్ అంబేద్కర్ నిరంతరం శ్రమించారని అన్నారు,



బాబాసాహెబ్ అంబేద్కర్, రాజ్యాధి కారంకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగావెల్లడించారు, బాబాసాహెబ్ అంబేద్కర్ ఆదర్శంగా తీసుకునే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమ నేత కేసిఆర్ పోరాటం చేశారన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన ఆర్టికల్ ద్వారానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు, బాబా సాయి అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ కూడా దేశంలోనే ఏ ప్రభుత్వము సాహసించని విధంగా హైదరాబాదు నడిబొడ్డున 125 ఫీట్ల విగ్రహం, ఏర్పాటుతో పాటుసచివాలయానికి కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం పేరు పెట్టడం గొప్ప విషయం అన్నారు వారి ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపెల్లి సతీష్, అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్టు బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మైస రాజేష్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఇరుగురాల కిష్టయ్య, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాతరి రాయమల్లు, వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి, ఆల్ ఇండియా



అంబేద్కర్ యువజన సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్, బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి, కందుల సంధ్యారాణి, పోచం, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రామగుండం ఆర్జీవన్ ఏరియా ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్, మాజీ జెడ్పిటిసి ఆముల నారాయణ,, బిఎంఎస్ కేంద్ర కమిటీ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిప్పారం శ్రీనివాస్, కొప్పుల శంకర్ గట్ల రమేష్, మాలెం మధు, ఏఐటీయూసీ నాయకులు రాజయ్య, కరీం, శనిగారపు చంద్రశేఖర్, మద్దెల దినేష్, ఎంఏ గౌస్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయలు ఏడుకొండలు కంది చంద్రయ్య, న రెడ్డి స్వరాజ్యం,కార్పొరేటర్లు ముస్తఫా కుమ్మరి శ్రీనివాస్ , గాదం విజయనంద్, కృష్ణవేణి, రజిత, మాదిగ లాయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జూపాక వెంకటేశ్వర్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కో కన్వీనర్లు, గద్దల శశిభూషణ్, ఆకునూరి బాల అంకుష్, పోగుల రంగయ్య, ఎండి నవాబ్, పాల్గొన్నారు.

## అంగన్వాడి జగదీశ్వరికి న్యాయం కొరకు అంగన్వాడి కేంద్రాలు బందు..

# ఐసిడిఎస్ కార్యాలయం ముందు ధర్నా

**గోదావరిఖని, డిసెంబర్ 6, (వెలుతురు):**
అల్లూరు సెక్టర్ విట్టల్ నగర్ నాలుగు కోడ్ నెంబర్ 113 అంగన్వాడి ఏం జగదీశ్వరి తగిన న్యాయం కొరకు అంగన్వాడి కేంద్రాలు బంధు పిలుపు ఇచ్చి . ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసు ముందు ధర్నా చేసింది.శుక్రవారం

స్థానిక విట్టల్ నగర్ ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్, ఆఫీస్ ముందు రామగుండం ప్రాజెక్టు నుండి అల్లూరు సెక్టార్ విట్టల్ నగర్ 4 (2) కోడ్ నెంబర్ 113 అంగన్వాడీ కేంద్రంలో విధులు నిర్వహిస్తూ టీచర్ ఎస్ భాగ్యలక్ష్మి కుటుంబం నిమిత్తం కోసం ట్రాన్స్ఫర్ అయి వెళ్లడం జరిగింది. ఆ యొక్క స్థానంలో కేంద్రంలో 13 సంవత్సరాలుగా పనిచేస్తూ ఆయాకు అన్ని అర్హతలు ఉండి కూడా టీచర్గా ప్రమోషన్ ఇవ్వకుండా కేంద్రంలోఉన్నటువంటి ఆయాకు సిరనిర్వాసం కాకపోయినా ఆమెకు పిలిచి టీచర్ గా ప్రమోషన్



చేశారు. ఎం జగదీశ్వరి అనే నేను 13 సంవత్సరాల ఇక్కడ పని చేస్తూ కూడా నన్ను కాకుండా నివాసం లేని సప్లయకు పోస్ట్ ఇచ్చి దాకా అన్యాయం చేశారు. నేను నా సమస్యను సి డి ఈ ఓ,రామగుండం,కి డిడబ్ల్యుఓ పెద్దపల్లి .కి 18-11-2024 రోజున ప్రజావాణిలో కలెక్టర్ పెద్దపల్లి సార్ ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. అయినా కూడా నా సమస్యకు పరిష్కారం చెప్పకుండానే పక్క సెంటర్లోని ఆయాకు మరుసటి రోజు 19-11-2024 నా ఆర్డర్ కాపీ ఇవ్వడం జరిగింది. ఆమె తప్పుడు పత్రాలు ఇచ్చిన గాని ఎంత తొందరగా ఆర్డర్ కాపీ ఇవ్వడానికి అత్యున్నతమై అర్థం కావడం లేదన్నారు, దీని మీద తగిన సమగ్ర దర్యాప్తు చేసి నాకు తగు న్యాయం చేయాలని, జిల్లా కలెక్టర్, సంబంధిత పై అధికారులను, అధికారులను కోరారు. ధర్నా కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, ఆయలు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేసి బొగ్గును ఉత్పత్తి చేయాలి

**- సింగరేణి సీనియర్ ఆఫీసర్ డి శ్యాం కుమార్**

**గోదావరిఖని,డిసెంబర్ 6, (వెలుతురు):**
రామగుండం 1 ఏరియా యాజమాన్యానికి రిపోర్ట్ చేసిన మణుగూరుకు చెందిన కారుణ్య నియామక డిపెండెంట్ ఉద్యోగులు నాలుగో తేదీ పెద్దపల్లిలో యువ వికాసం కార్యక్రమంలో సింగరేణి నూతన ఉద్యోగులుగా నియామక పత్రాలు అందుకున్న మణుగూరు ఏరియా కు చెందిన కారుణ్య నియామక డిపెండెంట్ నూతన ఉద్యోగులు శుక్రవారం, రామగుండం 1 సీనియర్ పిఓ డి శ్రావణ్ కుమార్,కి రిపోర్ట్ చేశారు.

ఈ సందర్భంగా సీనియర్ పర్సనల్ ఆఫీసర్ డి శ్రావణ్ కుమార్, మాట్లాడుతూ సింగరేణి సంస్థ పట్ల అంకితభావంతో సంస్థ పురోగతికి తమ తండ్రులు ఎంతగానో కష్టపడ్డారని వారి స్ఫూర్తితో వారి వారసులుగా ఉద్యోగానికి వచ్చిన వారు ,డిపెండెంట్, రక్షణతో కూడిన ఉత్పత్తికి పాటుపడాలని సింగరేణి



సంస్థ పురోగతికి అన్ని విధాలుగా సహకరించాలని కోరినట్లుగా తెలిపారు.వీలైనంత త్వరగా వీరికి రామగుండంలో గనుల వృత్తి విద్య కేంద్రం ఎం వి టి సి లో శిక్షణ ఇప్పించనున్నట్లు అధికారులు తెలియజేసినట్లుగా డిపెండెంట్ ఉద్యోగులు తెలిపారు. కృతజ్ఞత పూర్వకంగా శ్రవణ్ కుమార్,కి నూతన ఉద్యోగులు పూల మొక్కను అందజేశారు, అదే సమయంలో అక్కడే ఉన్న మణుగూరు ఏరియా మాజీ పర్సనల్ మేనేజర్ సీతారాం, వీరితో పాటు ఫోటోలో జత కలిశారు. ఉద్యోగ నియామక పత్రాలు అందుకోవడం తోపాటు వీలైనంత త్వరగా శిక్షణకు అన్ని విధాలుగా సహకరిస్తున్న ఆర్జీవన్ యాజమాన్యానికి తోడ్పాటు అందించిన మణుగూరు ఏరియా యాజమాన్యానికి కూడా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ హుమాయూన్, ఎస్.కె,సిరాజుద్దీన్ బాబా ,వెన్నం నాగరాజు ,గంపల నిఖిల్ ,డి శ్రీకాంత్ , ఎండి.అదీబ్ ,పొగాకు వెంకట్ రమేష్, ఎన్.వరుణ్,కుమార్,ఎఫ్.అరుణ్ కుమార్, పౌల్, పాల్గొన్నారు.

## ఈనెల11,12 తేదీల్లో సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం

**గోదావరిఖని, డిసెంబర్ 6, (వెలుతురు):**
సుప్రభాత వెంచర్ వన్ టౌన్షిప్ కమ్యూనిటీ హాల్ కొర్రెముల నందు శుక్రవారం జరిగిన సమావేశం లో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, మాట్లాడుతూ నేటి కాలమాన పరిస్థితిలో అతి తక్కువ పెన్షన్ తో బ్రతకడం కష్టంగా ఉండటంతో రిటైర్ ఉద్యోగులకు ఆరోగ్యమే మహా భాగ్యంగా భావించి "రెనోవా సెంచరీ"హాస్పిటల్ వారి సౌజన్యంతో "సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్", తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్,టాస్కా,వారి ఆధ్వర్యంలో ఈ నెల అనగా డిసెంబర్ 13,14 వ తేదీ లలో ఘాట్ కేసర్ మండలం కొర్రెముల లోని సుప్రభా త్ వెంచర్ వన్ టౌన్ షిప్ కమ్యూనిటీ హాల్ సిద్దార్థ ఇంజినీరింగ్ కాలేజ్ వద్ద సింగరేణి విశ్రాంత ఉద్యోగుల కు,వారి జీవిత భాగస్వాములకు, ఇతర రంగాల వయోధికులకు ఉచితంగా గుండె,ఎముకలు, మూత్ర పిండాలు, మహిళలకు గర్భకోశ , క్యాన్సర్ పరీక్షలు నిర్వహించి ప్రముఖ వైద్యులు సలహాలు ఇస్తారని, కావున ఈ అవకాశం సద్వినియోగించుకోవాలని తెలిపారు.అలాగే ఈ సమావేశంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియన్ సుప్రభాత్ టౌన్ షిప్ యూనిట్ అధ్యక్షులు బంగారి రాజయ్య గారు ఈ నెల 11న రవీంద్ర భారతిలో జరుగుతున్న సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో అధిక సంఖ్యలో వయోధికులు పాల్గొని సమావేశం ను విజయవంతం చేయాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్, ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య, కంచె బీరయ్య, రాజనర్సు,కొట్టె మల్లయ్య, ఏ.ప్రభాకర్, రఫిక్, ఎం. సత్యనారాయణ, ప్రతాప్




సింగ్, సర్జిత్ సింగ్, చుక్కల నర్సయ్య,అరుల్ కుమార్, బాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పాల్గొన్నారు.



## ప్రమాదాల నిర్మూలనకు వన్ టౌన్ పోలీసుల చర్యలు

**గోదావరిఖని, డిసెంబర్ 6, (వెలుతురు):** గోదావరిఖని వన్ టౌన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు నిర్మూలిం చడం కోసం గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు నడుం బిగించారు. ముఖ్యంగా రాజీవ్ రహదారి పైన జరుగుతున్న రోడ్, ప్రమాదాలను, కంట్రోల్ చేయడం కోసం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది, ముఖ్యంగా లైటింగ్ స్పీడ్ బ్రేకర్ లారీ చేయడం స్టాపర్ సరైన్ చేయడం సిగ్నల్స్ పెట్టడం రేడియం స్టిక్కర్లు అంటించడం వంటి కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. అందులో భాగంగా వన్, టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి, ఆధ్వర్యంలో శుక్రవారం, గోదావరిఖని బస్టాండ్ నుండి మంతిని కి వెళ్లే రూట్ లో మిలీనియం కోటర్స్ దగ్గర ఉన్న జంక్షన్ దగ్గర స్పీడ్ బ్రేకర్స్ స్టాపర్స్ లైటింగ్ అరెంజ్ చేయడం జరిగింది సహకరించిన హెచ్ కె ఆర్ అతడి వారిని అభినందిస్తూ ఎవరైతే రోడ్డు యూజర్స్ ఉన్నారు అట్టి సిగ్నల్స్ ను పాటిస్తూ స్టాపర్చుని చోట నెమ్మదిగా వెళుతూ ఎటువంటి ఆక్సిడెంట్లకు లోన్ కాకుండా మీ గమ్యాన్ని చేరుకోవాలని ఆయన కోరారు.



## కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు...

**కరీంనగర్, వెలుతురు, డిసెంబర్ 06:** భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,న్యాయ కోవిదులు , ఆర్థిక వేత్త, అంటరానితనం, వివక్షపై పోరాటం చేసిన యోధుడు, రాజనీతిజ్ఞుడు, దళిత బహుజన వర్గాల ఆరాధ్యుడు, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని శుక్రవారం రోజున 1వ డివిజన్ తీగల గుట్టపల్లి కార్యాలయంలో కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాస్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ ఔన్నత్వాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన రాజనీతిజ్ఞుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. నేటి యువత అంబేద్కర్ చూపిన బాటలో నడవాలని, ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు కొనసాగాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో కవ్వంపల్లి రవీందర్, ఉపేందర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు వినోద్, గాండ్ల నరేష్, కొలగాని సతీష్, నెరమట్ల మధు, అరవింద్, సుధాకర్, సంజీవ్, సత్యం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా రవాణా చేస్తున్న 25 క్వింటాళ్ళ పిడిఎస్ రైస్ పట్టుకున్న పెద్దపల్లి టాస్క్ ఫోర్స్ పోలీసులు

**గోదావరిఖని, డిసెంబర్ 6, (వెలుతురు):** రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోదావరిఖని నుండి పిడియస్ రైస్ అక్రమ రవాణా చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు పెద్దపల్లి టాస్క్ ఫోర్సు సిఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో, ఎస్ఐ రాజేష్, టాస్క్ ఫోర్సు సిబ్బంది నిన్న రాత్రి సమయం లో గంగా నగర్ వద్ద గోదావరిఖని నుండి వస్తున్క టాటా ఏసీ ట్రాలీ నెంబర్ ఏపీ, 15 టి ఏ, 8728 లో అక్రమంగా తరలిస్తున్న 25



క్వింటల్ల పిడిఎస్ రైస్ ని పట్టుకోవడం జరిగింది . పట్టుకున్న నిందితున్ని పిడిఎస్ రైస్ ని ఎక్కడికి తీసుకెళుతున్నావు అని విచారించగా మహారాష్ట్రకు తీసుకెళుతున్నానని నిందితుడు తెలిపినాడు. నిందితుడి వివరాలు ధింగ్లనంజిడప్ప దర్శన్, పిడిఎస్ రైస్ 25 క్వింటాళ్ళు, స్వాధీనం చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం స్వాదినపరుచుకున్న 25 క్వింటాళ్ల పిడిఎస్ రైస్, టాటా ఏసీ ట్రాలీ ఆటోను, నిందితుడిని గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది.

## అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన ఏఐటీయూసీ, నాయకులు

**గోదావరిఖని, డిసెంబర్ 6, (వెలుతురు):** ఎఐటియుసి కేంద్ర కమిటీ సమావేశంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన సెంట్రల్ నాయకులు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా సింగరేణి ఆర్జీ త్రీ ఏరియా లోని సెంటినరీ కాలనీ లో



సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి, కేంద్ర కమిటీ సమావేశం ఆర్జీ త్రీ బ్రాంచి ఆఫీస్ కే.ఎల్.మహేంద్ర, భవన్,లో ఏర్పాటు చేసిన సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులువాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమిరాజు కుమార్, లు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగావారు అంబేద్కర్,దేశ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి.రావు, కే.సారయ్య, మడ్డి ఎల్లా గౌడ్, కందికట్ల వీరభద్రం, ముస్కె సమ్మయ్య తో పాటు కేంద్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## చలో ఎల్ బి నగర్



**గోదావరిఖని, డిసెంబర్ 6, (వెలుతురు):** కొత్త అశోక్ గౌడ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, రంగారెడ్డి కాంగ్రెస్ గ్యారంటీల గారడి - 6 అబద్ధాలు... 66 మోసాలు, కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలను ఎండగడుతూ బిజెపి భారీ బహిరంగ సభ.

07 డిసెంబర్ 2024, మధ్యాహ్నం 3 గం.లకు, సరూర్ నగర్ స్టేడియం (గ్రౌండ్స్), హైదరాబాద్.. ముఖ్య అతిథిగా బిజెపి జాతీయ అధ్యక్షులు, కేంద్ర వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ జగత్ ప్రకాష్ నడ్డా గారికి స్వాగతం-సుస్వాగతం. విశిష్ట అతిథులు శ్రీ జి కిషన్ రెడ్డి గారు, తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి,

మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు, మాజీ మంత్రివర్యులు శ్రీ ఈటల రాజేందర్ గారు మరియు పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులకు స్వాగతం-సుస్వాగతంఅబద్ధపు గ్యారంటీలు, హామీలతో ప్రజలకు వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీద్దాం బిజెపి బహిరంగ సభకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, నిరుద్యోగ యువత, మహిళలు, రైతులు, కార్మికులు పెద్దఎత్తున తరలి వెళదాము





### 420 హామీలిచ్చి నెరవేర్చకుండా

# కాంగ్రెస్ 420 పార్టీగా మారింది...

- ప్రజా పాలన అంటే 6గ్యారెంటీలు, హామీలు అమలు చేయకపోవడమేనా..?
- కాంగ్రెస్ ఏడాదిపాలనలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది..
- ప్రజా వ్యతిరేకత కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ విజయోత్సవాల పేరిట డ్రామాలు చేస్తుంది..
- చొప్పదండి పోరుబాట సభలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు..

**చొప్పదండి వెలుతురు డిసెంబర్ 06:** రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలిచ్చిందని, ఏడాదైనా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమై కాంగ్రెస్ " 420 " పార్టీగా నిలిచిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటుగా విమర్శించారు. బిజెపి పోరుబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున చొప్పదండి పట్టణంలో భారీ వాహన ర్యాలీ, సభ జరిగింది. . ఇట్టి కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ ఏడాది ప్రజాపాలన ఫెయిలయిందన్నారు. ప్రజా పాలన అంటే కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలు, హామీలు , 6 గ్యారంటీలు అమలు చేయకపోవడమేనా అని ప్రశ్నించారు. ఏడాదిలో కాంగ్రెస్ ఏం సాధించిందేమిలేదని, అయినా డొల్ల ప్రచారంచేసుకుంటుందని ,విజయోత్సవాలు సంబరాలు చేసుకోవడానికి సిగ్గుండాలన్నారు. కాంగ్రెస్ సర్కార్ విజయోత్సవ సంబరాలు ప్రజాధనం దుర్వినియోగం చేసినందుకా..?

80వేల కోట్లు అప్పులు తెచ్చినందుకా..?

6 గ్యారెంటీల పేరుతో మోసం చేసినందుకా! ఆడబిడ్డలకురూ .2500 ఇచ్చినందుకా..?

నిరుద్యోగులకు భృతి 4016 ఇచ్చినందుగా .? రైతు భరోసా ఎగ్గొట్టినందుకా..?

రైతులందరికీ రుణ మాఫీ చేసినందుకా..? పేదలకు ఇళ్ల స్థలాలు .. గృహ నిర్మాణానికి ఐదు లక్షలు ఇచ్చినందుకా..? ఇవన్నీ కాంగ్రెస్ ఇచ్చిన హామీలే... ఇవన్నీ నెరవేర్చామని సంబరాలు చేసుకుంటుందో సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ కోకోల్లల హామీల్లో ఏ వర్గాన్ని ఆదుకున్నదో ముందు సమాధానం చెప్పి విజయోత్సవ వేడుకలు చేసుకుంటే బాగుంటుందని ఎద్దేవా చేశారు. అధికారం కట్టబెట్టినందుకు ప్రజానీకాన్ని ఏడిపిస్తున్నారని, అందలమెక్కి.. రాష్ట్రాన్ని ఆగం చేస్తుండ్రని, రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారన్నారు.కాంగ్రెస్ అధికారం కోసం ప్రజలను మోసం చేసి గద్దెనెక్కారని, 6 గ్యారెంటీలు, 420 హామీలిచ్చి ఏ ఒక్కటి అమలు చేయకుండా ఏడాది కాలం వెల్లదీసి

గొప్పలు చెప్పుకోవడానికి మళ్లీ ప్రజాధనాన్ని దుర్వినియం చేస్తూ వేడుకలు చేసుకోవడం సిగ్గు చేటన్నారు. ఎన్నికల్లో గెలుపు ఆరాటం తప్ప మరో ఆలోచన లేకుండా నోటికొచ్చిన హామీలిచ్చారని, వాటిని నెరవేర్చలేక నేడు కాంగ్రెస్ కుంటిసాకులు చెబుతుందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని తెలిసి కూడా , రాష్ట్ర అర్థిక స్థితిగతులపై అవగాహన ఉండి కూడా ఇష్టారాజ్యంగా అడ్డగోలుగా హామీలిచ్చారని, 100 రోజుల్లో ఆరు గ్యారెంటీల హామీని అమలు చేస్తామని ఏడాదైనా ఏ ఒక్క గ్యారంటీని సక్రమంగా పూర్తి చేయకుండా, మళ్లీ తామేదో చేసినట్లు సంబురాలంటూ ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఒక్క వర్గానికి కూడా న్యాయం చేయలేకపోయిందని ఆరోపించారు. ముఖ్యంగా రైతులకు రైతు భరోసా రూ.7500లను ఎగ్గొట్టిందన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని చెప్పి నేడు ఆ విషయంపై ఊసే ఎత్తడం లేదన్నారు. ఇక విద్యార్థినిలకు, యువతులకు స్కూటీలు ఇస్తామని ఆశ చూపి ఓట్లు దండుకొని ఇప్పుడు ఆ మాట గుర్తు లేనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రూ.500 గ్యాస్ ఇస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ ఎంతమందికి ఇస్తుందో చెప్పాలన్నారు. ఉచిత కరెంటు, గ్యాస్ కోసం ఆడబిడ్డలు సంబంధిత కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారని చెప్పారు. ఇక నిరుద్యోగ యువత కోసం నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిమోసం చేశారన్నారు.

వృద్ధాప్య,ఒంటరి మహిళా, వికలాంగుల పింఛన్లను పెంచుతామని మోసం చేసిందన్నారు. అలాగే రైతులను నిలువునా మోసం చేసిందన్నారు. రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేయడంతో పాటు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి.. కొంతమందికే రుణమాఫీ చేసిందన్నారు. రుణమాఫీ కాలేదని రైతులు బ్యాంకుల చుట్టు తిరుగుతున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ అని చెప్పి.. అధికారంలోకి వచ్చాక సన్నాలకే బోనస్ అంటూ రైతాంగాన్ని మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ప్రజల తరఫున ప్రభుత్వాన్ని బిజెపి ప్రశ్నిస్తూనే ఉంటుందన్నారు. కాంగ్రెస్ నయ వంచన పాలన, మోసంపై ప్రజలు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని, ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ పేర్యా శ్రావణ్ కుమార్ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి భక్తుల లక్ష్మీనారాయణ తాళ్లపల్లి శ్రీనివాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ యాదవ్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కార్యదర్శులు చేపూరి సత్యం కోశాధికారి వైద్య రామానుజన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్ రెడ్డి దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వినయ్ సాగర్ మల్యాల మరియు చొప్పదండి కౌన్సిలర్లు శ్రావణ్ మండల అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ సుదర్శన్ రెడ్డి రవీందర్ రెడ్డి స్కూల్ అశోక్ మరియు వివిధ మోర్చాల అధ్యక్షులు జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# "విద్యార్థులు, యువత పొగాకు ఉత్పత్తులకు బానిస కావొద్దు"

### - అదనపు కలెక్టర్ ముకుంద రెడ్డి



**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 06:** శుక్రవారం ఉదయం 11:00 గంటలకు, జాతీయ పొగాకు నియంత్రణ సమీక్షా సమావేశము హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ ముకుంద రెడ్డి గారి అధ్యక్షతన జరిగినది.

జిల్లాలోని అన్ని పాఠశాలలు మరియు కళాశాలలో విద్యార్థులకు పొగాకు, మరియు పొగాకు ఉత్పత్తులపై అవగాహన కల్పించి, వాటి ద్వారా కలిగే అనర్థాలను వివరించి, విద్యార్థులు ఈ దురలవాట్లకు బానిసలు కాకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

జిల్లా విద్యాశాఖ అధికారి మరియు జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో, కళాశాలలో ఈ చట్టంపై అవగాహన విధిగా కల్పించాలని, విద్యార్థులలో మార్పు తీసుకురావాలని ఆదేశించినారు.

అన్ని విద్యాసంస్థలను పొగాకు రహిత సంస్థలుగా మార్పు చెందుటకు కృషి చేయాలని సూచించినారు.

పొగాకు మరియు పొగాకు ఉత్పత్తులపై విరివిగా వివిధ మాధ్యమాల ద్వారా ప్రచారం చేయాలని, ప్రతిరోజు ప్రార్థన సమయంలో గుర్తు చేయాలని, పొగాకు ఉత్పత్తుల ద్వారా జరిగే అనర్ధాలను బ్లాక్ బోర్డుపై సూక్తులు, నీతి వాక్యాలు ఉపాధ్యాయులు వ్రాయాలని, చిత్రాలు, చార్టుల ద్వారా ప్రదర్శించాలని, విద్యార్థులకు వకృత్వ మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించాలని సూచించినారు.

జిహెచ్ఎంసి అధికారులు పొగాకు విక్రేతలకు, తగు సూచనలు ఆదేశాలు జారీ చేయాలన్నారు

విద్యా సంస్థలకు 100 గజాల దూరంలో పొగాకు మరియు పొగాకు ఉత్పత్తులు విక్రయించడం నిషేధించాలని అన్నారు.

పొగాకు మరియు పొగాకు ఉత్పత్తుల వాడకము వలన విద్యార్థులలో మానసిక సమస్యలు ఉత్పన్నమవుతాయని, ఏకాగ్రత లోపిస్తుందని, ఆకలి మందగిస్తుందని, వివిధ ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని, తల్లిదండ్రులు విద్యార్థుల యొక్క ప్రవర్తనను గమనించి వెంటనే చర్యలు చేపట్టాలని, అవసరమైనచో డాక్టర్ వద్ద చికిత్స పొందాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె.వెంకటి అన్నారు.

ఈ జిల్లా సమన్వయ సమీక్ష సమావేశంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆశ్రిత రెడ్డి కార్యక్రమ నిర్వహణను వివరించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అదనపు అధికారి బి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డి. వడ్డేన్న జిహెచ్ఎంసి ముఖ్య వైద్యాధికారి డాక్టర్. పద్మజ, పోలీస్ ఇన్స్పెక్టర్ జి.ఎస్.డానియల్, సెక్టోరియల్ ఆఫీసర్ ఖనీజ్ ఫాతిమా పాల్గొనారు.



## కొత్తపేటలో కంఠమహేశ్వరస్వామి విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవం

**రంగారెడ్డి జిల్లా వెలుతురు డిసెంబర్ 06:** కొత్తపేట గ్రామ గౌడ కులస్తుల కుల దైవమైన శ్రీశ్రీశ్రీ సురమాంబ సమేత కంఠమహేశ్వర స్వామి గార్ల నూతనంగా నిర్మించిన దేవాలయం నందు శుక్రవారం రోజున విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమములు బ్రహ్మశ్రీ రావిరాల పరమేశ్వర శాస్త్రి గారి ఆచార్యత్వంలో ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా శుక్రవారం రోజున ఉదయం వేద స్వస్తి, బింబశుద్ధి, భూత బలి, యాగశాల ప్రవేశం, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్య స్థాపన, యంత్రమార్జనలు, రిత్వికరణ, దీక్షాధారణ, అఖండ స్థాపన తదితర పూజల అనంతరం మంత్రపుష్పము, భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. నూతనంగా నిర్మించిన దేవాలయం ముందు శ్రీశ్రీశ్రీ సురమాంబ సమేత కంఠ మహేశ్వర స్వామి వాళ్ళతో పాటుగా శ్రీ గణపతి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నంది వాహనము, బలిపీఠం, శ్రీ వనమైసమ్మ దేవి, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి శిఖర ప్రతిష్ఠాపన మహోత్సవం కూడా జరుగుతుందని కొత్తపేట గ్రామ పెద్దలు తెలియజేశారు. శుక్రవారం రోజున ప్రారంభమైన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు డిసెంబర్ 9వ తేదీ సోమవారం వడి బియ్యం మరియు బోనాల సమర్పణతో ముగుస్తుందని తెలియజేశారు. కావున భక్తులందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని తెలియజేశారు.



## అంబేద్కర్‌కు ఘన నివాళులు

**హైదరాబాద్ వెలుతురు డిసెంబర్ 06:** శుక్రవారం రోజున శ్రీ. డాక్టర్ బాబా సాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్లో షంషీర్బాగ్ బస్తీలో డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావు అంబేద్కర్ గారికి నివాళులు అర్పించడం జరిగింది ప్రపంచంలో అతి పెద్దదైన రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావు అంబేద్కర్ గారి మేధాశక్తి మరియు ఆయన ఆలోచన బడుగు బలహీన వర్గాల వారి కోసం ఆయన చూపించిన తపన చరిత్రలో ఎప్పటికీ కూడా చిరస్మరణీయమని మన దేశం ఇంతలా అభివృద్ధి చెందడానికిఆయన యొక్క ముందు చూపు ముఖ్యంగా అన్ని రంగాలు అన్ని వర్గాల వారిని గుర్తించి వారిని ముందర తీసుకువెళ్లే విధంగా ఆయన రచించిన రాజ్యాంగమే శుక్రవారం రోజున ప్రపంచంలో ఉన్న అన్ని దేశాల్లో భారతదేశాన్ని ముందర నిలబెట్టిందని ఎంతో కష్టాలు పడి ఆయన భారిస్టర్‌గా చదివి ఆయన యొక్క దూరదృష్టితో శుక్రవారం రోజున ప్రపంచ దేశాలలో మనకు గుర్తింపు తెచ్చిన అంబేద్కర్ గారికి ఎప్పుడు కూడా మనం గుర్తుంచుకోవాలని మన భావితరాలకుఅంబేద్కర్ ఔన్నత్యాన్ని తెలియజేయాలని కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ చెప్పారు, ఈ యొక్క కార్యక్రమంలో బస్తీ అధ్యక్షులు నాగరాజు, స్థానికులు కిరణ్ కుమార్, మహేష్, శ్రీరాములు, అశోక్, నాగేష్, కాంగ్రెస్ సీనియర్ లీడర్స్ జి.రామన్ గౌడ్, ప్రియా జస్వల్, సంజీవరెడ్డి, రమేష్, సందీప్, నదీమ్, శేఖర్, హితేష్, ఆదర్శ్, తదితరులుపాల్గొనడం జరిగింది.

## నేడు వికారాబాద్‌కు పట్నం నరేందర్ రెడ్డిని తరలించనున్న పోలీసులు

**హైదరాబాద్, డిసెంబర్ 6(వెలుతురు):** వికారాబాద్ జిల్లాలోని లగచర్ల దాడి కేసులో ఏ-1 నిందితుడిగా ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డిని కొడంగల్ కోర్టు పోలీస్ కస్టడీకి అనుమతించింది. నరేందర్ రెడ్డిని తమ కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం నరేందర్ రెడ్డిని రెండు రోజుల పాటు పోలీస్ కస్టడీకి అనుమతించింది. ఆయన ప్రస్తుతం చర్లపల్లి జైల్లో ఉన్నారు. అతనిని రేపు చర్లపల్లి జైలు నుంచి వికారాబాద్‌కు తరలిస్తారు. రెండు రోజుల పాటు అక్కడ ప్రశ్నిస్తారు.

### వాక్ ఇన్ ఇంటర్వ్యూ పద్ధతిలో (32)

## మెడికల్ ఆఫీసర్ల నియామకము"

### జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి : డాక్టర్ జె. వెంకటి.

**హైదరాబాద్, వెలుతురు:** జిల్లాలో బస్తీ ధవాఖానాలలో తాత్కాలికంగా, కాంట్రాక్టు పద్ధతిలో ఎం.బీ. బీ.ఎస్ డిగ్రీతో తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్లో నమోదయిన, అర్హత గల అభ్యర్థులు వాక్ ఇన్ ఇంటర్వ్యూ కు తేదీ 09-12-2024న ఉ: 10:30నుండి మధ్యాహ్నము 1:00గంట వరకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయము, 4వ అంతస్తు, జి. హెచ్.ఎం.సి భవనము, ప్యాట్ని సెంటర్ సికింద్రాబాద్ లో హాజరు కాగలరు. దరఖాస్తు ఫారం మరియు ఇతర వివరములకు జిల్లా అధికారిక వెబ్సైట్ website:www.hyderabad.telangana.gov.in నందు పొందగలరు.



# నమాజ్‌తో మార్పు!

**ఇస్లాం సందేశం**


ఖలీఫా ఉమర్ ఫారూఖ్ పరిపాలనా కాలమది. ఒక యువతి రోజూ నమాజు కోసం మదీనా నగరంలోని ప్రవక్త పేరుతో ఉన్న మసీదుకు వెళ్తూ ఉండేది. దారిలో ఆ అమ్మాయి కోసం రోజూ ఓ యువకుడు కాపు కాసేవాడు. అతడి చూపులు అమ్మాయిని ఇబ్బందిపెట్టేవి. ఓ రోజు ఈ పోకిరికి ఎలాగైనా బుద్ధి చెప్పాలని భావించిందామె. 'రోజూ నన్నెందుకిలా విసిగిస్తావు' అందా యువతి. 'నువ్వంటే నాకు ప్రాణం.. నీ కోసం ఏదైనా చేస్తాను.. నింగిలోని నమాజ్‌తో మార్పు!చుక్కలనైనా తీసుకొస్తాను' అన్నాడు. 'నేనంటే అంత ప్రేమా! నేను నీ సొంతం కావాలంటే ఓ షరతు' అంది. 'ఆనందంతో ఏంటది?' అన్నాడు. 'నలభై రోజుల పాటు ఖలీఫా ఉమర్ (రజి)తో నమాజు చేయి. అది చేయగలిగితే నేను నీ సొంతం' అని చెప్పి వెళ్లిపోయిందామె. మర్నాటి నుంచి ఖలీఫా ఉమర్ (రజి)తో నమాజులు చేయడం ప్రారంభించాడు. రోజులు గడుస్తున్నాయి. యువకుడిలో మార్పు మొదలైంది. నలభయ్యో రోజు.. నమాజు పూర్తి చేసుకొని ఆ యువకుడు ఇంటికి బయల్దేరాడు. దారిలో ఆ యువతి నిరీక్షించసాగింది. ఆమెవైపు చూడకుండా ముందుకు సాగిపోయాడతడు. అప్పుడా యువతి 'నీకిచ్చిన మాట కోసం నీ కోసం ఎదురు చూస్తున్నా' అని కేక వేసి అతణ్ని పిలిచింది. ఆ మాటలు విన్న యువకుడు 'నువ్వు నిశ్చింతగా ఉండు. ఖలీఫా ఉమర్ ఖురాన్ పారాయణం నన్ను పూర్తిగా మార్చేసింది. ఇప్పుడు నా మనసులో దైవ ప్రేమ తప్ప.. మరెవ్వరి ప్రేమకు చోటు లేదు' అని చెప్పి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. నిబద్ధతలతో చేసే నమాజు అల్లాహ్ ప్రేమను మనసులో నాటుతుంది. దానివల్ల మనసులోని కల్మషాలన్నీ దూరమవుతాయి. మనిషిలో ఏ మార్పూ రాలేదంటే.. మన నమాజులు మొక్కుబడిగా సాగుతున్నాయని అర్థం. వ్యాధి నయం అవ్వాలంటే.. ఔషధం తీసుకుంటే సరిపోదు.. వైద్యుడు సూచించిన పత్యం పాటించాలి. అలాగే ప్రవక్త (స) సూచించిన విధంగా నమాజు ఆచరించాలి..

# ప్రార్థనే ఊపిరి.. ప్రార్థన ఓ శక్తి..!

సర్వం కోల్పోయిన వారిని, నిస్సహాయులను బలపరుస్తాడు ఆ ఏసు క్రీస్తు. సర్వం కోల్పోయిన వ్యక్తి ఆలోచనా విధానం ఎలా ఉంటుంది? తాను బ్రతికి ఉండటం వృధా అనుకుంటాడు. ఆ బాధనుండి విముక్తి అయ్యేందుకు తనకుతానే మరణశాసనాన్ని రాసుకునే వారు ఎందరో ఉన్నారు. కానీ వీటన్నింటినుండి తప్పించే దేవుడు ఉన్నాడని గ్రహించలేరు. ఒక నిస్సహాయ స్థితి దేవుడి వైపుకు తిప్పగలదు. ఆయనపై ఆధారపడేలా చేస్తుంది. దేవుడి శక్తి ఏమిటో ఆ స్థితిలో ఉన్నప్పుడు మాత్రమే అర్థం అవుతుంది. అందుకేనేమో తనకుతానుగా ఎలాంటి విమోచనా పొందలేని వ్యక్తి దయనీయ స్థితిని చూసిన దేవుడు తన ఒక్కడైన క్రీస్తును పంపేందుకు వెనుకంజ వేయలేదు. తన స్వరూపంలో ఉన్న మానవుడిని ఉన్నత స్థితిలో ఉంచేందుకు క్రీస్తు హీనస్థితిని అనుభవించాడు. తన ముఖంపై ఉమ్మివేసేవారిని ఆయన ఉరిమి చూడలేదు. చెంపపై కొట్టేవారిని ఎందుకు కొడుతున్నావని ప్రశ్నించలేదు. ఆలాంటి వారిని మరింతగా ప్రేమించాడు. తన రాజ్యంలో చేర్చుకునేందుకు ఇష్టపడ్డాడు.

### క్రైస్తవునికి ప్రతిదినం ప్రార్థనే

నిజ క్రైస్తవునికి ప్రతిదినం ప్రార్థనే ఊపిరిలాంటిది... ఒక భక్తుడు "నేను ఉదయం పూట ప్రార్థించని దినమున తల గొరిగించుకున్న సంసోను వలె ఉంటాను అన్నాడు.



పరి.పౌలు మనము సంపూర్ణ భక్తి, మాన్యత కలిగి, నెమ్మదిగాను సుఖముగాను బ్రతికే నిమిత్తం అన్నిటికంటే ముఖ్యంగా మనుషులందరి కోసం, రాజులు, అధికారులకోసం విజ్ఞాపనలు, ప్రార్థనలు యాచనలను, కృతజ్ఞతా స్తుతులను చేయవలెను;(1.తిమోతి 2:1,2) అని రాసెను. ఈ భూమి పాపంతో భారమైనప్పటికీ ఇంకా వేడితో దహించకుండా ఉండేందుకు పరిశుద్ధుల ప్రార్థనలే కారణం. ప్రార్థన ఒక గొప్ప ఆధిక్యత, ఆయుధం, శక్తి, మార్గం. నీతిమంతుల ప్రార్థన బహుబలమైనది. అబ్రహాం, మోషే, ఏలియా, హన్నా, ఏస్తేరు మన ప్రభుయేసు ప్రార్థనలు పరిస్థితులనే మార్చాయి. పశ్చాత్తాప ప్రార్థన రక్షించును. స్వస్థపరుచును. యుద్దములు మాన్పును, సువార్త ద్వారములు తెరుచును. ప్రసవ వేదనతో కూడిన కన్నీటి మొర త్వరగా పరము చేర్చును. ఆత్మ ద్వారం తెరిచేది ప్రార్థనయే.

### ఆచారమే తపస్సు..?

ఆచారం అంటే తెలియని వారుండరు. ఆచారం అనే పద్ధతి ఇక ఏ విషయంలోనూ, పద్ధతిలోనూ ఉండదు. ఆచారం అంటే.. సంప్రదాయమని చెప్తుంటారు పెద్దలు. పెద్దల మాట ప్రకారం వస్తే.. నేటి తరుణంలో ఆచారం అనే మాట లేకుండా పోతుంది. అందుకు కారణం... దాని పరమార్థాన్ని తెలుసుకోకుండా ఉండడమేనంటున్నారు పండితులు. మరి ఆచారం అంటే ఏంటో ఓసారి తెలుసుకుందాం.. ఆచారం ప్రథమ ధర్మం. అది వేదోక్తమైతే మరీ శ్రేష్ఠం. ఆచారం వలన ఆయువు, సత్సంతతి, అక్షయ్యమైన అన్నం ప్రాప్తిస్తాయి. ఆచారం పరమ ధర్మం. కళ్యాణకారకం. ఆచారం వలన ఇహపరసౌఖ్యం లభిస్తుంది. అజ్ఞానాంధకారంలో కొట్టుమిట్టుడే మోహితాత్ములకు ధర్మం దీపతుల్యం, ముక్తి మార్గ ప్రదర్శకం. ఆచారం వలన కర్మాచరణమూ, దాని వలన జ్ఞానప్రాప్తి కలుగుతుంది.

అన్నీ ధర్మాలకంటే ఆచారం శ్రేష్ఠం. అదే తపస్సు. అదే జ్ఞానం. దానివలన సర్వం సిద్ధిస్తుంది. శాస్త్రీయమని, లౌకికమని ఆచారం రెండు విధాలున్నాయి. ఆ రెండూ అనుషింపదగ్గవే. వానిని విడువరాదు. గ్రామ ధర్మాలను, జాతి ధర్మాలను, కుల ధర్మాలను విధిగా పాటించాలి. వాటిని ఉల్లంఘించరాదు. ధర్మ విపర్జితమైన అర్ధకామాలు అనర్ధదాయకాలు. సదాచార సంపన్నునకే చతుర్విధ పురుషార్థ సంసిద్ధి.



# ఆధ్యాత్మికత.. ఒక కళా రూపం!

ఎప్పుడైనా ఒక ప్రశ్నకు సమాధానం దొరికితే లేదా మనసు సమాధాన పడితే తృప్తి కలుగుతుంది. అలా మన ప్రశ్నలన్నింటికి సమాధానం దొరికాక ప్రశ్నలే లేని స్థితిలో మిగిలేది తృప్తి మాత్రమే. ఆ తృప్తే బ్రహ్మానందం. తియ్యగా ఉంటుంది అన్నంత మాత్రాన తీపి రుచి అర్థం కాదు. తీపి తిని చూడాలి. అలాగే సాధన చేసి బ్రహ్మానందాన్ని అనుభవించాలి.

**తానెవరన్న ప్రశ్నతో మొదలు పెట్టి ఈ జీవులు, సృష్టి అంటూ ఆలోచనలు సాగిస్తుంటాడు. అన్నింటికీ సమాధానాలు వెతుక్కుంటూ సృష్టిలోని అందాలన్నింటిని అనుభవిస్తాడు. పూల గుసగుసలు, గాలి పాడే పాట వినగలిగే స్థితికి చేరుకుంటాడు. ఈ మొత్తం సృష్టిని ఒక విచిత్రమైన, అద్భుతమైన కళారూపంగా దర్శించుకుంటాడు.**

ఆధ్యాత్మికత అనగానే దేవుడిని నమ్మటం అనుకుంటారు. నాస్తికులమని అనేవారు దేవుడు లేడని వాదిస్తూ ఆధ్యాత్మికత వ్యర్థం అంటుంటారు. అసలు ఆధ్యాత్మికతకి దేవుడున్నాడా లేడా అనే వాదానికి సంబంధం లేదు. ఆధ్యాత్మికత అనేది ఈ విషయాలకు చాలా అతీతమైంది. ఆధ్యాత్మికత ఒక కళ వంటిది. కళ ఒక శారీరక మానసిక కౌశలం. కళ మనలోపలి అంశం. సాధన ద్వారా కళ మెరుగుపడి ఔన్నత్యాన్ని పొందుతుంది. కళ ద్వారా భావనాత్మక ఆనందం పుడుతుంది. కళ ఒక ఆనందపు గని. ఆనందించడానికి ఉపయోగపడే పరికరం లాంటిది. కళ పరమావధి ఆనందం. తనలోపల ఉన్న ఒక ప్రత్యేకమైన నైపుణ్యాన్ని గుర్తించి, దాన్ని శాస్త్రబద్ధంగా అభ్యసించి, నిరంతరం సాధన చేసి అంచెలంచెలుగా పైకి ఎదుగుతూ ఔన్నత్యాన్ని అందుకొని మనిషి కళాకారుడుగా పరిణతి చెందుతాడు. కళాకారుడు గొప్ప వాడు కావలంటే తాను సాధన చేస్తున్న కళను లోతుగా తాను ఆనందిస్తూ, అదే కళ ద్వారా ఇతరులకు ఆనందాన్ని పంచాలి. ఒక సంగీతకారుడు తాను పాడుతూ ఏవో దివ్యలోకాల్లో విహరిస్తున్నట్టుగా కనిపిస్తాడు. ఆ పాట వినేవాళ్లు కూడా తప్పకుండా ఆనందిస్తారు. కాస్తోకూస్తో ప్రవేశం ఉన్నవారైతే అతని తాదాత్మ్యతలోని గాఢతను కూడా అర్థం చేసుకోగలుగుతారు కూడా. ఆధ్యాత్మికత కూడా అలాంటిదే. కళను సాధన చేసినట్టుగానే ఆధ్యాత్మికతను కూడా సాధన చెయ్యాలి. మన అందరిలోనూ ఆధ్యాత్మికత ఏదో ఒక మూల ఉండే ఉంటుంది. అది పూర్తిస్థాయిలో వికసించి మన ఆనందానికి కారణం కావాలంటే నిరంతర సాధన చెయ్యడం అవసరం. అప్పుడే అందులోని పూర్తి ఆనందాన్ని మనం ఆస్వాదించగలం.

### భక్తి ఆధ్యాత్మికత

భక్తి అనేది ఒక భావోద్వేగం. అపారమైన గౌరవం. అనిర్వచనీయమైన ప్రేమ, త్యాగ శీలతవంటి రకరకాల భావోద్వేగాల మేళవింపును భక్తిగా చెప్పుకోవచ్చు. డబ్బు, సమయం లెక్కచేయని ఒక సమ్మోహన స్థితి. ఇలాంటి భావోద్వేగాన్ని ఎవరి మీద చూపగలం?! అలాంటి భావోద్వేగాలను వ్యక్తపరచడానికి మనకు ఏదో ఒక సాధనం కావాలి. ఎవరినైనా పూజించాలి. సేవించాలి. తరించాలి. మన చుట్టూ ఉన్న మనుషుల పైన అలాంటి అనిర్వచనీయమైన భావోద్వేగాలను చూపలేం. ఎందుకంటే వారిలో లోపాలన్నీ మనకి తెలుస్తూ ఉంటాయి. అందుకే పురాణ పురుషులను, అరూప్య భావనలను ఆదర్శ మూర్తులుగా చిత్రీకరించుకొని, భావించుకొని వాళ్ల విగ్రహాలు, పటాలను పూజిస్తూ భక్తిని ప్రదర్శిస్తాము. భక్తిలో సంతోషం ఉంది. భక్తి అనే భావోద్వేగం కలిగినపుడు దాన్ని బయటకు ప్రదర్శించినప్పుడు మాత్రమే దానివల్ల సంతోషం కలుగుతుంది. అయితే నిరంతరం భక్తిలో ఉండడం సాధ్యమైతే సంతోషం బానే ఉంటుంది. కానీ అది సాధ్యపడదు. దైనందిన జీవితాన్ని గడపడంలో మనం మరో భావోద్వేగంలోకి వెళ్లిపోతాం, అందువల్ల ఇక ఆ అనుభూతి దూరమై మరో రకమైన భావనలో పడిపోతాం.

### ఆధ్యాత్మికతకి సింహద్వారమే భక్తి

ఇది ఆధ్యాత్మికతలోకి మనతో ప్రయాణం చేయిస్తుంది. చాలా మంది భక్తిలో ఉంటుంటారు. కానీ తర్వాత స్థాయికి చేరుకోవడానికి ప్రయత్నించరు. అసలు తర్వాత స్థాయి ఉందన్న అవగాహన కూడా ఉండదు. భక్తి ద్వారా దొరుకుతున్న సంతోషమే చివరిదని భావిస్తారు. కొంత మందికి తర్వాత స్థాయి గురించి ఎరుక ఉన్నప్పటికీ ఇంతకంటే ముందుకు వెళ్తే ఏమౌతుందో, భార్యాపిల్లలకు దూరమైపోతామేమో అనే భయం ఒక మూలన ఉంటూ ఉంటుంది. తమ భక్తి ద్వారా చేసే పూజలు, వ్రతాల ద్వారా చాలా సంతోషంగా ఉన్నామని చెప్తుంటారు చాలామంది. కాని ఈ పయనం ఇక్కడితోనే ఆగకూడదు. తర్వాత స్థాయి ఏమిటి అనేది తెలుసుకోగలగాలి. ఆ స్థాయికి చేరగలగాలి. ఇంకొందరు ఆచారాన్నే భక్తిగా భావిస్తుంటారు. మడి, తడి, అంటూ పాటించడమే భక్తి అనే భ్రమలో ఉంటారు. కానీ అవి కేవలం బాహ్యపరమైన విషయాలే. ఒక నాట్యకళారూప ప్రదర్శన జరుగుతున్నప్పుడు ఆహార్యం, అలంకరణల వంటివి ఈ అంశాలు. కాగా నాట్యం భక్తి. అలంకరణలు గొప్పగా ఉండి, నాట్యం పేలవంగా ఉంటే ఉపయోగం ఉండదు. ఆచార సంప్రదాయలు కూడా అలాంటివే. ఆచార సంప్రదాయాలకంటే కూడా మనసులో ఉండే భక్తి భావన ముఖ్యం. దీనికి పనికి చవ్చే సాధానాల వంటివి మాత్రమే ఆచారసంప్రదాయాలు.

### బ్రహ్మానందానికి మార్గం...

ఇక ఆధ్యాత్మిక కళా సాధనకు వస్తే ప్రాణాయామం, ధ్యానం వంటి అనేక రకాల సాధానాలను ఉపయోగించి వ్యక్తి తనలోకి తాను చూసుకునే ప్రయత్నం చేస్తాడు. తన అంతరంగాన్ని ఆవిష్కరించుకుంటాడు. తానెవరన్న ప్రశ్నతో మొదలు పెట్టి ఈ జీవులు, సృష్టి అంటూ ఆలోచనలు సాగిస్తుంటాడు. అన్నింటికీ సమాధానాలు వెతుక్కుంటూ సృష్టిలోని అందాలన్నింటిని అనుభవిస్తాడు. పూల గుసగుసలు, గాలి పాడే పాట వినగలిగే స్థితికి చేరుకుంటాడు. ఈ మొత్తం సృష్టిని ఒక విచిత్రమైన, అద్భుతమైన కళారూపంగా దర్శించుకుంటాడు. సృష్టిలోని రహస్యాలను ఎరుకలోకి తెచ్చుకుంటాడు. చివరికి తనే సృష్టిగా.... సృష్టికర్తననే భావనని అనుభవంలోకి తెచ్చుకుంటాడు. మనసులో ఉత్పన్నమైన అనుమానాలకు సమాధానం వెతుక్కుని తృప్తి చెందే స్థితి... ఆ తర్వాత ఆలోచనలే రాని స్థితికి వెళతాడు. అంతా అర్థమైతే ఇక మిగిలేది ఆనందమే.

ఎప్పుడైనా ఒక ప్రశ్నకు సమాధానం దొరికితే లేదా మనసు సమాధాన పడితే తృప్తి కలుగుతుంది. అలా మన ప్రశ్నలన్నింటికి సమాధానం దొరికాక ప్రశ్నలే లేని స్థితిలో మిగిలేది తృప్తి మాత్రమే. ఆ తృప్తే బ్రహ్మానందం. తియ్యగా ఉంటుంది అన్నంత మాత్రాన తీపి రుచి అర్థం కాదు. తీపి తిని చూడాలి. అలాగే సాధన చేసి బ్రహ్మానందాన్ని అనుభవించాలి. సాధన చేసి అటువంటి అనుభవాన్ని పొందిన వ్యక్తి ప్రాపంచిక విషయాల్లో ఉంటున్నప్పటికీ వాటికి అతీతంగా నిరంతరం ఆనందంలో ఉండడం సాధ్యపడుతుంది. ప్రపంచానికి సంబంధించిన దిగులు పెద్దగా బాధించదు. ప్రశాంత వదనుడై సృష్టి ఆటని గమనిస్తుంటాడు తరగని చిరునవ్వుతో!

# నిజమైన భక్తుడు

ఒక పర్యాయం నారదుడు 'ఓం నమోనారాయణాయ' అని నారా యణ నామజపం చేసుకుంటూ తన వాయిద్యమైన మహతి మీటు తూ, పాటలు పాడుతూ వైకుంఠంలో ప్రవేశించాడు. తన గాన మాధు ర్యా నికీ,తన భక్తికీ, నారాయణమూర్తి పరవసించి, ఆనందించి మెచ్చు కో వాలని , తనంత గొప్ప భక్తుడు మరెవ్వరూ లేరనీ కాస్తంత గర్వం మనస్సులో ప్రవేసించగా నారాయణుని దర్శించుకున్నాడు.

భగవంతుని స్థానం భక్తుల హృదయమే కనుక నారదుని మనస్సు లో ప్రవేసించిన ఆ రాకాసి ఐన గర్వాన్ని రూపుమాప తలంచి శ్రీమ న్నా రాయణుడు " నారదా! నీ అంత భక్తుడు ఎక్కడా లేనేలేడు.నీవు నా కోసం ఒకపని చేసిపెట్టాలి. భూలోకములో అందరికంటే గొప్ప భక్తు డెవరో తెలుసుకొని వచ్చి ,నాకు చెప్పు,నీవు గొప భక్తునివి గనుక నిజమైన భక్తుని నీవే బాగా తెలుసుకోగలవు." అని కోరాడు.



నారదుడు నారాయణుని ఆన శిరసావహించి భూలోకానికి బయలు దేరే ముందు "స్వామీ! భూలోకంలో ఎలాంటి వానిని నేను భక్తునిగా ఎన్ను కోవాలి? రాజునా, సేవకునా,మునినా,సన్యాసినా,పేదవానినా?" అని అడిగాడు.

శ్రీమన్నారాయణుడు ఇలా చెప్పాడు -' నారదా! ఎవరైతే పరిశుద్ధమైన హృదయం తో దైవనామాన్ని నిరంతరం స్మరిస్తూంటాడో అతనే నిజ మైన భక్తుడు. లోకసంబంధమైన వ్యవహారాలు ఎన్ని ఉన్నప్పటికీ లక్ష్యమును దైవంపై నిల్పుకోవాలి. మనస్సులో భగవంతుని రూపా న్నే ఉంచుకోవాలి. భగవన్నామాన్ని మరువరాదు.."అని వివరణ నిచ్చాడు.

అప్పుడు నారదుడు "స్వామీ! నేను నిరంతరం భగవన్నామాన్ని స్మరిస్తూనే ఉన్నాను కదా! మరి భూలోకంలో నాకంటే గొప్ప భక్తు డుంటాడా?దీనికోసం భూలోకం వెళ్లాలా? అని అడిగాడు.

నారదునిలో గర్వపు సోదరి అహంకారం కూడా చేరిపోయింది. 'నేనే అందరి కంటే గొప్ప భక్తుడను,' అని అనుకోవడమే పెద్ద అహంకారం. "నారదా!! భగవన్నామాన్ని జపించినంత మాత్రాన చాలదు. ఇలా నామ జపం చేసే భక్తులు లోకంలో ఇంటింటిలో ఉన్నారు, అడుగ డు క్కూ కనిపిస్తుంటారు. ఇది కాదు నిజమైన భక్తి. హృదయంలో ఆవిర్భవించిన ప్రేమను సర్వత్రా ప్రసరింపజేయాలి. మానవుడు భుజించిన ఆహారము పొట్టలో జీర్ణమై దాని సారం సర్వాంగాలకు రక్తం, ద్వారా సరఫరా ఐనట్లుగా, తాను హృదయములో స్మరించిన భగవన్నామం యొక్క దివ్య ప్రభావము కన్నులలో చేరాలి, చెవులలో చేరాలి, నాలుకపై చేరాలి, చేతులలో చేరాలి, పాదములలో చేరాలి. అన్ని అవయవాల్లో చేరిపోవాలి.

అప్పుడే మానవుడు నిజంగా భగవ న్నామమును స్మరించిన వాడౌతాడు. లేకపోతే అదంతా ఒక సాధారణ కార్యం మాత్రమే. జీర్ణమైన ఆహారముయొక్క సారము కన్నులలో చేరి నప్పుడు ఏమౌతుంది? ఎలాంటి ఆహారమో అలాంటి దృష్టి కల్గుతుం ది. అలాగే, హృదయంలో స్మరించిన భగవన్నామం యొక్ కప్ర భావం కన్నులలో చేరినప్పుడు దృష్టి పవిత్రమైనదిగా రూపొందుతుంది , నాలుక పై చేరినప్పుడు పవిత్రమైన పలుకులనే పలుకుతాము; చెవు లలో చేరినప్పుడు పవిత్రమైన విషయాలనే వింటాము; పాదములలో చేరి నప్పుడు పవిత్రమైన ప్రదేశాలకే నడుస్తాము; చేతులలో చేరిన ప్పుడు సార్థకమైన పనులనే ఆచరిస్తాము. ఈరీతిగా, తనసర్వాంగము లతోను పుణ్య కర్మల నాచరించేవాడే నిజమైన మానవుడు.




## ఓటీటీలోకి కంగావా..!

సూర్య హీరోగా శివ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కంగువా' ఫాంటసీ యాక్షన్ ఫిల్మ్‌గా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ చిత్రం ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. డిసెంబరు 8న ఈ మూవీ అమెజాన్ ప్రైమ్ వేదికగా అందుబాటులోకి రానుంది. ఈ మేరకు ప్రైమ్ వీడియో ఎక్స్ వేదికగా పోస్టర్‌ను పంచుకుంది. తెలుగుతోపాటు హిందీ, కన్నడ, తమిళం, మలయాళ భాషల్లో ఇది అందుబాటులో ఉండనున్నట్లు తెలుస్తోంది. విశాపటానీ కథానాయికగా నటించిన ఈ చిత్రంలో బాబీదేవోల్ విలన్‌గా కనిపించారు. ఫ్రాన్సిస్ (సూర్య) గోవాలో ఓ బౌంటీ హంటర్. పోలీసులు కూడా చేయలేని పనుల్ని చేసి, అందుకుగానూ వాళ్ల నుంచి డబ్బు తీసుకుంటూ కాలం గడుపుతుంటాడు. ఏంజెలా (దిశా పటానీ)దీ ఇదే పని. ఒకప్పుడు వీరిద్దరూ ప్రేమికులే. ఆ తర్వాత విడిపోయి ఎవరి దారులు వాళ్లు చూసుకుంటారు. ఫ్రాన్సిస్, తన స్నేహితుడు (యోగిబాబు)తో కలిసి ఓ బౌంటీ హంటింగ్ పనిపై ఉన్నప్పుడే జీటా అనే బాలుడిని కలుసుకుంటారు. ఫ్రాన్సిస్, జీటా కలుసుకోగానే ఇద్దరికీ ఏదో తెలియని సంబంధం ఉన్న భావన కలుగుతుంది. ఆ తర్వాత ఆ బాలుడి ప్రాణానికి ప్రమాదం ఉందని అర్థమవుతుంది. మరి జీటాని కాపాడటానికి ఫ్రాన్సిస్ ఎలాంటి సాహసాలు చేశాడు.






## రూమర్స్‌కు చెక్ పెట్టిన ఐశ్వర్య.. అభిషేక్

### ఒకే ఫ్రేమ్‌లో ఇద్దరు

బాలీవుడ్ స్టార్ జంట ఐశ్వర్య రాయ్, అభిషేక్ బచ్చన్ విడాకులు తీసుకోబోతున్నారంటూ గత కొంత కాలంగా వార్తలు హల్‌చల్ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే, ఈ వార్తలపై ఇద్దరూ ఎప్పుడూ బహిరంగంగా స్పందించలేదు. తాజాగా ఈ రూమర్స్‌కు చెక్ పెడుతూ ఐశ్వర్య అభిషేక్ జంట ఒకే ఫ్రేమ్‌లో దర్శనమిచ్చారు. వీరిద్దరూ కలిసి తాజాగా ఓ ఈవెంట్‌కు హాజరయ్యారు. ఇద్దరూ బ్లాక్ డ్రెస్‌లు ధరించి ఫొటోలకు ఫోజులిస్తూ సందడి చేశారు. ఐశ్వర్య తల్లి బృంద్య, అను రంజన్‌తో కలిసి ఈ స్టార్ జంట సెల్ఫీలు దిగారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. కాగా, ఐశ్వర్యరాయ్, అభిషేక్ బచ్చన్ జంట విడాకులు తీసుకోబోతున్నదంటూ ఇటీవల వార్తలు తెగ హల్‌చల్ చేస్తున్నాయి. అభిషేక్ నటి నిమ్రత్ కౌర్‌తో రిలేషన్‌లో ఉన్నాడని.. ఈ క్రమంలోనే ఐష్ నుంచి విడిపోనున్నట్లుగా బాలీవుడ్ కోడై కూస్తున్నది.

ఈ క్రమంలోనే ఏ పార్టీకి హాజరైనా బచ్చన్ ఫ్యామిలీ కుటుంబంతో సహా హాజరవుతున్నా.. ఐశ్వర్య మాత్రం కూతురు ఆరాధ్యతో కలిసి వేరుగా హాజరవడం ఈ వార్తలకు మరింత ఆజ్యంపోసినట్లయ్యింది. అలాగే, ఒక్కగానొక్క కూతురు ఆరాధ్య బర్త్ డే వేడుకలకు సైతం అభిషేక్ దూరంగా ఉన్నాడు. దీంతో ఈ జంట త్వరలో విడాకులు తీసుకోవడం ఖాయం అని అందరూ భావించారు. ఇంతలోనే ఇద్దరూ ఓ కార్యక్రమానికి హాజరై ఆ రూమర్స్‌కు చెక్ పెట్టారు.





## షారుఖ్‌ఖాన్ రికార్డు బద్దలుకొట్టిన అల్లుఅర్జున్

అల్లు అర్జున్ -సుకుమార్ కాంపౌండ్ నుంచి వచ్చిన మోస్ట్ ఎవెయిటెడ్ ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్. ఈ పాన్ ఇండియా సినిమా తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదలై రికార్డుల వేట మొదలుపెట్టింది. పుష్ప 2 ది రూల్ రిలీజైన్ అన్ని సెంటర్లలో దాదాపు హౌస్‌ఫుల్ షోలతో విజయవంతంగా స్క్రీనింగ్ అవుతోంది.

ఇప్పటికే ఓపెనింగ్ డేన నైజాం ఏరియాలో ఈ చిత్రం రూ.30 కోట్లు షేర్ రాబట్టి.. ఆర్‌ఆర్‌ఆర్ (రూ.23.38 కోట్లు)పై ఉన్న రికార్డును అధిగమించినట్టు వార్తలు వచ్చాయి. తాజాగా మరో అరుదైన ఫీట్‌ను ఖాతాలో వేసుకుందని బీటౌన్ సర్కిల్ కథనం. జవాన్ ఫస్ట్ డే రూ.65 కోట్లు వసూళ్లు రాబట్టగా.. పుష్ప 2 రూ.67 కోట్లతో రికార్డ్‌ను బీట్ చేసి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. ఈ లెక్కన పుష్ప 2 బాక్సాఫీస్ రికార్డుల మోత ఖాయమని పుష్పరాజ్ చెప్పకనే చెబుతున్నాడు.

మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కించిన సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటించారు.

## ఇక బెనిఫిట్స్‌షోలు ఉండవు

### - మంత్రి కోమటరెడ్డి వెంకటరెడ్డి



ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్‌లో బుధవారం రాత్రి పుష్ప 2 బెనిఫిట్ షో నేపథ్యంలో అల్లు అర్జున్ రాక సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి (39) అనే మహిళ మృతి చెందగా. ఆమె కుమారుడు శ్రీతేజ్ (9) గాయాలపాలై నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో అల్లు అర్జున్ టీం, థియేటర్ యాజమన్యాంపై కేసు కూడా నమోదు చేశారు పోలీసులు. తొక్కిసలాట ఘటన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం షాకింగ్ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో ఇక కొత్తగా విడుదలయ్యే సినిమాలకు బెన్‌ఫిట్ షోలకు అనుమతించమని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఇకపై తెలంగాణలో ఉదయం 7 గంటలకే తొలి షో ఉండే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో సంక్రాంతి సీజన్‌లో విడుదల సినిమాలపై ప్రభావం పడే అవకాశం బాగానే ఉంది.

### సంధ్య థియేటర్ మూసివేతకు సిఫార్సు..

సంధ్య థియేటర్ ఘటనపై ఇప్పటికే డీసీపీ మాట్లాడుతూ.. సంధ్య థియేటర్ మూసివేతకు సిఫార్సు చేశాం. టిక్కెట్స్ తనిఖీల కోసం ప్రేక్షకులను ఒక్కసారిగా అనుమతించారు. థియేటర్ లోపల తొక్కిసలాటతో ఊపిరాడక అవస్థలు పడ్డారు. థియేటర్‌లో రేవతి, ఆమె కుమారుడు స్పృహ కోల్పోయారు. రేవతి చనిపోయినట్టుగా వైద్యులు నిర్ధారించారని చెప్పారు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు అల్లు అర్జున్, సెక్యూరిటీ సిబ్బందిపై కేసులు నమోదు చేశాం. ముందస్తు చర్యల్లో భాగంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశాం.అల్లు అర్జున్ వస్తున్న విషయం మాకు చెప్పలేదు. థియేటర్ యాజమాన్యం టిక్కెట్స్ అమ్మకాలు, తనిఖీలో నిర్లక్ష్యం వహించిందని పేర్కొన్నారు.

## పుష్ప 2 మ్యూజిక్‌లో 90 శాతం
## క్రెడిట్ నాదే : శ్యామ్‌సీఎస్

పుష్ప 2 ది రూల్ కంపోజిషన్ వచ్చేసరికి మేకర్స్‌కు, డీఎస్పీకి మనస్పర్థలు వచ్చాయని ఇప్పటికే నెట్టింట వార్తలు కూడా రౌండప్ చేస్తున్నాయి. ఎవరూ క్రెడిట్ ఇవ్వరని, తీసుకోవాల్సిందేనని, అది పేమెంట్ అయినా, స్క్రీన్‌పై క్రెడిట్ అయినా తప్పదని పుష్ప 2 ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో కామెంట్స్ కూడా చేశాడు దేవీ శ్రీ ప్రసాద్. తాజాగా పుష్ప 2కు పనిచేసిన మరో మ్యూజిక్ డైరెక్టర్ శ్యామ్ సీఎస్ కామెంట్స్ హాట్ టాపిక్‌గా మారాయి. పనిని మొదలుపెట్టేముందు నేను స్క్రిప్ట్‌ను చదవలేదు. ఎందుకంటే ఎడిటింగ్ అయిన తర్వాత






టీంలో జాయిన్ అయ్యా. అయితే నేను సినిమా మొత్తానికి సంగీతం అందించా. దేవీ శ్రీ ప్రసాద్ సంగీతంలో మేకర్స్ కొంత భాగాన్ని ఉంచినప్పటికీ.. క్లైమాక్స్ ఫైట్‌తోపాటు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌లో 90 శాతం క్రెడిట్ నాదే. పుష్ప 2 భారీ ప్రాజెక్ట్. ప్రేక్షకుల దృష్టికోణంలోనే సినిమాను తెరకెక్కించా. నేను పుష్ప 2 కోసం పైపు పరికరాలను ఉపయోగించాను. ఏఐని ఉపయోగించి వాయిస్‌ని సృష్టించి.. దాని ఇన్‌స్ట్రుమెంటల్‌గా మార్చాను. ఇది ఫ్రెష్ సౌండ్ ఫీల్ ఇస్తుంది. ప్రజలు ఈ సంగీతాన్ని ఆస్వాదిస్తారని ఆశిస్తున్నామని చెప్పుకొచ్చాడు శామ్ సీఎస్. అయితే ఈ సినిమా దేవిశ్రీ ప్రసాద్‌దేనని చెప్పిన శ్యామ్.. నిర్మాణ పనులు త్వరగా ముగించాల్సి రావడంతో మేకర్స్ తనను టీంలోకి తీసుకొచ్చారని చెప్పాడు. పాటలు లేటని, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ లేటని తనను అంటూనే ఉంటారని,. ఇప్పుడు కూడా ఫంక్షన్‌కు ఆలస్యంగా వచ్చానని ఫీలయ్యారని, ఈ విషయంలో తననేం చేయమంటారని తనదైన స్టైల్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో చురకలంటించాడు డీఎస్పీ. ఎవరూ క్రెడిట్ ఇవ్వరని, తీసుకోవాల్సిందేనని, అది పేమెంట్ అయినా, స్క్రీన్‌పై క్రెడిట్ అయినా తప్పదన్నాడు దేవీ శ్రీ ప్రసాద్. టైంకు పాట ఇవ్వలేదు.. టైంకు బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఇవ్వలేదు. టైంకు ప్రోగ్రామ్ రాలేదని ఎక్కువ కంప్లైట్స్ చేస్తూ ఉన్నాయి. మీకు నా మీద ప్రేమ ఉంది. ఆ ప్రేమ ఉన్నప్పుడు కంప్లైంట్స్ కూడా ఉంటాయన్నాడు డీఎస్పీ.

## అజిత్ స్పీడ్‌కు బ్రేక్ వేసిన హాలీవుడ్

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. మగిజ్ తిరుమేని దర్శకత్వంలో తెరక్కుతున్న సినిమా 'విదాముయార్చి'. 62గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో త్రిష కృష్ణన్ హీరోయిన్. ఈ సినిమాను లైకా ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇందులో ఆరవ్, అర్జున్, రెజీనా, సంజయ్ దత్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా టీజర్ రిలీజైన విషయం తెలిసిందే. దీనికి మంచి స్పందన కూడా వచ్చింది. ఇక సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకి తీసుకురావడమే బాకీ అనుకున్నారు. ఈ నేపథ్యంలోనే ఓ హాలీవుడ్ నిర్మాణ సంస్థ మేకర్స్ కి ఝలక్ ఇచ్చింది. ఇంతకీ ఏమైందంటే.. కోలీవుడ్ టాప్ హీరో అజిత్ కుమార్ లేటెస్ట్ ఫిల్మ్ 'విదాముయార్చి' సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకి వచ్చేందుకు సిద్ధమైంది. అయితే ఈ సినిమా హాలీవుడ్ మూవీ 'బ్రేక్ డౌన్'కి కాపీ అంటూ ఆ సినిమా ప్రొడ్యూసర్స్ లీగల్ పోరుకు సిద్ధమయ్యారు. దీంతో ఈ సినిమా విడుదలపై సందిగ్ధం ఏర్పడింది. ఒరిజినల్ మేకర్స్ నుండి ఎలాంటి పర్మిషన్స్ తీసుకోకుండా లైకా సంస్థ ఈ సినిమాని తెరకెక్కించడంపై పారామౌంట్ నిర్మాణ సంస్థ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇక ఈ సినిమా టీజర్‌ను



గమనిస్తే.. హీరో అజిత్ కుమార్ డిఫరెంట్ అవతార్‌లో కనిపిస్తున్నారు. ప్రపంచమంతా నిన్ను నమ్మకపోయినా పరవాలేదు.. నిన్ను నువ్వు నమ్ముకో.. అనే కాన్సెప్ట్‌తో యాక్షన్ బేస్డ్ మూవీగా ఈ సినిమా తెరకెక్కినట్లుగా ఈ టీజర్ చూస్తుంటే తెలుస్తోంది. అజిత్ దేని కోసమో అన్వేషిస్తూ.. అడ్డువచ్చిన విలన్స్ భరతం పడుతూ.. తాను సాధించాల్సిన లక్ష్యం కోసం ఏం చేయటానికైనా, ఎంత దూరం వెళ్లటానికైనా, ఎవరినైనా ఎదిరించేలా ఇప్పటి వరకు కనిపించని ఓ వైవిధ్యమైన పాత్రలో కనిపిస్తున్నారు. టీజర్‌తో సినిమాపై ఉన్న అంచనాలు నెక్స్ట్ లెవల్‌కు చేరుకున్నాయి. సంక్రాంతికి మెప్పించే కంటెంట్ ఇందులో ఉందనేది ఈ టీజర్ ఓ క్లారిటీ ఇచ్చేస్తుంది. కోలీవుడ్ మ్యూజికల్ రాక్ స్టార్ అనిరుద్ సంగీతం ఈ సినిమాకు మెయిన్ హైలెట్ అయ్యేలా అనిపిస్తోంది.



## శ్రీశైలం మల్లికార్జునస్వామిని దర్శించుకున్న నాగచైతన్య, శోభిత దంపతలు

అక్కినేని నాగచైతన్య, శోభిత ధూళిపాళ్ల వివాహ బంధంతో ఒక్కటైన విషయం తెలిసిందే. బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో వీరి వివాహ అంగరంగ వైభవంగా జరిగింది. తాజాగా నూతన జంట శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు. అక్కినేని నాగార్జునతో కలిసి చైతూ-శోభిత జంట శుక్రవారం శ్రీశైలం వెళ్లారు. భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయం ఆలయానికి చేరుకున్న వీరికి అర్చకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం పండితులు వేదాశీర్వచనం చేశారు.



Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com